


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 1 సంచిక : 84 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : హైదరాబాద్ బుధవారం 4 ఫిబ్రవరి 2026 వెల : 1/-రూ ॥
VOLUME :1 ISSUE : 84 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : HYDERABAD WED 4 FEBRUARY 2026 PRICE : 1/- RS
Simultaneously Published form : Hyderabad, Thadepalligudem, Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa,,SPSR Nellore, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur

## ఇంకా ఎన్నాళ్లీ బఫర్ జోన్లు?
### కేంద్రాన్ని నిలదీసిన అసదుద్దీన్ ఒవైసీ

- చైనా సరిహద్దు అంశంపై కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించిన ఒవైసీ
- 2020కి ముందున్న పెట్రోలింగ్ హక్కులు ఇప్పుడున్నాయా అని నిలదీత
- బఫర్ జోన్లు, చైనా మౌలిక వసతుల నిర్మాణంపై ఆందోళన
- చైనా విషయంలో ప్రభుత్వం భయపడుతోందని ఘాటు విమర్శ
- పార్లమెంటులో చర్చకు అవకాశం ఇవ్వడం లేదని ఆరోపణ

- మిగతా 2లో...



## మణిపూర్ నూతన ముఖ్యమంత్రిగా మార్షల్ ఆర్ట్స్ నిపుణుడు ఖేమ్‌చంద్ సింగ్

- ఢిల్లీలో జరిగిన బీజేపీ శాసనసభాపక్ష సమావేశంలో కీలక నిర్ణయం
- గతేడాది బీరేన్ సింగ్ రాజీనామాతో రాష్ట్రపతి పాలన విధింపు
- ఫిబ్రవరి 12తో ముగియనున్న రాష్ట్రపతి పాలన
- హింస తర్వాత గిరిజన ప్రాంతాల్లో పర్యటించిన తొలి మెయితీ నేతగా గుర్తింపు

- మిగతా 2లో...



# కేసీఆరే కాదు.. నేనూ జాతిపితనే!
## మంత్రి కోమటిరెడ్డి సంచలన వ్యాఖ్యలు

- తెలంగాణ కోసం కొట్లాడాను
- ఉద్యమంలో నా పాత్రా ఉంది
- సొంత పార్టీనే ఎదిరించాను..
- పదవికి రాజీనామా చేశా.. సర్వస్వం కోల్పోయాను
- మంత్రి కోమటిరెడ్డి సంచలన వ్యాఖ్యలు



**నల్లగొండ: పెన్ పవర్:** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ను ఉద్దేశించి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ మాత్రమే కాదు, తాను కూడా తెలంగాణ జాతిపితనేనని అన్నారు. నల్లగొండలో పర్యటించిన ఆయన తెలంగాణ ఉద్యమంలో తన పాత్ర కూడా ఉందని, కేసీఆర్ తో పాటు మిగతా వారు కూడా ఉద్యమకారులేనని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ ఇచ్చిన దేవత సోనియా గాంధీ అని కొనియాడారు. తాను తెలంగాణ కోసం సొంత పార్టీని ఎదిరించా నని, పదవులకు రాజీనామాలు చేసి సర్వం కోల్పోయానని గుర్తుచేశారు. కేసీఆర్, కోమటిరెడ్డిలు ఎన్నటికీ జాతిపితలు కాలేరని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో మరోసారి బీఆర్ఎస్ కు పరాభవం తప్పదన్నారు.సర్పంచ్ ఎన్నికలు, అసెంబ్లీ ఎన్నికలు, పా ర్లమెంట్ ఎన్నికల్లో జరిగిందే మళ్లీ రిపీట్ అవుతుందని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల నాటికి రాష్ట్రంలో బీఆర్ఎస్ అడ్రస్ గల్లంతవడం ఖాయమ న్నారు. నల్లగొండ కార్పొరే షన్ పై కాంగ్రెస్ జెండా ఎగరేస్తామని ధీమా వ్యక్తం చేశారు.



# లోక్‌సభలో తీవ్ర ఉద్రిక్తత...
## 8 మంది కాంగ్రెస్ ఎంపీల సస్పెన్షన్

- బడ్జెట్ సమావేశాలు ముగిసే వరకు వేటు వేసిన ఇన్చార్జి స్పీకర్
- ఛైర్ వైపు కాగితాలు విసిరి, సభకు అంతరాయం కలిగించారని ఆగ్రహం
- చైనా సరిహద్దు వివాదంపై చర్చకు పట్టుబట్టిన రాహుల్ గాంధీ
- మాజీ ఆర్మీ చీఫ్ నరవణే పుస్తక ప్రస్తావనపై సభలో వాగ్వాదం

**హైదరాబాద్ పెన్ పవర్::** పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో మంగళవారం తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. సభలో ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించి, నిరసన పేరుతో కాగితాలను చింపి స్పీకర్ ఛైర్ వైపు విసిరారన్న కారణంతో 8 మంది కాంగ్రెస్ ఎంపీలను లోక్‌సభ నుంచి సస్పెండ్ చేశారు. ప్రస్తుత బడ్జెట్ సమావేశాలు ముగిసే వరకు ఈ సస్పెన్షన్ అమల్లో ఉంటుందని స్పీకర్ ప్యానెల్ ఆఫ్ ఛైర్ పర్సన్స్ లో ఒకరైన దిలీప్ సైకియా (ప్యానెల్ స్పీకర్) ప్రకటించారు. సస్పెన్షన్ వేటు పడిన వారిలో అమరీందర్ సింగ్ రాజా వారింగ్, మాణికం ఠాగూర్, గురుజీత్ సింగ్ ఆజులా, హిబి ఈడెన్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రశాంత్ యాదవరావు పడోలే, ఎస్.వెంకటేశన్, డీన్ కురియకోస్ ఉన్నారు."ప్రతిపక్షాలకు తమ గళం వినిపించే హక్కు ఉంది, కానీ నిరసన పేరుతో సభను పూర్తిగా

- మిగతా 2లో...



## అమెరికాతో వాణిజ్య ఒప్పందం..
### వ్యవసాయ ఉత్పత్తులపై కేంద్రం క్లారిటీ

- రైతుల ప్రయోజనాల విషయంలో రాజీ లేదన్న కేంద్ర ప్రభుత్వం
- అమెరికా వ్యవసాయ, పాడి ఉత్పత్తులపై సుంకాలు తగ్గించేందుకు ససేమిరా
- వెనెజువెలా చమురు కొనుగోలు చేస్తామన్న కేంద్రం


- మిగతా 2లో...

## విడదల రజనిపై కేసు నమోదు



- గత నెల 30న యడ్లపాడు దేవస్థానం వద్ద ఉద్రిక్తత
- రజనితో పాటు 21 మంది వైసీపీ నేతలపై దాడి
- శాంతి భద్రతలకు విఘాతం కలిగించారని కేసు

- మిగతా 2లో...



## చార్మినార్ మాజీ ఎమ్మెల్యే అహ్మద్ పాషా ఖాద్రీ మృతి

**హైదరాబాద్ పెన్ పవర్:** చార్మినార్ మాజీ ఎమ్మెల్యే, ఎంఐఎం పార్టీ జనరల్ సెక్రటరీ అహ్మద్ పాషా ఖాద్రీ మృతి చెందారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన మంగళవారం (ఫిబ్రవరి 03) హైదరాబాద్ లోని ఒవైసీ హాస్పిటల్ లో తుదిశ్వాస విడిచారు. 2025 నవంబర్ 30న అనారోగ్య కారణాలతో


- మిగతా 2లో...

## హైదరాబాద్ రైల్వే హబ్ కాబోతుంది

- వికసిత్ భారత్ 2047 కోసం పెట్టిన బడ్జెట్ అన్న కిషన్ రెడ్డి
- ఉచిత పథకాల కోసమే బడ్జెట్ అన్నట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం
- ప్రజలు ఆశిస్తున్న సుస్థిర ప్రగతికి దోహదపడేలా బడ్జెట్ ఉందన్న కిషన్ రెడ్డి

- మిగతా 2లో...





## పోటీదారులతో పోలిస్తే అమెరికాతో భారత్ మెరుగైన ఒప్పందాన్ని సాధించింది

- అమెరికాతో వాణిజ్య ఒప్పందం ఉజ్వల భవిష్యత్తుకు శుభసూచకమన్న కేంద్రమంత్రి
- ఈ ఒప్పందాన్ని ప్రధాని మోదీ కొలిక్కి తీసుకువచ్చారన్న పీయూష్ గోయల్
- ఒప్పందంపై దేశాన్ని తప్పుదోవ పట్టించేందుకు రాహుల్ గాంధీ ప్రయత్నిస్తున్నారని విమర్శ

**పెన్ పవర్ డెస్క్:** దేశ ప్రయోజనాల విషయంలో రాజీపడకుండా పోటీదారులతో పోలిస్తే భారత్ మెరుగైన ఒప్పందాన్ని సాధించిందని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ అన్నారు. అమెరికాతో వాణిజ్య ఒప్పందం భారత ఉజ్వల భవిష్యత్తుకు ఒక శుభసూచకమని ఆయన అన్నారు. ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న ఈ ఒప్పందాన్ని ప్రధాని మోదీ కొలిక్కి తీసుకువచ్చారని అన్నారు. ఈ విషయంలో దేశమంతా ఆయనకు అభినందనలు తెలుపుతోందని అన్నారు.

- మిగతా 2లో...


## జగిత్యాల జిల్లాలో విషాదం.. ట్రాక్టర్ బోల్తా.. నలుగురు కూలీలు మృతి

- ట్రాక్టర్ అదుపు తప్పి బోల్తా పడటంతో వ్యవసాయ కూలీలు మృతి
- పసుపు కోతకు వెళ్లి వస్తుండగా నీటి గుంతలో పడిన ట్రాక్టర్
- గాయపడిన వారు సమీపంలోని ఆసుపత్రికి తరలింపు

**హైదరాబాద్ పెన్ పవర్:** జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం మొగిలిపేట సమీపంలో ట్రాక్టర్ బోల్తా పడి నలుగురు మృతి చెందిన ఘటన విషాదం నింపింది. కూలి పనులకు

- మిగతా 2లో...





## ఎస్‌ఎఫ్‌డీఆర్ పరీక్ష విజయవంతం...
### భారత రక్షణ రంగంలో కీలక ముందడుగు

- ఎస్‌ఎఫ్‌డీఆర్ టెక్నాలజీని విజయవంతంగా పరీక్షించిన డీఆర్‌డీవో
- ఒడిశాలోని చాందీపూర్ తీరంలో జరిగిన ప్రయోగం
- సుదూర గగనతల క్షిపణుల అభివృద్ధికి మార్గం సుగమం
- ఈ టెక్నాలజీతో భారత్‌కు పెరగనున్న వ్యూహాత్మక బలం

- మిగతా 2లో...

## ఎడిటర్ వ్యూ

# సాయుధ పోరాట యోధుడు మగ్దూం మొహియుద్దీన్

హైదరాబాద్ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచమంతా గర్వించేలా, గౌరవించేలా తన గళం (ఉపన్యాసం) తోనూ, కలం తోనూ ప్రచారం చేసిన గొప్ప వ్యక్తి మగ్దూం మొహియుద్దీన్. భారత దేశంలో వచ్చిన ప్రగతి శీల రచయితల ఉద్యమానికి హైదరాబాద్‌లో జీవం పోసింది మఖ్దుమే. నాలుగు దశాబ్దాలకు పైగా కమ్యూనిస్టు ఉద్యమాలకు, సాహిత్య సృజనకు తన జీవితాన్ని అంకితమిచ్చాడు. మొక్కవోని ధైర్యంతో కులమతాల కతీతంగా పేదల పక్షాన నిలిచి వారి అభ్యున్నతికి ఆయన కృషి చేశాడు. మగ్దూం మొహియుద్దీన్ ప్రముఖ అధ్యాపకుడు, ఉర్దూ కవి. 'షాయరే ఇంక్విలాయ్' (ఉద్యమ కవి, విప్లవ రచయిత) బిరుదాంకితుడు. కవియేగాక నాటక కర్త, గాయకుడు, నటుడు కూడా. ఇతని గజల్ లు, పాఠ్యాంశాల లోను, సినిమాల లోనూ ఉపయోగించాడు. ఆయన రాసిన 'ఏ జంగ్ హై జంగే ఆజాదీ' 'ఎక్ చంబేలీకె మండ్వే తలే' అనే గీతాలు ప్రసిద్ధి పొందాయి. ఉర్దూ మహా కవిగా ప్రపంచాన్ని ఉర్రూతలూగించాడు. మగ్దూం మొహియుద్దీన్ తెలంగాణ లోని మెదక్ జిల్లా ఆందోల్లో 1908, ఫిబ్రవరి 4 న జన్మించాడు. ఆయన పూర్తిపేరు అబూ సయీద్ మహ్మద్ మఖ్దూమ్ మొహియొద్దీన్ ఖాద్రి. అయన పూర్వీకులు ఉత్తర ప్రదేశ్ లోని ఆజంగఢ్‌లో ఉండేవాడు. ఆయన తాత (తల్లితండ్రి) రషీదుద్దీన్ ఔరంగజేబు సైన్యాలతో పాటు దక్కన్ పీఠభూమికి వచ్చాడు. అలాగే, మరో తాత (తంపూడికి తండ్రి) సయ్యద్ జాఫర్ అలీ కూడా ఉత్తర ప్రదేశ్ షాజహానాబాద్ నుండి 1857లోనే దక్షిణానికి వచ్చాడు.ఆ కుంటుంబ మంతా హైద్రాబాద్ దక్కన్ పరిసరాలకు చేరింది. ఆయన తండ్రి గౌస్ మొహియొద్దీన్ నిజాము ప్రభుత్వంలో సూపరింటెండెంటుగా పని చేసేవాడు. బతకడానికి పెయింటింగ్స్, సినిమా తారల ఫోటోలు అమ్మాడు. ట్యూషన్లు చెప్పాడు, పత్రికల్లో పనిచేశాడు. ఆయన రాసిన 'గోథే ప్రేమ లేఖలు' 'మక్తబా' అనే స్థానిక ఉర్దూ పత్రిక అచ్చు వేసింది. నాగపూర్ కామ్రేడ్ల సహాయంతో 1930–40లలో హైద్రాబాద్‌లో 'స్టూడెంట్స్ యూనియన్' ప్రారంభించాడు. 1940లో తన సహచరులతో కలిసి కమ్యూనిస్టు పార్టీలో చేరాడు. చండ్ర రాజేశ్వర రావు, గులాం హైదర్, రాజ బహదూర్ గౌర్, హమీదలీ ఖాద్రీ లాంటి నాయకులతో కలిసి పని చేస్తుండేవాడు. అక్తర్ హుస్సేన్ రాయ్‌పురి, సిబ్తె హసన్‌లతో కలిసి హైద్రాబాద్‌లో 'అభ్యుదయ రచయితల సంఘం' స్థాపించాడు. సరోజినీ నాయుడు నివాసమైన గోల్డెన్ త్రెషోల్డ్లో డాక్టర్ జయసూర్య, జె.వి.నరసింగరావు లతో కలిసి సాహిత్య, సామాజిక, రాజకీయ అంశాలపై చర్చలు జరుపుతుండే వాడు. చార్మినార్ సిగట్ ఫ్యాక్టరీ, బట్టల గిర్నీ, అల్విన్, షాబాద్ సిమెంట్, ఎన్ ఎస్సార్ రైల్వే ఎంప్లాయిస్, ఎలక్ట్రిసిటీ, సి.డబ్ల్యు.డి. మున్సిపాలిటీ, బటన్ ఫ్యాక్టరీ వంటి వందల కంపెనీల్లోని కార్మిక సంఘాలకు మఖ్దూమ్ అధ్యక్షుడయ్యాడు. అహో రాత్రులు వారి సంక్షేమం కోసం కృషి చేశాడు. స్టేట్ అసెంబ్లీలో మాట్లాడినా, బయట కార్మిక సంఘాలలో మాట్లాడినా ఆయన వాగ్ధాటికి ఎదురుండేది కాదు. విషయం సూటిగా, స్పష్టంగా, దృఢంగా, బలంగా చెప్పేవాడు. నల్లగొండ జిల్లా హుజూర్ నగర్ నుండి శాసనసభకు ఎన్నికయ్యాడు. 1957లో మెదక్ నుండి పార్లమెంట్‌కు పోటీ చేసి ఓడిపోయాడు. శాసన మండలికి ఎన్నికై 1969లో కన్నుమూసే దాకా కమ్యూనిస్టు నేతగా ఆ పదవిలో కొనసాగాడు. మఖ్దూం కార్మిక నాయకుడు, శాసన మండలి సభ్యుడు. ఫాసిజానికి వ్యతిరేకంగా సమసమాజ స్థాపనకోసం క్రియాశీలంగా రాజకీయాల్లో పాల్గొన్నాడు. ప్రగతిశీల భావాలతో పీడితుల పక్షాన కలమెత్తి నమ్మిన సిద్ధాంతానికి జీవితాన్నంకితం చేసి అమరుడైనాడు. కమ్యూనిస్టు అయిన మఖ్దూం మతాన్ని దూషించ లేదు, అనుసరించ లేదు. హైద్రాబాద్ రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ శాఖకు తొలి కార్యదర్శి. నిజాం పాలనకు వ్యతిరేకంగా సాగిన ప్రపంచ ప్రసిద్ధ తెలంగాణ సాయుధ పోరాటంలో ముఖ్య పాత్రధారి. సాయుధ పోరాటానికి ముందు కారాగార శిక్షలు, పోరాటం తర్వాత అజ్ఞాత వాసం. హైద్రాబాద్ రాష్ట్ర శాసన సభ్యుడు (1952) శాసన మండలి సభ్యుడు, ప్రతిపక్ష నేత (1956–1969), భారత కార్మిక వర్గ విప్లవ చరివూతలో ముఖ్య పాత్రధారి. ఎఐటియుసికి జాయింట్ సెక్రటరీ. నిజాముకు వ్యతిరేకంగా తెలంగాణా సాయుధ పోరాటంలో కీలకపాత్ర పోషించాడు. ఢిల్లీలో ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ సమాఖ్య (ఎ.ఐ.టి.యు.సి.) జాయింట్ సెక్రటరీగా కొంత కాలం ఢిల్లీలో ఉన్నాడు. 1952–55 మధ్య చైనా, సోవియట్ యూనియన్, తూర్పు యూరప్ దేశాలు, ఆఫ్రికన్ దేశాలు తిరిగి వచ్చాడు. ప్రపంచ ట్రేడ్ యూనియన్ సమాఖ్య ప్రధాన కార్యాలయం వియాన్నాలో (1953–54) పనిచేశాడు. 1969, ఆగష్టు 25 తేదీన గుండె పోటుతో ఢిల్లీలో చనిపోయాడు. ఆయన పేరిట హైద్రాబాద్, హిమాయత్ నగర్‌లో సి.పి.ఐ. రాష్ట్ర కార్యాలయం మఖ్దూమ్ భవన్ నిర్మించారు.

# హైదరాబాద్ రైల్వే హబ్ కాబోతుంది

హైదరాబాద్ రైల్వే హబ్ కాబోతుందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, 2026–27 బడ్జెట్ ఎన్నికల కోసం కాకుండా వికసిత్ భారత్–2047 కోసం తీసుకువచ్చిన బడ్జెట్ అన్నారు. ఉచితాలు ప్రవేశపెట్టడం కోసమే బడ్జెట్ అన్నట్లుగా రాజకీయ పార్టీలు ప్రజల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు ఆశిస్తున్న సుస్థిర ప్రగతికి దోహదపడేలా బడ్జెట్ ఉందని అన్నారు.వీబీ జీ రామ్ జీ ద్వారా ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేశారని కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేయడం సరికాదని అన్నారు. ఈ పథకానికి బడ్జెట్‌లో 9 శాతం నిధులు కేటాయించినట్లు తెలిపారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద తెలంగాణకు 4.30 లక్షల ఇళ్లు కేటాయించామని, మేడారం జాతరకు కేంద్రం రూ.3.70 కోట్లు కేటాయించిందని అన్నారు.నైనీ బొగ్గు బొగ్గు గనుల వ్యవహారంలో తెలంగాణ మంత్రులు రెండు వర్గాలుగా విడిపోయారని విమర్శించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ దగా వల్లే సింగరేణి భ్రష్టు పట్టిందని ఆరోపించారు. సింగరేణిని ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీగా కేసీఆర్ మార్చుకున్నారని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ తన ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీగా మార్చుకుందని విమర్శించారు.

## చార్మినార్ మాజీ ఎమ్మెల్యే అహ్మద్ పాషా ఖాద్రీ మృతి

- మొదటి పేజి తరువాయి

కంచన్ బాగ్ లోని ఒవైసీ ఆస్పత్రిలో చేరారు. గత రెండేళ్లుగా మూత్రపిండ వ్యాధులతో బాధపడుతున్న ఖాద్రీ చికిత్స పొందుతూ ఉన్నారు. 75 ఏళ్ల వయసులో ఫిబ్రవరి 3వ తేదీన ఒవైసీ హాస్పిటల్ లో మృతి చెందారు. అహ్మద్ పాషా 2004లో తొలిసారి చార్మినార్ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2004, 2009, 2014, 2018 ఎన్నికల్లో వరుసగా గెలుపొందారు. 3 సార్లు చార్మినార్,

ఒక సారి యాకుత్ పురా ఎమ్మెల్యే గా పనిచేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉన్నారు. ప్రస్తుతం ఎంఐఎం పార్టీ జనరల్ సెక్రటరీ పదవిలో ఉన్నారు.

## జగిత్యాల జిల్లాలో విషాదం.. ట్రాక్టర్ బోల్తా.. నలుగురు కూలీలు మృతి

- మొదటి పేజి తరువాయి

వెళ్లి తిరిగి వెళుతుండగా అదుపుతప్పి కూలీలతో వెళుతున్న ట్రాక్టర్ నీటి గుంటలో పడిపోయింది. చనిపోయిన నలుగురు మహిళలు మొగిలిపేట గ్రామానికి చెందిన వారిగా గుర్తించారు. మల్లాపూర్ మండలంలోని రత్నాపూర్ఎలో మల్లన్న జాతర జరుగుతోంది. దీంతో.. ఈ జాతరకు వచ్చి తిరిగి వెళ్తుండగా ప్రమాదం జరిగిందని స్థానికులు భావించారు. కానీ.. కూలి పనులు ముగించుకుని కూలీలతో తిరిగి వెళుండగా ఈ ప్రమాదం జరిగిందని తెలిసింది. ఈ ప్రమాదం గురించి తెలిసిన వెంటనే పోలీసులు, రెస్క్యూ టీం రంగంలోకి దిగారు. మిగిలిన కూలీలను కాపాడే ప్రయత్నం చేశారు. కొందరు కూలీలకు స్వల్ప గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించారు. ట్రాక్టర్ డ్రైవర్ తెలిసిన దారేననే కాన్ఫిడెంట్‌శ్రీగా చీకట్లో స్పీడ్‌శ్రీగా వెళ్లడం వల్లే ప్రమాదం జరిగి ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు.

## మణిపూర్ నూతన ముఖ్యమంత్రిగా మార్షల్ ఆర్ట్స్ నిపుణుడు ఖేమ్‌చంద్ సింగ్

మణిపూర్‌లో ఏడాదిగా కొనసాగుతున్న రాజకీయ అనిశ్చితికి తెరపడింది. రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా అసెంబ్లీ మాజీ స్పీకర్ యుమ్నామ్ ఖేమ్‌చంద్ సింగ్ బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ మేరకు మంగళవారం ఢిల్లీలో జరిగిన బీజేపీ శాసనసభాపక్ష సమావేశంలో ఆయనను శాసనసభాపక్ష నేతగా ఎన్నుకున్నట్లు పార్టీ ప్రకటించింది.రాష్ట్రంలో జాతుల మధ్య హింస ప్రజ్వరిల్లిన నేపథ్యంలో, అప్పటి ముఖ్యమంత్రి ఎన్. బీరెన్ సింగ్ రాజీనామా చేయడంతో గతేడాది ఫిబ్రవరి 13 నుంచి మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన అమల్లో ఉన్న సంగతి తెలిసిందే. తాజాగా బీజేపీ అధిష్ఠానం తీసుకున్న నిర్ణయంతో కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు మార్గం సుగమమైంది. మెజారిటీ మైతీ వర్గానికి చెందిన ఖేమ్‌చంద్ సింగ్, గతంలో గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా పనిచేశారు. 2017, 2022 అసెంబ్లీ ఎన్నికల్లో సింగ్జమీ నియోజకవర్గం నుంచి బీజేపీ తరఫున గెలుపొందారు.ఖేమ్‌చంద్ సింగ్ శ్రీకృష్ణుని భక్తుడు. అంతేకాకుండా, సంప్రదాయ టేక్వాండో క్రీడలో 5వ డాన్ బ్లాక్ బెల్ట్ సాధించిన తొలి భారతీయుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది. హింస చెలరేగిన తర్వాత ఇటీవల గిరిజన ప్రాబల్యం ఉన్న ఉఖ్రుల్, కమ్‌జోంగ్ జిల్లాల్లో పర్యటించిన తొలి మైతీ నేతగా ఆయన నిలిచారు.ముఖ్యమంత్రి ఎన్నిక ప్రక్రియ కోసం బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి తరుణ్ చుగ్‌ను కేంద్ర పరిశీలకుడిగా నియమించింది. అధిష్ఠానం ఆదేశాలతో బీజేపీ, మిత్రపక్షాల ఎమ్మెల్యేలు ఢిల్లీకి చేరుకుని ఈ సమావేశంలో పాల్గొన్నారు. 60 మంది సభ్యులున్న మణిపూర్ అసెంబ్లీలో బీజేపీకి 37 మంది ఎమ్మెల్యేలు ఉండగా, మిత్రపక్షాలైన ఎన్పీపీ కి ఆరుగురు, ఎన్పీఎఫ్‌కు ఐదుగురు ఎమ్మెల్యేల బలం ఉంది.

## ఎస్ఎఫ్‌డీఆర్ పరీక్ష విజయవంతం...

భారత రక్షణ పరిశోధన మరియు అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీవో) మరో కీలక విజయాన్ని అందుకుంది. సాలిడ్ ఫ్యూయల్ డక్టెడ్ రామ్‌జెట్ (ఎస్ఎఫ్‌డీఆర్) టెక్నాలజీని ఒడిశాలోని చాందీపూర్ ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్ (ఐటీఆర్) నుంచి విజయవంతంగా ప్రదర్శించింది. ఈ పరీక్షతో సుదూర గగనతల క్షిపణుల (ఎయిర్–టు–ఎయిర్ మిసైల్స్) తయారీలో భారత్ స్వయంసమృద్ధి దిశగా మరో ముందడుగు వేసినట్లయింది.

మంగళవారం ఉదయం 10:45 గంటల సమయంలో ఈ పరీక్షను నిర్వహించారు. ముందుగా గ్రౌండ్ బూస్టర్ సాయంతో క్షిపణి వ్యవస్థను నిర్దేశిత వేగానికి చేర్చారు. ఆ తర్వాత, నాజిల్–లెస్ బూస్టర్, రామ్‌జెట్ మోటార్ వంటి అన్ని ఉప వ్యవస్థలు ప్రణాళిక ప్రకారం అత్యంత కచ్చితత్వంతో పనిచేశాయి. ఈ పరీక్షకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని ఐటీఆర్‌లో ఏర్పాటు చేసిన ట్రాకింగ్ వ్యవస్థల ద్వారా నమోదు చేసి, ధృవీకరించారు.

ఈ అత్యాధునిక టెక్నాలజీ విజయవంతం కావడంతో భారత్‌కు గగనతలంలో గణనీయమైన వ్యూహాత్మక ప్రయోజనం లభించనుంది. శత్రు విమానాలను చాలా దూరం నుంచే అడ్డుకునే సామర్థ్యం భారత వాయుసేనకు అందుబాటులోకి వస్తుంది. దీంతో ఈ పరిజ్ఞానం కలిగిన కొద్ది దేశాల సరసన భారత్ చేరింది.డీఆర్‌డీవోకు చెందిన డీఆర్‌డీఎల్, హెచ్ఈఎంఆర్ఎల్, ఆర్‌సీఐ వంటి ప్రయోగశాలలు సంయుక్తంగా ఈ పరీక్షను నిర్వహించాయి. ఈ ప్రయోగం విజయవంతం కావడం పట్ల రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ డీఆర్‌డీవో శాస్త్రవేత్తలను, సంబంధిత పరిశ్రమలను అభినందించారు. ఇది భారత రక్షణ సామర్థ్యాలను మరింత బలోపేతం చేస్తుందని ఆయన పేర్కొన్నారు.

## ఇంకా ఎన్నాళ్లీ బఫర్ జోన్లు?

ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, చైనా విషయంలో కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రధానమంత్రి కార్యాలయాన్ని (పీఎంఓ) ట్యాగ్ చేస్తూ సోషల్ మీడియా వేదికగా ఆరు సూటి ప్రశ్నలు సంధించారు. లడఖ్ సరిహద్దుల్లో చైనా దూకుడు, బఫర్ జోన్ల ఏర్పాటు, మౌలిక సదుపాయాల నిర్మాణం వంటి కీలక అంశాలపై ప్రభుత్వాన్ని నిలదీశారు.ఒవైసీ తన ప్రశ్నల్లో, "చైనాతో ఎలాంటి ఒప్పందం కుదుర్చుకున్నారు? ఏప్రిల్ 2020కి ముందు మన సైన్యం పెట్రోలింగ్ నిర్వహించిన అన్ని ప్రాంతాల్లో ఇప్పుడు గస్తీ కాయగలదా? ఒకవేళ లేకపోతే, దానికి కారణమేంటి? ఈ బఫర్ జోన్లు ఎంతకాలం కొనసాగుతాయి?" అని ప్రభుత్వాన్ని నిలదీశారు. అంతేకాకుండా, "చైనాను చూసి ఎందుకు అంతగా భయపడుతున్నారు? చైనా సరిహద్దుల్లో కాల్పులు జరపకుండా మన సైన్యంపై ఇన్ని ఆంక్షలు ఎందుకు విధించారు? వాస్తవాధీన రేఖ (ఎల్ఏసీ)పై చైనా అవగాహననే బఫర్ జోన్లకు ప్రామాణికంగా మార్చారు" అని ఆయన తీవ్రంగా ఆరోపించారు.గత డిసెంబర్‌లో వచ్చిన 'ది ఎకానమిస్ట్' మ్యాగజైన్‌ను ప్రస్తావిస్తూ ఒవైసీ కేంద్రంపై విమర్శలు గుప్పించారు. "మీ ప్రభుత్వమే ఆ విదేశీ జర్నలిస్టును లడఖ్‌కు తీసుకెళ్లింది. 2020 నుంచి లడఖ్ సరిహద్దుల్లో చైనా మౌలిక సదుపాయాల అభివృద్ధి రెట్టింపు అయిందని ఆ కథనం పేర్కొంది. మనకంటే నాలుగు రెట్లు వేగంగా చైనా నిర్మాణాలు చేపడుతోందని కూడా తెలిపింది. ఇదంతా జరుగుతుంటే మనం ఎలా అనుమతిస్తున్నాం?" అని ఒవైసీ ప్రశ్నించారు.

అంతర్జాతీయ సంబంధాలపైనా ఆయన స్పందించారు. "పాకిస్థాన్‌కు చైనా అందిస్తున్న సైనిక సహకారాన్ని మీరు ఆపగలిగారా? ఒకవేళ ఆపలేకపోతే, చైనాతో మన స్నేహం వల్ల ప్రయోజనం ఏంటి?" అని ప్రశ్నించారు.చివరగా, పార్లమెంటు పనితీరుపై కూడా ఆయన వ్యంగ్యాస్త్రాలు సంధించారు. "ఈ కీలక అంశంపై ప్రతిపక్షాలు ప్రశ్నలు అడిగే అవకాశం లేకుండా పార్లమెంటును సజావుగా సాగనివ్వడం లేదని నేను భావిస్తున్నాను. రేపు సభలో గందరగోళం మధ్య పీఎంఓ నుంచి ఒక ప్రకటన వెలువడుతుంది అనుకుంటా" అని పేర్కొన్నారు. "ప్రభుత్వం తనకు సరైనదని భావించినదాన్ని కాకుండా, దేశానికి, ప్రజలకు ఏది మంచో అది చేయాలి" అని హితవు పలికారు. ఒవైసీ ప్రశ్నలు జాతీయ భద్రత, విదేశాంగ విధానంపై మరోసారి రాజకీయ చర్చను రేకెత్తించాయి.

## అమెరికాతో వాణిజ్య ఒప్పందం..

అమెరికాతో వాణిజ్య ఒప్పందం నేపథ్యంలో, రైతుల ప్రయోజనం అంశంపై భారత ప్రభుత్వం స్పష్టతనిచ్చింది. రైతుల ప్రయోజనాల విషయంలో ఎలాంటి రాజీ లేదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. అమెరికా, భారత్ వాణిజ్య ఒప్పందం జరిగిందని, అమెరికా ఉత్పత్తులను భారీగా కొనేందుకు భారత్ కట్టుబడి ఉందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెల్లడించారు. ట్రంప్ పోస్టు నేపథ్యంలో విపక్షాల నుంచి విమర్శలు వచ్చాయి. దీంతో కేంద్రం స్పందించింది.అమెరికా మన దేశానికి ఎగుమతి చేసే వ్యవసాయ, పాడి ఉత్పత్తులపై సుంకాలను తగ్గించేందుకు మొదటి నుంచి అంగీకరించడం లేదని స్పష్టం చేసింది. వాణిజ్య ఒప్పందం నేపథ్యంలోనూ అదే విషయాన్ని స్పష్టం చేశామని పేర్కొంది. వెనెజువెలా చమురు కొనుగోలు అంశం పరిశీలలో ఉందని తెలిపింది. ఆంక్షలు అమల్లో ఉన్నప్పుడు మనం వెనెజువెలా నుంచి చమురు కొనుగోలు చేయలేదని, ఇప్పుడు వాటిని ఎత్తివేశారని పేర్కొన్నారు. చమురు కొనుగోలు చేస్తామన్నారు.అమెరికా నుంచి వచ్చే వ్యవసాయ ఉత్పత్తులు చాలా తక్కువకు వస్తాయి. వాటిపై సుంకాలు తగ్గిస్తే మన దేశంలో రైతులపై తీవ్ర ప్రభావం పడుతుంది. ఇంతకాలం వాణిజ్య చర్చల ప్రతిష్ఠంభనకు ఇది ప్రధాన కారణం. మన రైతుల ప్రయోజనాలను పణంగా పెట్టి వాణిజ్యం ఒప్పందం కోసం కేంద్రం ఆసక్తి చూపలేదు. ఇప్పుడు వాణిజ్య ఒప్పందం కుదరడంతో వస్తున్న విమర్శలకు కేంద్రం స్పష్టతనిచ్చింది.

## పోటీదారులతో పోలిస్తే అమెరికాతో భారత్ మెరుగైన ఒప్పందాన్ని సాధించింది

- మొదటి పేజి తరువాయి

ఈ ఒప్పందంతో పేదలు, రైతులు, యువత, మత్స్యకారులకు అపారమైన అవకాశాలు లభిస్తాయని అన్నారు. అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై పార్లమెంటులో ప్రకటన చేద్దామని భావించానని, కానీ రాహుల్ గాంధీ నేతృత్వంలోని ప్రతిపక్షం గందరగోళ పరిస్థితులను సృష్టించిందని అన్నారు. ఈ ఒప్పందంపై దేశాన్ని తప్పుదోవ పట్టించేందుకు ఆయన ప్రయత్నిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ఒప్పందంతో మన దేశ వ్యవసాయ, పశుసంవర్ధక, పాడి పరిశ్రమల ప్రయోజనాలను ప్రధాని మోదీ పరిరక్షించారని అన్నారు. నరేంద్ర మోదీ, ట్రంప్ మధ్య ఉన్న సత్సంబంధాల వల్లనే రెండు దేశాల మధ్య ఈ వాణిజ్య ఒప్పందం కుదిరిందని అన్నారు. సుంకాల తగ్గింపు ప్రకటన ట్రంప్ నుంచి వచ్చిందని, వాణిజ్య ఒప్పందానికి సంబంధించిన తుది వివరాలను ఖరారు చేశాక, సంయుక్త ప్రకటన విడుదల చేస్తామని అన్నారు.

## 2029లో రిటర్న్ గిఫ్ట్ ఇస్తాం

వైసీపీ నేతలపై దాడులకు పాల్పడుతూ కూటమి నేతలు ఆటవిక పాలనకు తెరలేపారని మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ అన్నారు. ఏపీని రావణకాష్ఠంగా మార్చారని మండిపడ్డారు. మరో మూడేళ్ల పాటు ఆటవిక పాలనను భరించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని చెప్పారు. 2029లో రిటర్న్ గిఫ్ట్ ఇస్తామని అన్నారు. కాపు, బీసే నేతలపై దాడులకు పాల్పడుతున్నారని అనిల్ విమర్శించారు. తిరుమల లడ్డూ గురించి దుష్ప్రచారం చేసి అడ్డంగా దొరికేశారని... దాన్నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు వైసీపీ నేతలపై దాడులకు పాల్పడుతున్నారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఫ్రస్టేషన్ లో ఉన్నారని ఎద్దేవా చేశారు. కూటమి నేతలకు దమ్ముంటే పోలీసు వ్యవస్థను పక్కన పెట్టి సవాలు విసరాలని ఛాలెంజ్ చేశారు.

## విడదల రజనిపై కేసు నమోదు

ఏపీలో వైసీపీ నేతలపై వరుసగా కేసులు నమోదవుతున్నాయి. తాజాగా మాజీ మంత్రి విడదల రజనిపై కేసు నమోదయింది. యడ్లపాడు పోలీసులు ఆమెపై కేసు నమోదు చేశారు. ఆమెతో పాటు మరో 21 మంది వైసీపీ నేతలపై కూడా కేసు నమోదయింది.కేసు వివరాల్లోకి వెళితే... గత నెల 30న యడ్లపాడులోని దేవస్థానానికి తన అనుచరులతో పాటు విడదల రజని వెళ్లారు. తిరుమల లడ్డూలో కల్తీ జరగలేదని చెపుతూ... ఆలయాన్ని శుద్ధి చేయడానికి ఆమె యత్నించారు. అయితే, ఆలయంలోకి వెళ్లకుండా టీడీపీ నేతలు ఆమెను అడ్డుకున్నారు. ఎట్టి పరిస్థితుల్లో లోపలకు వెళతామని వైసీపీ నేతలు పట్టుబట్టడంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. వెంటనే అక్కడకు చేరుకున్న పోలీసులు వైసీపీ నేతలకు సర్దిచెప్పి వెనక్కి పంపించారు. ఈ క్రమంలో శాంతిభద్రతలకు భంగం కలిగించేలా ప్రవర్తించారంటూ విడదల రజని, ఆమె అనుచరులపై పోలీసులు కేసు నమోదు చేశారు. తాజాగా అంబటి రాంబాబు, జోగి రమేశ్ లపై కూడా పోలీసు కేసులు నమోదైన సంగతి తెలిసిందే. చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు అంబటిపై... నారా లోకేశ్ పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు జోగి రమేశ్ పై కేసులు నమోదయ్యాయి. అంబటికి మేజిస్ట్రేట్ రిమాండ్ కూడా విధించారు.

# మున్సిపల్ ఎన్నికలు... రెబల్స్‌కు జగ్గారెడ్డి గట్టి హెచ్చరిక

- సంగారెడ్డి, సదాశివపేటలలో రెబల్స్ బెడద
- పార్టీ నిర్ణయాన్ని కాదని బరిలో నిలిస్తే పార్టీ నుంచి సస్పెండ్ చేస్తామని హెచ్చరిక
- సంగారెడ్డిలో ఎనిమిది వార్డుల్లో రెబల్స్ పోరు



**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణలో త్వరలో మున్సిపల్ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో అన్ని పార్టీలకు కూడా రెబల్స్ బెడద తప్పడం లేదు. ఈ క్రమంలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీలలో కాంగ్రెస్ పార్టీ రెబల్స్ అభ్యర్థులకు హెచ్చరిక జారీ చేశారు. తనను, పార్టీ నిర్ణయాన్ని కాదని ఎవరైనా నామినేషన్ వేస్తే వారిని వెంటనే పార్టీ నుంచి సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు.సంగారెడ్డి మున్సిపాలిటీలో అధికార కాంగ్రెస్ పార్టీకి ఎనిమిది వార్డుల్లో రెబల్స్ పోరు ఉంది. అయితే పార్టీ అధిష్ఠానం ఇప్పటికే అభ్యర్థులకు బీ-ఫామ్‌లు అందజేసింది. పోటీకి ఆసక్తి చూపుతున్న మిగిలిన అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకుని పార్టీ బీ-ఫామ్ ఇచ్చిన అభ్యర్థులకు సహకరించాలని జగ్గారెడ్డి సూచిస్తున్నారు.




# హైదరాబాద్‌లో ఫైర్ సేఫ్టీ పాఠాలు చెబుతున్న హైడ్రా

- హైదరాబాద్‌లో అగ్ని ప్రమాదాల నివారణకు హైడ్రా అవగాహన కార్యక్రమాలు
- వరుస ప్రమాదాల నేపథ్యంలో నగర ప్రజలను అప్రమత్తం చేసేందుకు చర్యలు
- ఫైర్ ఎక్స్‌టింగ్విషర్ల వాడకం, భద్రతా చర్యలపై ప్రాక్టికల్ డెమోలు
- నిబంధనల అమలుకు వాణిజ్య సముదాయాలకు నెల రోజుల గడువు
- నగరంలోని 30కి పైగా ప్రాంతాల్లో మాక్ డ్రిల్స్, అవగాహన సదస్సులు




**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ నగరంలో ఇటీవల వరుసగా చోటుచేసుకుంటున్న అగ్ని ప్రమాదాల నేపథ్యంలో హైడ్రా అప్రమత్తమైంది. ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించే లక్ష్యంతో ప్రజల్లో అగ్ని భద్రతపై అవగాహన కల్పించేందుకు నగరం నలుమూలలా భారీ ఎత్తున ప్రత్యేక కార్యక్రమాలను ప్రారంభించింది. ముఖ్యంగా వాణిజ్య సముదాయాలు, జనసాంద్రత అధికంగా ఉండే ప్రాంతాల్లో ఈ కార్యక్రమాలను ముమ్మరంగా నిర్వహిస్తున్నారు.

-4 లో



# అంగరంగ వైభవంగా..! మల్లన్న జాతర ఉత్సవాలు..!

## భౌరంపేట్‌లో వెల్లి విరిసిన ఆధ్యాత్మిక వైభవం..

## మొదటి రోజు సోమవారం భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించిన మహిళలు..

## రెండవ రోజు స్థానిక ఎమ్మెల్యే కె.పి. వివేకానంద మల్లన్నకు ప్రత్యేక పూజలు..

- రెండవ రోజు మంగళవారం వివిధ రాజకీయ పార్టీల నేతల తాకిడి..
- ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు, జాతరకు విచ్చేసిన కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే..
- మల్లన్న స్వామివారికి, ఎల్లమ్మ తల్లికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు..
- ఎమ్మెల్యే వెంట మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పలువురు బీఆర్ఎస్ నేతలు.

- ఆచార సాంప్రదాయ పద్ధతిలో రోలు వాయిద్యం, డప్పు చప్పుళ్ళు పోతరాజుల విన్యాసాలు..
- గ్రామపెద్దల సమక్షంలో మల్లన ఎల్లమ్మ దర్శనార్థం తరలివెళ్ళిన బౌరంపేట్ వాసులు..
- అశేష భక్తజన సందోహంతో కిటకిటలాడిన బౌరంపేట్ మల్లన్న ఆలయ ప్రాంగణం..





-మిగతా 6లో

# మున్సిపల్ ఎన్నికల్లో..! మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకం..!

## మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా సాధారణ పరిశీలకురాలు కొర్ర లక్ష్మి..



జిల్లా సాధారణ అబ్జర్వర్ కొర్ర లక్ష్మి ఐఏఎస్..

- ప్రతి పోలింగ్ బూత్‌కు మైక్రో అబ్జర్వర్ నియామకం తప్పనిసరి..
- పోలింగ్ ప్రక్రియపై నిరంతర సూక్ష్మ పరిశీలన మాక్ పోలింగ్, ఓటింగ్ విధానం పర్యవేక్షణ..
- ప్రతి రెండు గంటలకు ఒకసారి ఓటింగ్ శాతం నివేదిక ఇవ్వాలని ఆదేశాలు..
- అవాంఛిత ఘటనలపై పై అధికారులకు వెంటనే సమాచారం ఇవ్వాలి..
- పోలింగ్‌కి ముందు రోజు మాక్ పోలింగ్, ఓటింగ్ విధానంపై అవగాహన సమీక్ష..
- పోలింగ్ ఏజెంట్ల నియామకంపై క్షుణ్ణంగా పరిశీలన చేయాలని అబ్జర్వర్ స్పష్టం..

-మిగతా 4లో



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి..

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# టికెట్ల కేటాయింపుపై మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి అసంతృప్తి




**హైదరాబాద్ పెన్ పవర్:** మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ టికెట్ల కేటాయింపుపై కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. జగిత్యాల మున్సిపాలిటీలో టికెట్ల కేటాయింపుపై ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే సంజయ్ వర్గానికి ఎక్కువ టికెట్లు ఇచ్చారని మండిపడ్డారు. ఆయన వర్గానికి 30, తన వర్గానికి 20 టికెట్లు ఇచ్చారన్నారు. ఈ చర్యతో తన మెడ కోశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో పార్టీ కార్యకర్తలు, నేతలు పెద్ద సంఖ్యలో జీవన్‌రెడ్డి నివాసానికి చేరుకుంటున్నారు.

# మున్సిపల్ ఎన్నికల విధులకు.. "పిఒ-ఎపిఒ"ల పారదర్శక ఎంపిక..


## ర్యాండమైజేషన్ ద్వారా 818 మంది పోలింగ్ సిబ్బంది నియామకం..








- మేడ్చల్‌మల్కాజ్‌గిరి జిల్లాలో 2026 మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లు ప్రారంభం..
- మూడుచింతలపల్లి, ఆలియాబాద్, ఎల్లంపేట్ మున్సిపాలిటీలకు పోలింగ్ సిబ్బంది ఎంపిక..
- 68 వార్డులు-136 పోలింగ్ బూతుల కోసం 818 మంది పిఒ, ఎపిఒల నియామకం..
- కలెక్టరేట్‌లో సాధారణ పరిశీలకులు, జిల్లా కలెక్టర్ సమక్షంలో ర్యాండమైజేషన్ ప్రక్రియ..
- ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు పూర్తి పారదర్శకతతో ర్యాండమైజేషన్ ప్రక్రియ.

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఫిబ్రవరి 3:** మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్‌లకు సంబంధించి 2026లో నిర్వహించనున్న సాధారణ ఎన్నికల ప్రక్రియలో భాగంగా మేడ్చల్‌మల్కాజ్‌గిరి జిల్లాలో ఎన్నికల ఏర్పాట్లు వేగవంతంగా కొనసాగుతున్నాయి.. ఈ నేపథ్యంలో మూడుచింతలపల్లి, ఆలియాబాద్, ఎల్లంపేట్ మున్సిపాలిటీల్లో ఎన్నికల విధులు నిర్వహించేందుకు అవసరమైన పోలింగ్ సిబ్బందిని "పిఒ-ఎపిఒ" లను ర్యాండమైజేషన్ పద్ధతిలో పారదర్శకంగా ఎంపిక చేశారు.. మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని విసి హాల్‌లో ఈ ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి సాధారణ పరిశీలకులు కొర్ర లక్ష్మి, జిల్లా కలెక్టర్ మను చౌదరి సమక్షంలో "పిఒ-ఎపిఒ"ల ఎంపిక ప్రక్రియను పర్యవేక్షించారు..మూడుచింతలపల్లి, ఆలియాబాద్, ఎల్లంపేట్ మున్సిపాలిటీల పరిధిలో ఉన్న 68 వార్డులకు సంబంధించిన 136 పోలింగ్ బూతులలో ఎన్నికల విధులు నిర్వహించేందుకు గాను మొత్తం 818 మంది ప్రిసైడింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్లను కంప్యూటర్ ఆధారిత ర్యాండమైజేషన్ ద్వారా ఎంపిక చేసినట్లు అధికారులు వెల్లడించారు.. ఈ ఎన్నికల ప్రక్రియ పూర్తిగా నిష్పక్షపాతంగా, ఎటువంటి అవకతవకలకు తావివ్వకుండా, మానవ జోక్యం లేకుండా, ఈ ర్యాండమైజేషన్ విధానాన్ని అనుసరించామని స్పష్టం చేశారు..ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా, న్యాయంగా నిర్వహించడమే లక్ష్యంగా అన్ని ఏర్పాట్లు చేపడుతున్నామని, ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రతి దశలో పారదర్శకత పాటిస్తున్నామని జిల్లా అధికారులు తెలిపారు.. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, జిల్లా ఎన్నికల అధికారి విజయ కుమారి, సివిల్ సప్లై డిఎం సుగుణ బాయి, జిల్లా సివిల్ సప్లై అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఎన్నికల అధికారి సుజాత తదితరులు పాల్గొన్నారు.






జిల్లా సాధారణ అబ్జర్వర్ కొర్ర లక్ష్మీ ఐఏఎస్..

# మున్సిపల్ ఎన్నికల్లో..! మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకం..!


## మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా సాధారణ పరిశీలకురాలు కొర్ర లక్ష్మి..

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఫిబ్రవరి 3: మున్సిపాలిటిలు, మున్సిపల్ కార్పొరేషన్‌ల సాధారణ ఎన్నికలు 2026లో భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని మూడు చింతలపల్లి, ఆలియాబాదు, ఎల్లంపేట్ మున్సిపాలిటీలో ఎన్నికల సందర్బంగా పోలింగ్ నిర్వహణలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకమని ఆదిశగా సమర్థవంతమైన విధులు నిర్వహించాలని జిల్లా సాధారణ పరిశీలకులు కొర్ర లక్ష్మి తెలిపారు.. మంగళవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్బంగా పరిశీలికులు మాట్లాడుతూ పోలింగ్ రోజున పోలింగ్ బూతుల్లో ఎన్నికల ప్రక్రియ జరుగుతున్న విధానాన్ని జాగ్రత్తగా పరిశీలించి విధులను సమర్థవంతంగా నిర్వహించాలని మైక్రో అబ్జర్వర్లకు సూచించారు. పోలింగ్ బూతులో చెక్ లిస్ట్ ప్రకారం పరిశీలన చెసుకోవాలని అలాగే పోలింగ్ బూతు లోపల, బయట నిరంతరం సూక్ష్మ పరిశీలన చేస్తుండాలని తెలిపారు.. పూర్తి స్థాయిలో శిక్షణ తీసుకొని సమర్థవంతంగా విధులు నిర్వహించాలని, ఏవైనా సందేహాలు ఉంటే వెంటనే క్లియర్ చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా మైక్రో అబ్జర్వర్లు జనరల్ అబ్జర్వర్ల ఆధ్వర్యంలో పని చేయాల్సి ఉంటుందని, ప్రతి పోలింగ్ బూతుకి ఒక మైక్రో అబ్జర్వర్ నియమించడం జరుగుతుందని, విధులు నిర్వహించే సమయంలో తప్పకుండ గుర్తింపు కార్డు ధరించి ఉండాలని సూచించారు. పోలింగ్ ముందు రోజే మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ కేంద్రాలకు చేరుకొని మాక్ పోలింగ్ విధానాన్ని, ఓటర్లు ఓటింగ్ చేసే విధానం, అదేవిధంగా పోలింగ్ ఎజెంట్ల నియామకాన్ని క్షుణ్ణంగా పరిశీలన చెయాలని సూచించారు. ముఖ్యంగా పోలింగ్ అధికారుల పనితీరును పరిశీలించాలని ఆదేశించారు..


జిల్లా ఎన్నికల అబ్జర్వర్ కొర్ర లక్ష్మీ, జిల్లా కలెక్టర్ మను చౌదరి..



- ప్రతి పోలింగ్ బూత్‌కు మైక్రో అబ్జర్వర్ నియామకం తప్పనిసరి..
- పోలింగ్ ప్రక్రియపై నిరంతర సూక్ష్మ పరిశీలన మాక్ పోలింగ్, ఓటింగ్ విధానం పర్యవేక్షణ..
- ప్రతి రెండు గంటలకు ఒకసారి ఓటింగ్ శాతం నివేదిక ఇవ్వాలని ఆదేశాలు..
- అవాంఛిత ఘటనలపై పై అధికారులకు వెంటనే సమాచారం ఇవ్వాలి..
- పోలింగ్‌కి ముందు రోజు మాక్ పోలింగ్, ఓటింగ్ విధానంపై అవగాహన సమీక్ష..
- పోలింగ్ ఏజెంట్ల నియామకంపై క్షుణ్ణంగా పరిశీలన చేయాలని అబ్జర్వర్ స్పష్టం..



స్క్రీన్‌పై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్..

### మైక్రో "అబ్జర్వర్‌లకు-అబ్జర్వర్" ప్రధాన సూచనలు..

ప్రతి రెండు గంటలకు ఒక్కసారి ఓటింగ్ శాతంని తెలుసుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలలో అవాంఛిత సంఘటనలు జరిగే పరిస్థితులను గమనిస్తూ, ఏవైనా సమస్యలు ఉంటే, పై అధికారులకు వెంటనే సమాచారం అందించాలన్నారు.. పోలింగ్ అధికారి పోలింగ్ బూతులో జరిగే అంశాలను 'పివో' డైరీలో నమోదు చేస్తున్న తీరును, మైక్రో అబ్జర్వర్ పరిశీలిస్తూ ఉండాలని అన్నారు.. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ "ప్రారంభం- ముగింపు" సమయాలను నమోదు చేయాలని మైక్రో అబ్జర్వర్లకు కలెక్టర్ సూచించారు. పోలింగ్ బూతులో వెళ్తున్న వారికి ఓటర్ గుర్తింపు కార్డు, లేదా అందుకు సమానమైన గుర్తింపు కార్డులు ఉన్నాయా లేదా గమనించాలని అన్నారు.. ఓటర్లకు అవసరమైన సౌకర్యాలు కల్పించారో లేదో పర్యవేక్షించాలని అన్నారు. ఒకవేళ సమయం ముగిస్తే ఎంతమంది క్యూలో నిలబడి ఉన్నారో వారికి స్లిప్‌లు ఇచ్చారా లేదా అనే విషయాన్ని గమనించాలని సూచించారు. పోలింగ్ ముగిశాక ఫారంలు సరిగా నింపారా లేదా అనే అంశాన్ని రిపోర్ట్‌లో నమోదు చేయాలని సూచించారు.. అనంతరం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మైక్రో అబ్జర్వర్లు చేపట్టే విధి విధానాలపై మాస్టర్ ట్రైనర్స్ శిక్షణనిచ్చారు..


మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి..


శిక్షణ సమావేశంలో ఎన్నికల సిబ్బంది..

# హైదరాబాద్‌లో ఫైర్ సేఫ్టీ పాఠాలు చెబుతున్న హైడ్రా

- 3 పేజి తరువాయి

ఇటీవల నాంపల్లిలోని ఓ ఫర్నీచర్ షోరూంలో జరిగిన భారీ అగ్ని ప్రమాదంతో పాటు, నగరంలోని ఇతర ప్రాంతాల్లో జరిగిన ఘటనలు ఈ చర్యలకు ప్రధాన కారణంగా నిలిచాయి. చాలా వాణిజ్య భవనాల్లో ఫైర్ సేఫ్టీ నిబంధనలను పాటించడం లేదని అధికారులు జరిపిన తనిఖీల్లో వెల్లడైంది. ఈ నేపథ్యంలో, అగ్నిమాపక భద్రతా నిబంధనలను తు.చ. తప్పకుండా పాటించేందుకు వాణిజ్య సంస్థలకు నెల రోజుల గడువు ఇస్తూనే, మరోవైపు ఈ అవగాహన కార్యక్రమాలను చేపట్టారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా, అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఒకవేళ ప్రమాదం సంభవిస్తే మంటలను ఎలా అదుపులోకి తీసుకురావాలనే అంశాలపై వివరిస్తున్నారు. ముఖ్యంగా ఫైర్ ఎక్స్‌టింగ్విషర్ల వినియోగం, మానవ ప్రమేయం లేకుండా మంటలను ఆర్పే ఆటోమేటిక్ వాటర్ స్ప్రింక్లర్లు, పొగను గుర్తించే స్మోక్ డిటెక్టర్ల పనితీరుపై ప్రాక్టికల్‌గా చూపిస్తూ అవగాహన కల్పిస్తున్నారు. షాపులు, కార్యాలయాల్లో ఫైర్ ఎగ్జిట్ మార్గాలను గుర్తించడం, వాటిని ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచుకోవాల్సిన ఆవశ్యకతను నొక్కిచెబుతున్నారు. పంజాగుట్ట, మాదాపూర్, గచ్చిబౌలి-మియాపూర్, దిల్‌సుఖ్‌నగర్, సనత్‌నగర్, సికింద్రాబాద్ క్లాక్ టవర్, అల్వాల్, బంజారాహిల్స్, శంషాబాద్, కొంపల్లి, నాంపల్లి వంటి 30కి పైగా ప్రధాన ప్రాంతాల్లో ఈ కార్యక్రమాలను నిర్వహించారు. కొన్ని చోట్ల ఫైర్ మాక్ డ్రిల్స్ కూడా నిర్వహించి, ప్రమాద సమయంలో సురక్షితంగా ఎలా బయటపడాలో కార్మికులకు, వ్యాపారులకు సూచించారు. ఏదైనా ప్రమాదం జరిగిన వెంటనే అగ్నిమాపక శాఖకు చెందిన 101 నంబర్‌తో పాటు, హైడ్రా కంట్రోల్ రూమ్ నంబర్ 1070 లేదా మొబైల్ నంబర్ 9000113667కు ఫోన్ చేయాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

# గ్యారెంటీలపై నిస్సిగ్గుగా ముఖం చాటేసిన ముఖ్యమంత్రి

**హైదరాబాద్ పెన్ పవర్:** :రెండు లక్షల ఉద్యోగాలు మొదటి ఏడాదిలోనే అని ఇచ్చిన మరో గ్యారెంటీ నుంచి నిస్సిగ్గుగా ముఖం చాటేసిన ముఖ్యమంత్రిని చూసి తెలంగాణ నిరుద్యోగుల ఆగ్రహం కట్టలు తెంచుకుంటున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తెలంగాణభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదే 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని అడ్డదారిలో గద్దెనెక్కిన రేవంత్.. తీరా అది ఐదేళ్ల హామీ అని, పీసీసీ చీఫ్‌తో సీఎం పలికిస్తున్న చిలుక పలుకులు చూసి యువతరం ఛీకొడుతోందని అన్నారు.తొలి సంవత్సరమే రెండు లక్షల నియామకాలు చేపట్టకపోతే ప్రభుత్వాన్ని దించేయండని ఢిల్లీ నుంచి వచ్చి మరీ చెప్పిపోయిన ప్రియాంక గాంధీ మాట అమలై ఉంటే.. ఈ దగాకోరు సర్కారు కుప్పకూలి ఇప్పటికే ఏడాది పూర్తయ్యేదన్నారు కేటీఆర్ . కేసీఆర్ హయాంలో చివరి దశలో ఉన్న 65 వేల ఉద్యోగాలకు నియామక పత్రాలు ఇచ్చి ఫోటోలకు ఫోజులు కొట్టిన సీఎం, ఆ తరువాత మొత్తానికే చేతులెత్తేయడంతోనే తెలంగాణలో 'రిక్రూట్‌మెంట్ జీరో'గా మారిపోయిందని కాంగ్రెస్ ఉద్యోగాల భర్తీ ప్రక్రియను ఎండగట్టారు.

**జాబ్ క్యాలెండర్‌కు పాతరేసి..**

అప్పటికే లక్షా 65 వేల ఉద్యోగాలను భర్తీ చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వంపై పనిగట్టుకుని రేవంత్ చల్లిన బురద అంతా అబద్ధాలతో అందలం ఎక్కడానికేనని అందరికీ అర్థమైపోయిందని, పట్టుమని 10 వేల కొత్త ఉద్యోగాలకు కూడా నోటిఫికేషన్లు ఇవ్వని చేతకాని దద్దమ్మ పాలన చూసి నిరుద్యోగులే కాదు, వారి తల్లిదండ్రులు కూడా దుమ్మెత్తి పోస్తున్నారన్నారు.జాబ్ క్యాలెండర్‌కు పాతరేసి, వరుస కుంభకోణాలతో రేవంత్ సర్కారు జేబులు నింపుకుంటున్న తీరును నిత్యం తెలంగాణ సమాజం గమనిస్తూనే ఉందని, రెండు లక్షల ఉద్యోగాల హామీపై నాలుక మడతేసినంత మాత్రాన నాలుగు కోట్ల ప్రజలు ఊరుకుంటారని, ముఖ్యమంత్రి చేసిన మోసాన్ని మరిచిపోతారని అనుకుంటే అది పొరపాటే అని హెచ్చరించారు. తెలంగాణ నిరుద్యోగులను నమ్మించి నయవంచన చేసినందుకు ముఖ్యమంత్రి ముక్కున వేలేసుకుని క్షమాపణలు చెప్పినా, పొర్లుదండాలు పెట్టినా క్షమించే ప్రసక్తే లేదని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిరుద్యోగులకు, విద్యార్థులకు చేస్తున్న ఈ ద్రోహంపై వెంటాడుతామన్నారు.

**మీరు చేసిన పాపం ఊరికే పోదు..**

మేధావుల ముసుగు వేసుకుని మాయమాటలతో మభ్యపెట్టిన గొంతులన్నీ గత రెండేళ్ల నుంచి మూగబోయినంత మాత్రాన మీరు చేసిన పాపం ఊరికే పోదని, నిరుద్యోగులకు, యువతకు అండగా ఉండాల్సిన బాధ్యత ఉందన్నారు కేటీఆర్. కేవలం నిరుద్యోగులను మాత్రమే కాకుండా రాష్ట్రంలోని అన్ని వర్గాలను రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. ఇప్పటికే మూడు దఫాలుగా రైతుబంధు ఎగ్గొట్టి 70 లక్షల మంది అన్నదాతల పొట్టకొట్టారు. కేసీఆర్ పాలనలో ఆత్మగౌరవంతో బతికిన రైతన్నను మళ్లీ అప్పులపాలు చేసి తీరని ద్రోహం చేశారని తెలిపారు.సీఎం సీటుపై కూర్చున్న మరుక్షణంలోనే ప్రతి మహిళకు రూ.2500 ఇస్తానని చెప్పిన మాటలకు రెండేళ్లయినా ఒక్కరికీ దిక్కులేకపోవడంతో ఆడబిడ్డలు కోపంతో రగిలిపోతున్నారన్నారు. ఆరు గ్యారెంటీలన్నీ అక్షరాలా గారడీలేనని, 420 హామీలన్నీ నయవంచన మాత్రమేనని తన నిజస్వరూపాన్ని బయటపెట్టిన రేవంత్ సర్కారుకు నిరుద్యోగుల ఉసురు తగలడం ఖాయం అన్నారు. మెగా డీఎస్సీ పేరిట దగా, నిరుద్యోగ భృతి పేరిట చేసిన ద్రోహానికి గుణపాఠం చెప్పేందుకు ఆదిలాబాద్ నుంచి అశోక్ నగర్ చౌరస్తా వరకూ ప్రతి నిరుద్యోగి సిద్ధంగా ఉన్నాడని తెలిపారు. చైతన్యానికి ప్రతీకైన తెలంగాణ యువత సంఘటిత శక్తిలో ఉన్న బలం ఏంటో, వారు బిగించే పిడికిళ్లు కాంగ్రెస్ పునాదులను ఎలా పెకిలిస్తాయో త్వరలోనే చూస్తామని కేటీఆర్ తెలిపారు.

02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు '
'పొ. 12 సెం.మీ, వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## బంజారా హిల్స్‌లోని ఓ హోటల్‌లో స్వల్ప అగ్ని ప్రమాదం

**హైదరాబాద్ పెన్ పవర్:** బంజారా హిల్స్,రోడ్ నెంబర్-3 లోని సౌతాన్ మిర్చి హోటల్‌లో స్వల్ప అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. వంట చేస్తుండగా కిచెన్‌లో ఉన్న ఎగ్జాస్ట్ ఫ్యాన్‌కు మంటలు అంటుకోవడంతో అగ్ని ప్రమాదం ఏర్పడినట్లు సమాచారం. ఆ మంటలు క్రమంగా కిచెన్ అంతటా వ్యాపించాయి.సమయస్ఫూర్తిగా స్పందించిన హోటల్ నిర్వాహకులు వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో పెను ప్రమాదం తప్పింది. సంఘటన స్థలానికి చేరుకున్న ఫైర్ ఇంజన్ సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకొచ్చారు.అయితే హోటల్‌లో తగిన భద్రతా చర్యలు తీసుకోకపోవడం వల్లనే ఈ ప్రమాదం చోటు చేసుకున్నదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనతో పరిసర ప్రాంతాల్లో కొంతసేపు ఆందోళన నెలకొంది.

## టికెట్ ఇవ్వలేదు కన్నీళ్లు పెట్టుకున్న మహిళ నేత

**జగిత్యాలు: పెన్ పవర్:** కాంగ్రెస్ మహిళా నాయకురాలు తనకు మునిసిపల్ ఎన్నికల్లో టికెట్ ఇవ్వలేదని జీవన్ రెడ్డి ఇంటికి వచ్చి కన్నీరు పెట్టుకుంది. కాంగ్రెస్ పార్టీ మెట్పల్లి పట్టణ మహిళా అధ్యక్షురాలు హరిత కన్నీటి పర్యంతరం అయింది. ఎనిమిది సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్న హరిత, మున్సిపల్ ఎన్నికల్లో హరితకు 24వ వార్డు టికెట్ ఇస్తామని హామీ ఇచ్చి మోసం చేశారని కంటతడి పెట్టుకుంది. ఇటీవల పార్టీలో చేరిన గణేష్ కు టికెట్ ఇవ్వటంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. మాజీ మంత్రి జీవన్ రెడ్డి నివాసానికి వచ్చి రోదించింది.

## పేదవారి కలలను కలలుగానే వుంచిన బీఆర్ఎస్ ప్రభుత్వం

**ఖమ్మం: పెన్ పవర్:** ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీ లోని పలు డివిజన్ల లో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఎన్నికల ప్రచారం లో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన రెండు సంవత్సరాలలో పేదవారి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిందన్నారు.ఆనాటి దొర వరి వేస్తే ఉరి అంటే ప్రజా ప్రభుత్వం లో మద్దతు ధర తో పాటు బోనస్ ఇస్తున్నామని ఆయన తెలిపారు.డ్వాక్రా మహిళలకు గత ఏడాది 23 వేల కోట్లు సున్నా వడ్డీ రుణాలు ఇచ్చామని ఆయన చెప్పారు.

బీఆర్ఎస్ ప్రభుత్వం గత పది సంవత్సరాలు పేదవారి కలను కలగానే ఉంచిందని ఇందిరమ్మ ప్రభుత్వం లో రాష్ట్ర వ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇళ్ళు ఇచ్చామని ఆయన పేర్కొన్నారు.

## ఓల్డ్ బోయిన్ పల్లి గ్రేవ్ యార్డ్ లో విద్యుత్ స్థంభాలు ముస్లీంల ధన్యవాదాలు

**సికింద్రాబాద్: పెన్ పవర్:** ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ అభివృద్ధి తమ లక్ష్యం అని, అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నట్లు, ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ హ్యాట్రిక్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ అన్నారు. ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ ముస్లిం మత పెద్దలు గ్రేవ్ యార్డ్ లో షబ్- ఏ బారాత్ ముబారక్ ఉన్నందున ఎలక్ట్రికల్ పోల్స్ వేయించాలని, కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ను కోరారు. తక్షణమే స్పందించిన కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ తన సొంత నిధులు సుమారు లక్ష రూపాయలతో, 20 ఎలక్ట్రికల్ పోల్స్ ఏర్పాటు చేశారు .ఈ సందర్భంగా మజీద్ ప్రెసిడెంట్ ప్రెసిడెంట్ మీర్ మజార్ హుస్సేన్ మాట్లాడుతూ... మైనారిటీ నాయకులకు ఏ సమస్య వచ్చిన కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఉన్నారన్న భరోసా ఉందని అన్నారు. కార్పొరేటర్ సొంత నిధులతో ముస్లిం గ్రేవ్ యార్డులో ఎలక్ట్రికల్ పోల్స్ వేయించినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. మరి అదే విధంగా సహకరించిన విద్యుత్ అధికారులు, జిహెచ్ఎంసి, రామ్ కి సిబ్బందికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## కమాండ్ కంట్రోల్ సెంటర్ సిసి కెమెరాల ఏర్పాటు పనులు త్వరగా పూర్తి చేయండి

### కమిషనర్ ఎన్.మౌర్య

**హైదరాబాద్ పెన్ పవర్:** అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నగరంలో ఏర్పాటు చేస్తున్న ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ పనుల్లో భాగంగా ఏర్పాటు చేస్తున్న సిసి కెమెరాల ఏర్పాటు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని స్మార్ట్ సిటీ ఎం.డి, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ పనుల పురోగతిపై నగరపాలక సంస్థ కార్యాలయంలో ఇంజినీరింగ్, కాంట్రాక్టు సంస్థ ప్రతినిధులతో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఏర్పాటు చేస్తున్న ఈ సెంటర్ ద్వారా ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. డిసెంబర్ లోపు పోర్తి చేయాల్సిన పనులు ఇంకా ఎందుకు పూర్తి చేయలేదని అధికారులను ప్రశ్నించారు. అధికారులు సమన్వయం చేసుకుని పనులు వేగంగా పూర్తి చేయాలని తెలిపారు. ఇంటిగ్రెటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా ఏర్పాటు చేస్తున్న సిసి కెమెరాల అనుసంధానం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

# కాంగ్రెస్... బిజెపికి మధ్యలో సింహం

- పురపోరుకు సమాయత్తం
- కాంగ్రెస్ ప్రకటించిన అభ్యర్థుల్లో మూడో వంతు బి.ఆర్ ఎస్ వారే
- బిఆర్ఎస్ పై ఆసక్తి చూపని పలువురు అభ్యర్థులు
- బలంగా కనిపిస్తున్న సింహం
- సింహం అభ్యర్థులు ఎంపికలో ఆచుతూచి నిర్ణయం
- జాగృతి ప్రచారంతో సింహంకు పెరగనున్న బలం

**పెద్దపల్లి : పెన్ పవర్:** పెద్దపల్లి పుర పోరులో ఆయా పార్టీల నాయకులు తమ ఆ యుధాలను సిద్ధం చేసుకుం టున్నారు. నామినేషన్ల ప్రక్రి య పూర్తి చేసుకున్న ఆయా పార్టీల అభ్యర్థులు తమ బీఫా రాలను ఎన్నికల అధికారుల కు సమర్పించారు. నేటితో నామినేషన్ల ఉపసంహరణ గడువు పూర్తయింది. ఇక రేపటి నుండి అభ్యర్థుల ప్రచారాల్లో తలమునకలై సాగనున్నారు. పెద్దపల్లి మున్సిపాలిటీలో ఎవరికి వారే గెలుపు తమదే అన్న రీతిలో ప్రచారాలు సాగిస్తున్నారు. పైకి కనిపించకుండా ఎవరి లెక్క లు వారివే అన్నట్టు వారి వారి ప్రయత్నాల్లో మునిగి తేలుతు న్నారు. ఈ క్రమంలో ప్రధానం గా బిజెపి, కాంగ్రెస్ మధ్య పో టీ ఉంటుందనే విషయాన్ని గ్ర హిస్తే అందులో సింహం గుర్తు ఏఐఎఫ్ బీ అనే పార్టీ వచ్చి చేరింది. బీసీ కార్డుతో ముందు కు వచ్చి, మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా ప్రకటించుకొని గెలుపు ధీమాతో ఉన్న మాజీ కౌన్సిలర్ కొలిపాక శ్రీనివాస్ 26 మంది అభ్యర్థులతో నామి నేషన్ వేయించాడు. ఈ పార్టీ ప్రచారం కోసం జాగృతి రాష్ట్ర వ్యవస్థాపకులు, మాజీ ఎమ్మె ల్సీ కవిత రానున్నారు. కానీ ఒక విషయం ఆలోచన చేస్తే పెద్దపల్లిలో మాత్రం పార్టీలతో సంబంధం లేకుండా వ్యక్తులను చూసి ఓట్లు వేసే సంప్రదాయం ఉంది. ఎక్కువ గా అధికార పార్టీ ఏది ఉంటే దానికే బలం ఉంటుందనేది గత పదేళ్లుగా మనం చూస్తూ నే వున్నాము. కానీ పెద్దపల్లి లో మాత్రం ఎవరికి అవకాశం ఇస్తారో ఎవర్ని తొక్కేస్తారనే విషయం మాత్రం ఇక్కడి ఓటర్ల నిర్ణయమే. గత ఎన్నిక ల అంశాలను పరిశీలిస్తే ఈ విషయం చాలా సూటిగా కనిపిస్తున్నది. ఇక ప్రస్తుత మున్సిపల్ పోరులో మాత్రం కాంగ్రెస్ ప్రకటించిన అభ్యర్థు ల్లో మూడోవంతు మంది టిఆర్ఎస్ పార్టీ నుండి వచ్చిన వారే. ఇందులో చాలామంది గతంలో చేసిన కొన్ని పొరపా ట్లు, అవినీతి, ప్రజల వద్ద డబ్బులు దండుకోవడం వల్ల వారికి గెలుపు పెద్ద సమస్యగా మారనున్నదని విశ్లేషకులు పేర్కొంటున్నారు. అందుకే చాలామంది కాంగ్రెస్ లో చేరి పార్టీ కండువా కప్పుకొని బీఫామ్ టికెట్ పొందారు. అ యితే అప్పటికే టికెట్ ఆశిస్తున్నా కాంగ్రెస్ లోని చాలామంది అభ్యర్థులు, సీనియర్లు వారి రాకను వీళ్ళు జీర్ణించుకోలేకపోతున్నారు. ఓ పక్క బీసీలకు 42 శాతం రిజ ర్వేషన్ తో పలువురి స్థానాలు కూడా మారాయి. దీనివల్ల కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపు విషయంలో భయాందోళనలో వున్నారు. ఇక అసలు విష యానికి వస్తే బిఆర్ఎస్ పైన కొంత వ్యతిరేకత ఉన్నవాళ్లు కాంగ్రెస్ కు మద్దతు ఇచ్చే అవకాశం ఉండేది కానీ ఇప్పుడు ఆ బిఆర్ ఎస్ వాళ్లే కాంగ్రెస్ లో చేరడంతో ఇటు బిఆర్ఎస్ కు కాకుండా అటు కాంగ్రెస్ కు కాకుండా సింహాని కి లేదా బిజెపికి ఓట్లు వేసే అవకాశం ఉందని విశ్లేషకుల అభిప్రాయంగా పేర్కొంటున్నా రు. బీజేపీలో ఒక అంశం తీసు కుంటే ఇప్పటికీ వర్గ పోరు, అంతర్గత విభేదాలు నాయకు ల్లో బహిరంగంగానే బయటప డిన సంఘటనలు ఉన్నాయి. అలాగే ప్రస్తుతం బీసీ కార్డు ఉద్యమం బలంగా ఉండటం, దీనికితోడు సింహం గుర్తుపై పోటీ చేసే అభ్యర్థుల్లో కొంత మందికి అన్ని వర్గాల నుండి సానుభూతి, జాగృతి తరుపు న కవిత రావడం ద్వారా కూ డా టిఆర్ఎస్ నుండి ఓట్లు పడే అవకాశాలు కనిపిస్తున్నా యి. ఇది వారి ఓటు బ్యాంకు కు కలిసి వచ్చే అంశాలుగా ఉన్నాయి. ఏది ఏమైనా మూడు పార్టీల్లో అభ్యర్థులు కూడా బలంగా ఉండటం గెలుపును నిర్ణయించడం కష్టమే మరి....

# విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

**హైదరాబాద్ పెన్ పవర్:** నియోజకవర్గంలోని మెట్ పెల్లి మండలం బండ లింగపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంగళవారం జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్య బోధన విధానం, విద్యార్థుల హాజరు,మధ్యాహ్న భోజన పథకం అమలు,మౌలిక వసతులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ఉపాధ్యాయులు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. తరగతి గదిలో విద్యార్థుల పాఠ్యంశాల్లోని సెలబస్ ను అడిగి తెలుసుకున్నారు.

విద్యార్థులతో ముఖాముఖి సంభాషణ జరిపి వారితో పాఠాలు చదివించి వారి భోదన స్థితి గతులను ప్రత్యేకంగా పరిశీలించారు. పదో తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షలకు పట్టుదలతో చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలని ఆకాక్షించారు.పదవ తరగతి మ్యాథ్స్ సబ్జెక్టు నోట్ బుక్‌లను పరిశీలించారు. గణితం విషయంలో పిల్లలు కొంచెం వెనుకంజలో ఉన్నారని ఇంకా పురోగతి సాధించేలా చర్యలు తీసుకోవాలని,పదో తరగతి పరీక్షలకు రైటింగ్ బాగా ప్రాక్టీస్ చేస్తేనే మంచి మార్కులు వస్తాయని విద్యార్థులకు సూచించారు. భవిష్యత్తులో ఏమి అవ్వాలని ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకొని చదువుకుంటే కలిగే ప్రయోజనాలను విద్యార్థులకు తెలియజేసి ప్రోత్సాహించారు.అనంతరం ఎంపీపీఎస్ పాఠశాలలోని 3వ తరగతి ఎఫ్ ఎల్ ఎన్ పై పలు ప్రశ్నలు అడిగారు. మధ్యాహ్న భోజనంలో నాణ్యతను తప్పనిసరిగా పాటించాలని, విద్యార్థులకు పోషకాహారం అందేలా చూడాలని సూచించారు. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా తల్లిదండ్రులతో సంప్రదింపులు జరిపి అవగాహన కల్పించాలన్నారు. మధ్యాహ్నం భోజనంలో సన్నబియ్యం వాడాలి, వంటకాల కోసం గ్యాస్ సిలిండర్ లను ఉపయోగించే విధంగా చూడాలి, ప్రతి పాఠశాలలో కిచెన్ గార్డెన్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు సకాలంలో చేయాలి. ప్రభుత్వ మెను ప్రకారం రోజువారి వంటకాలు ఉండే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పాఠశాలలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు అందే విధంగా సంబంధిత శాఖలు సమన్వయం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాస్,జిల్లా విద్యాధికారి కె.రాము, ఎంఈవో చంద్ర శేఖర్,మండల తహసిల్దార్ నీత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విశ్వకర్మల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేయాలి

### -విశ్వకర్మ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వడ్ల హనుమాన్లు చారి

**హైదరాబాద్: పెన్ పవర్:** ప్రజా ప్రభుత్వం విశ్వబ్రాహ్మణుల పంచ వృత్తులను ప్రోత్సహించేల కృషి చేయాలని విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు హనుమాన్లు చారి కోరారు. తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో ఏర్పాటుచేసిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వడ్ల హనమ్మండ్లు చారి,అనోజు కృష్ణమాచారి మాట్లాడారు.ప్రభుత్వానికి పంచ వృత్తుల కులాల అభివృద్ధి కోసం విజ్ఞాపనలు చేశారు.వడ్ల స్వర్ణకార,శిల్పి,కమ్మరి వంటి వృత్తులలో సాంకేతికత అవసరం లేకుండా కేవలం మానవ వనరుల వినియోగం తోనే పనులు చేయాల్సి ఉంటుందని ఆయా పనులకు సంబంధించిన ఆర్థిక వనరులను పలు రకాల సౌకర్యాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.రాజకీయంగా తగిన ప్రాధాన్యత కల్పించడంతో పాటు నామినేటెడ్ పోస్టులు కేటాయించి రాజకీయ స్థిరత్వాన్ని కల్పించాలన్నారు.అనంతరం నూతన తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దుబ్బాక కిషన్ రావు,ప్రధాన కార్యదర్శి కృష్ణ చారి, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు దేవరకొండ పుల్లయ్య చారి, కూకట్పల్లి ఇన్చార్జిగా శైలజ లను నియమిస్తూ ధ్రువీకరణ పత్రాలు అందజేసి సత్కరించారు. కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు అంబరిట భార్గవి,ప్రధాన కార్యదర్శి కే శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

## కంటోన్మెంట్ బోర్డు విలీనం అంశంపై రేణుకా చౌదరితో భేటీ అయిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్

**హైదరాబాద్ పెన్ పవర్:** మంగళవారం కేంద్ర మాజీ మంత్రి , రాజ్యసభ సభ్యురాలు గారపాటి రేణుకా చౌదరి ని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ బంజారా హిల్స్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసారు. కేంద్ర ప్రభుత్వం కంటోన్మెంట్ బోర్డుకు 6 ఏళ్ళ నుంచి ఎన్నికలు నిర్వహించకుండా నామినేటెడ్ వ్యవస్థతో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడాన్ని నిరసిస్తూ,జీహెచ్ఎంసి అభివృద్ధితో పోల్చుకుంటే 30 ఏళ్ళు వెనుకబడ్డ కంటోన్మెంట్ ప్రాంత అభివృద్ధి కోసం నామినేటెడ్ వ్యవస్థను రద్దుచేసి బోర్డును వెంటనే రాష్ట్ర ప్రభుత్వ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం చేయాలని డిమాండ్ చేస్తూ తాను చేసిన రిలే నిరహార దీక్షకు వచ్చిన స్పందనను తెలియజేసి బోర్డు విలీనానికి తమవంతు ప్రయత్నం చేయాలని రిప్రజెంటేషన్ అందజేశారు.

కంటోన్మెంట్ ప్రాంత అభివృద్ధి కోసం ఎమ్మెల్యే శ్రీగణేష్ చేస్తున్న పోరాటానికి రేణుకా చౌదరి తన వంతు మద్దతు ఉంటుందని తెలిపి ప్రత్యేకంగా అభినందించారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం బోర్డును రాష్ట్ర ప్రభుత్వ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం చేయాల్సిన ఆవశ్యకత గురించి రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ని ప్రత్యేకంగా కలిసి మాట్లాడుతానని చెప్పారు.

## వికారాబాద్ పట్టణంలో ప్రజాస్వామ్యంపై దాడి జరుగుతోంది

**హైదరాబాద్ పెన్ పవర్:** వికారాబాద్ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ప్రజాస్వామ్య విలువలను కూని చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే మెతుకు అనంద్ ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా స్పీకర్ కౌన్సిలర్ అభ్యర్థులను బలవంతంగా పోటీ నుంచి తప్పుకునేలా ఒత్తిడి తెస్తున్నారని ఆరోపించారు. ప్రజల ఓటు హక్కును అణిచివేయాలనే ఉద్దేశంతో ఈ చర్యలు జరుగుతున్నాయని పేర్కొన్నారు.

ఇక పోలీసు వ్యవస్థ కూడా స్పీకర్కు వత్తాసు పలుకుతూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని మెతుకు ఆనంద్ విమర్శించారు. అధికార పార్టీ నాయకుల ఆదేశాలతోనే ఈ దౌర్జన్యాలు జరుగుతున్నాయని, ఇది పూర్తిగా ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు.

అయితే ఎంత ఒత్తిడులు, బెదిరింపులు వచ్చినా తమ పార్టీ వెనకడుగు వేయదని స్పష్టం చేశారు. ప్రజల ఆశీర్వాదంతో ఈసారి వికారాబాద్ పట్టణంలో గులాబీ జెండా ఎగరవేయడం ఖాయం అని ధీమాగా ప్రకటించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడటమే తమ లక్ష్యమని, చివరి వరకు పోరాడతామని మెతుకు ఆనంద్ తెలిపారు.

## మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలకు దూకుడు పెంచిన బీజేపీ

**బుధవారం తెలంగాణ కి బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్**

**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ లో జరగనున్న మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలకు బీజేపీ దూకుడు పెంచింది. పార్టీ అగ్ర నేతలు పార్టీ ప్రచారానికి వస్తున్నారు. బుధవారం బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ వస్తున్నారు. ఈ నెల 7 న మహారాష్ట్ర సీఎం ఫడ్నవీస్, 8 న కేంద్ర హోం మంత్రి అమిత్ తెలంగాణ పర్యటన ఖరారయింది. నితిన్ నబిన్ బుధవారం మహబూబ్నగర్ లో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. మధ్యాహ్నం 1 గంటకు శంషాబాద్ విమానాశ్రయంకు చేరుకుంటారు. మధ్యాహ్నం 1:30 గంటలకు శంషాబాద్ నుండి మహబూబ్ నగర్ కు చేరుకుంటారు.తిరిటి సాయంత్రం సాయంత్రం 5:45 గంటలకు శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నుండి ఢిల్లీ కి వెళ్లనున్నారు.

# అంగరంగవైభవంగా..! మల్లన్న జాతర ఉత్సవాలు..!

- భౌరంపేట్‌లో వెల్లి విరిసిన ఆధ్యాత్మిక వైభవం..
- మొదటి రోజు సోమవారం భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించిన మహిళలు..
- రెండవ రోజు స్థానిక ఎమ్మెల్యే కె.పి. వివేకానంద మల్లన్నకు ప్రత్యేక పూజలు..



బీఆర్ఎస్ నేత మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి..



కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కే.పీ.వివేకానంద..

- రెండవ రోజు మంగళవారం వివిధ రాజకీయ పార్టీల నేతల తాకిడి..
- ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు, జాతరకు విచ్చేసిన కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే..
- మల్లన్న స్వామివారికి, ఎల్లమ్మ తల్లికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు..
- ఎమ్మెల్యే వెంట మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పలువురు బీఆర్ఎస్ నేతలు.





బౌరంపేట్‌లో మొదటి రోజు జతరలో స్వామివారికి నైవేద్యంగా బోనాలు..

- ఆచార సాంప్రదాయ పద్దతిలో రోలు వాయిద్యం, డప్పు చప్పుళ్ళు పోతరాజుల విన్యాసాలు..
- గ్రామపెద్దల సమక్షంలో మల్లన ఎల్లమ్మ దర్శనార్థం తరలివెళ్ళిన బౌరంపేట్ వాసులు..
- అశేష భక్తజన సందోహతో కిటకిటలాడిన బౌరంపేట్ మల్లన్న ఆలయ ప్రాంగణం..

జాతర సందర్భంగా భౌరంపేట్ గ్రామం మొత్తం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ పరిసర ప్రాంతాలు భక్తులు స్వామివారి నామస్మరణలు, హారతులు, వేద మంత్రోచ్ఛారణలతో మార్మోగాయి.. ఈ కార్యక్రమంలో భౌరంపేట్ పిఏసిఎస్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, భౌరంపేట్ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్వి. సురేందర్ రెడ్డి, పోలీస్ గోవింద్ రెడ్డి, ధర్మారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.. అలాగే ఆలయ కమిటీ అధ్యక్షులు పద్మారెడ్డి, ఉపాధ్యక్షులు నాచారం సురేష్ యాదవ్, చింత మల్లేష్, కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు వేలాది మంది భక్తులు హాజరై జాతరను ఘనంగా నిర్వహించారు.. మొత్తానికి భౌరంపేట్ మల్లన్న జాతర ఆధ్యాత్మికత, సంప్రదాయం, సామాజిక ఐక్యతకు నిలువెత్తు ఉదాహరణగా నిలిచిందని భక్తులు అభిప్రాయపడుతున్నారు..

ముఖ్యఅతిథి ఎమ్మెల్యేకు స్వాగతం పలికిన, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు..



గ్రామీణ సంప్రదాయాలే సామాజిక ఐక్యతకు, ఆధ్యాత్మిక చింతనకు పునాదిగా నిలుస్తుంది.. గ్రామ కట్టుబాట్లకు అనుగుణంగా, రాజకీయ పార్టీలకు అతీతంగా, జాతర ఉత్సవాలు నిర్వహించు కోవడంలో బౌరంపేట్ వాసులు శభాష్ అనిపించుకున్నారు.. ఆలయ కమిటి సభ్యుల ఐక్యత, ఆచార సాంప్రదాయాలకు, గ్రామ కట్టుబాట్లను ఆచరించే గ్రామస్థులు ఒకవైపు.. మరోవైపు రెండు రోజులుగా మల్లన్న జాతరతో బౌరంపేట్ గ్రామంలో ఆధ్యాత్మిక వైభవం నెలకొన్నది.. ప్రత్యేక అతిథిగా హాజరైన బీఆర్ఎస్ఎల్పీ విప్, ఎమ్మెల్యే కే.పీ.వివేకానంద "మల్లన్న స్వామి- ఎల్లమ్మ తల్లికి" పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు..

**దుండిగల్, పెన్ పవర్, ఫిబ్రవరి 3:**

దుండిగల్ గండిమైసమ్మ మండలం బౌరంపేట్‌లో కొలువైన "మల్లన్న జాతర" రెండు రోజులుగా అంగరంగవైభవంగా నిర్వహించారు.. మొదటి రోజు సోమవారం అశేష భక్తజన సందోహంతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది.. సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా, గ్రామస్థులు సాంప్రదాయ పద్ధతిలో మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాలు ఎత్తుకుని "మల్లన్న స్వామికి-ఎల్లమ్మతల్లికి" నైవేద్యంగా సమర్పించారు.. భౌరంపేట్‌లో ఘనంగా కొనసాగుతున్న ఈ మల్లన్న జాతర, రెండవ రోజు జాతరలో ముఖ్య అతిథిగా హాజరైన బీఆర్ఎస్ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద ప్రత్యేక ఆకర్షణగా నిలిచారని ఆలయ కమిటి సభ్యులు,మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు.. ప్రజల శ్రేయస్సు కోసం ఎమ్మెల్యే కే.పీ. వివేకానంద, మల్లన్న స్వామికి ప్రత్యేక పూజలు చేశారు.. "జాతరలు ప్రజలను ఏకతాటిపై నిలిపే శక్తి" ఉందని, ఆధ్యాత్మిక దైవచింతన మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తుందని, ఎమ్మెల్యే వివేకానంద వ్యాఖ్యానించారు.. వేలాది మంది భక్తులతో ఆలయ ప్రాంగణం అహ్లాదకరమైన వాతావరణం నెలకొన్నది..

**జాతరలో వెల్లి విరిసిన గ్రామీణ సంస్కృతి సాంప్రదాయాలు..**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ సర్కిల్ పరిధిలోని భౌరంపేట్ గ్రామంలో నిర్వహిస్తున్న ప్రసిద్ధ మల్లన్న జాతర ఉత్సవాలు రెండవ రోజు ఘనంగా నిర్వహించారు.. బౌరంపేట్‌లో కొనసాగుతున్న ఈ జాతర గ్రామీణ సంస్కృతి, ఆధ్యాత్మిక, ఆచార సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తోంది.. ఈ జాతరలో భాగంగా బీఆర్ఎస్ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద ముఖ్య అతిథిగా పాల్గొని మల్లన్న స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో, మల్లన్న స్వామికి సంప్రదాయ డోలు వాయిద్యాల మధ్య, భక్తులతో కలిసి ఎమ్మెల్యే స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.. నియోజకవర్గం ప్రజలకు స్వామివారి కృప, ఆశీస్సులు ఉంటాయని, ప్రజల శ్రేయస్సు కోసం వేడుకున్నట్టు ఎమ్మెల్యే తెలిపారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ, "గ్రామీణ జాతరలు కేవలం ఆచార సంప్రదాయాలే కాకుండా ప్రజలను ఒకే కుటుంబంలా ఏకం చేసే శక్తివంతమైన ఆధ్యాత్మిక, సామాజిక వేదికలు అంటూ ప్రసంగించారు.. మల్లన్న స్వామి కృపతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాల"ని ఆకాంక్షించారు..



ఎమ్మెల్యేను శాలువాతో సత్కరిస్తున్న బీఆర్ఎస్ నేత మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి..

డోలు వాయిద్యం, డప్పు చప్పుళ్ళతో పోతరాజుల విన్యాసాలతో, బయలు దేరిన బోనాలు..



సాంప్రదాయ పద్ధతిలో మల్లన్న జాతరలో బోనమెత్తిన మహిళలు..



# ఖమ్మం మంత్రి పేరు చెప్పి ప్రజలను మోసం

**ఖమ్మం: పెన్ పవర్:** జిల్లాకు చెందిన ఒక మంత్రి పేరు వాడుకున్నాడు. సీఎం ఆఫీసులో పరిచయాలు ఉన్నాయని నమ్మించి లక్షల రూపాయలు వసూలు చేసిన ఘటన ఖమ్మం లో జరిగింది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో నివసిస్తూ తనకు సీఎం ఆఫీసులో పరిచయాలు ఉన్నాయని, ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల సంతకాలు ఫోర్జరీ చేసి కాకినాడ ప్రాంతానికి చెందిన కె.రామకృష్ణ అనే వ్యక్తి నకిలీ పోస్టింగ్ ఆర్డర్లు సృష్టించాడు. నామినేటెడ్ పదవులు, బదిలీల పేరిట, పలువురు నాయకులు, పోలీసుల నుండి లక్షల రూపాయలు వసూలు చేసాడు. బాధితులు మోసపోయామని గ్రహించి పోలీసులకు ఫిర్యాదు చేసారు.

# మేయర్ పదవి కోసం రూ. 8 కోట్ల చెల్లింపులు

**నిజామాబాద్, ఫిబ్రవరి 3, పెన్ పవర్:** తెలంగాణ రాష్ట్రంలో మున్సిపాలిటీలకు, నగర పాలకాలకు ఎన్నికల సంఘం ఎన్నికలు నిర్వహించబోతోంది. ఇప్పటికే నామినేషన్ల స్వీకరణ మొదలైంది. ఆశావాహులు పోటీపడి నామినేషన్లు దాఖలు చేస్తున్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉంది కాబట్టి.. ఆ పార్టీ నుంచి పోటీ చేయడానికి చాలామంది ముందుకు వస్తున్నారు. ఒక్కో కౌన్సిలర్ స్థానానికి ఇద్దరు లేదా ముగ్గురు కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీలో ఉన్నారు.అభ్యర్థుల నుంచి విపరీతమైన పోటీ ఉండడంతో కాంగ్రెస్ పార్టీ పెద్దలు ఎవరికి టికెట్లు కేటాయించాలో తెలియక సతమతమవుతున్నారు. చైర్మన్లను ఇప్పటికే ప్రకటించకూడదని.. అన్ని స్థానాలలో కాంగ్రెస్ అభ్యర్థులు గెలవాలని.. ఆ తర్వాతే సమీకరణాల ఆధారంగా చైర్మన్ పదవులు కేటాయించాలని రేవంత్ రెడ్డి ఇప్పటికే స్పష్టం చేశారు. పలు ప్రాంతాలకు ఎన్నికల పర్యవేక్షకులుగా మంత్రులను ముఖ్యమంత్రిని నియమించారు. వారంతా కూడా ఆయా ప్రాంతాలలో సమాలోచనలు.. సమావేశాలు నిర్వహిస్తున్నారు.ఒకవైపు ఎన్నికల ప్రక్రియ జరుగుతుండగానే.. మరోవైపు మున్సిపాలిటీలకు.. కార్పొరేషన్లకు భారీగా ఆదాయం వస్తోంది. ఎన్నికల్లో పోటీ చేసేవారు కచ్చితంగా ఆయా మున్సిపాలిటీలకు.. కార్పొరేషన్లకు ఆస్తి పన్ను బకాయిలు చెల్లించాల్సి ఉంటుంది. ఇలా అభ్యర్థులు పన్నులు చెల్లిస్తున్న నేపథ్యంలో మునిసిపాలిటీలకు.. కార్పొరేషన్లకు దండిగా ఆదాయం వస్తోంది. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ తెలంగాణ రాష్ట్రంలో నిజామాబాద్ కార్పొరేషన్ కు ఏకంగా ఒక అభ్యర్థి 8 కోట్ల 16 లక్షలను చెల్లించింది. ఆమె ఇలా చెల్లించడం ఒకరకంగా సంచలనం కలిగించింది. నిజామాబాద్ నగర కార్పొరేషన్ పోటీలో ఉన్న శమంత నరేందర్ రెడ్డి ఏకంగా 8,16,65,000 కోట్ల ఆస్తి పన్ను బకాయి చెల్లించింది. శమంత కుటుంబానికి ఓ హోటల్ ఉంది. 2009 నుంచి ఈ హోటల్ ఆస్తిపన్ను చెల్లించలేదు. దీనిపై నిజామాబాద్ నగర్ కార్పొరేషన్ అధికారులు హైకోర్టు దాకా వెళ్లారు. శమంత కుటుంబ సభ్యులు కూడా హైకోర్టుకు వెళ్లారు. ఇరుపక్షాల మధ్య దాదాపు 17 సంవత్సరాల పాటు కోర్టులో వాదనలు జరిగాయి. చివరికి హైకోర్టు ఆస్తి పన్ను చెల్లించాలని తీర్పు ఇవ్వడంతో.. శమంత అన్ని కోట్లు కట్టేసింది. ఈమె అధికార కాంగ్రెస్ పార్టీ తరపున పోటీలో ఉంది. ఒకవేళ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధిస్తే మేయర్ అవ్వాలని ఈమె భావిస్తున్నారు. దానికంటే ముందుగానే 8 కోట్లకు మించిన ఆస్తి పన్ను నిజామాబాద్ కార్పొరేషన్ కు చెల్లించారు.

# మెదక్ లో గులాబీ ఆపరేషన్ ఆకర్ష్..

**మెదక్, ఫిబ్రవరి 3 పెన్ పవర్:** మున్సిపల్ ఎన్నికల వేళ బీఆర్ఎస్లో చేరికల జోష్ కనిపిస్తున్నది. హస్తం పార్టీ నాయకులు బీఆర్ఎస్ వైపు చూస్తున్నారు. మళ్లీ అభివృద్ధి జరగాలన్నా.. సంక్షేమ పథకాలు అమ లు కావాలన్నా కేసీఆర్ రావాలన్న అభిప్రా యం వ్యక్తం చేస్తున్నారు. అందుకు తమ మద్దతు అవసరమని భావిస్తూ.. గులాబీ పార్టీలోకి వస్తున్నారు. మెదక్ జిల్లాలోని మె దక్, నర్సాపూర్, రామాయంపేట, తూప్రాన్ మున్సిపాలిటీ ల నుంచి కాంగ్రెస్ పార్టీ నేత లు, ముఖ్య నాయకులు పెద్ద సంఖ్యలో చేరుతున్నారమున్సిపల్ ఎన్నికలే లక్ష్యంగా బీఆర్ఎస్ ఎన్నికలపై సీరియస్గా దృష్టి సా రించింది. ఇప్పటికే మెదక్ జిల్లా వ్యాప్తంగా వ్యూహాత్మకంగా ప్రణాళికలు రచిస్తోంది. మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు నేతృత్వంలో వరుసగా సన్నాహక సమావేశాలు నిర్వహిస్తున్నారు. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ ఈ ఎన్నికలను అత్యంత ప్రతిష్ఠాత్మ కంగా తీసుకుంది. గెలుపే లక్ష్యంగా బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే ప ద్మా దేవేందర్ రెడ్డి, మున్సిపల్ ఎన్నికల ఇం చార్జి, మాజీ ఎశ్రీఎ ఫారూక్ హుస్సేన్ వరుస సమీక్షలతో కేడర్లో జోష్ నింపుతున్నారు. ఈ క్రమంలోనే పట్టణ ప్రాంతాల్లో తన పట్టును నిరూపించుకోవడానికి బీఆర్ఎస్ శతవిధాలా ప్రయత్నిస్తోంది. మున్సిపల్ ఎన్నికల వేళ బీఆర్ఎస్ దూ కుడు ప్రదర్శిస్తోంది. మెదక్ జిల్లాలో నాలు గు మున్సిపాలిటీల్లో అత్యధిక స్థానాలను కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నిక ల్లో తమ మద్దతుదారులు మంచి ఫలితాలు సాధించారని, అదే ఊపును మున్సిపల్ ఎన్నికల్లోనూ కొనసాగిస్తామని బీఆర్ఎస్ నేతలు ధీమా వ్యక్తం చేశారు. పట్టణ ఓటర్లు ఎప్పుడూ అభివృద్ధిని కోరుకుంటారని తమవైపే ఉంటారని బీఆర్ఎస్ నేతలు చెబుతు న్నారు. కేసీఆర్ హయాంలోనే అభివృద్ధి జరిగిందనే విషయాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని భావిస్తున్నారు.మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ ప్రధానంగా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫ ల్యాలను ఎండగట్టాలని నిర్ణయించుకుంది. గత రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో పట్టణాల్లో ఒక్క రూపాయి కూడా అభివృద్ధి పనులకు ఖర్చు చేయలేదని బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. రేవంత్రెడ్డి ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న అసంతృప్తిని తమకు అనుకూలంగా మార్చుకోవాలని భావిస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన మిషన్ భగీరథ, పలు పథకాల నిర్వహణను కాంగ్రెస్ గాలికొదిలేసిందని విమర్శిస్తున్నారు.

# ఖమ్మంలో మోడల్ మార్కెట్..

**ఖమ్మం, ఫిబ్రవరి 3, పెన్ పవర్:** ఖమ్మం జిల్లా రైతులకు త్వరలో శుభవార్త అందనుంది. కొత్త మోడల్ మార్కెట్ అందుబాటులోకి రానుంది. గత నెల ఫిబ్రవరి నుంచి నిర్మాణం చేపడుతుండగా.. ఈ నెలలోనే పూర్తి చేసి రైతులకు అందుబాటులోకితెస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరావు తెలిపారు. మొత్తం 7 షెడ్లు నిర్మిస్తుండగా.. 5 షెడ్ల నిర్మాణం పూర్తయింది. ఈ నెలాఖరు నాటికి మిగిలిన రెండు షెడ్ల నిర్మాణాలు కూడా పూర్తి చేసి ప్రారంభించనున్నట్లు మంత్రితుమ్మల తెలిపారు.ఖమ్మంలో కొత్త మార్కెట్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. పాత మార్కెట్ స్థానంలోనే షెడ్లను కూల్చివేసి.. రూ. 155.45 కోట్లతో 15 ఎకరాల స్థలంలో ఆధునిక వసతులతో కొత్తగామార్కెట్ ను నిర్మిస్తున్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సొంత నియోజకవర్గం కావడంతో.. రాష్ట్రంలోనే మోడల్ మార్కెట్ గా దీన్ని తీర్చిదిద్దాలని ఆయన ప్లాన్ చేశారు. గత సంవత్సరం ఫిబ్రవరినెలలో నిర్మాణ పనులు ప్రారంభం కాగా.. మొత్తం ఏడు షెడ్లను నిర్మిస్తున్నారు.అయితే ఇప్పటికే 5 షెడ్ల నిర్మాణాలు పూర్తి చేయగా.. మిగతా రెండు షెడ్ల నిర్మాణం కూడా శరవేగంగా సాగుతోంది. రైతు పండుగగా భావించేసంక్రాంతి నాటికి కొత్త వ్యవసాయ మార్కెట్ ను పూర్తి స్థాయిలో రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులు ప్లాన్ చేసినా కొన్ని కారణాల వల్ల కుదరలేదు. ఈ మార్కెట్ పనులను వ్యవసాయ శాఖ మంత్రితుమ్మల నాగేశ్వరరావు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. ఈ నెలలో మార్కెట్ను ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు.మిర్చి మార్కెట్ అంటే తెలంగాణలో మొదట గుర్తుకు వచ్చేది ఖమ్మం

జిల్లా. ఇక్కడ ధరలు తెలంగాణలో ఎక్కడా లేని విధంగా ఉంటాయి. అంతే కాదు.. మిర్చి పంటను అమ్ముకోవడానికి కూడా రైతులు భారీగా వస్తుంటారు. ఆ మార్కెట్కు ఘనమైన చరిత్ర ఉంది. 1937వ సంవత్సరంలోదీనిని ప్రారంభించగా.. ఆ సమయంలో అన్ని రకాల పంటల ఉత్పత్తుల కొనుగోళ్లు, అమ్మకాలు ఇక్కడ ఉండేవి. తర్వాత 1967లో ఈ స్థలంలోనే మిర్చి మార్కెట్ను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. అయితే 2017సంవత్సరంలో ఇక్కడకు సామర్థ్యానికి మించి మిర్చి బస్తాలు రావడంతో.. మార్కెట్లో కాస్త గందరగోళం ఏర్పడింది. పోటెత్తిన మిర్చి కొనుగోళ్లు సరిగ్గా జరగకపోవడంతో కొంత మంది రైతులు మార్కెట్ను ధ్వంసం చేశారు. ఈఘటనను దృష్టిలో ఉంచుకొని మంత్రి తుమ్మల మార్కెట్ను విస్తరించాలని నిర్ణయం తీసుకున్నారు. మార్కెట్కు తమ ఉత్పత్తులను అమ్మకానికి వచ్చిన రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరిష్కారం చూపాలనిమంత్రి భావించారు. దీనిలో భాగంగానే ఇంజనీరింగ్ నిపుణులతో చర్చించి.. మోడల్ మార్కెట్ ప్లాన్ చేశారు. ఒకప్పుడు 80 వేల బస్తాల వరకు సామర్థ్యం ఉండగా.. దానిని రెండు లక్షల బస్తాల వరకు విస్తరిస్తూ నూతనమార్కెట్ నిర్మాణం చేస్తున్నారు. ఈ మార్కెట్లో రైతులు విశ్రాంతి తీసుకోవడానికి ఆధునిక గదులు, మూడు టాయిలెట్ బ్లాక్స్, నాలుగు ఆర్వో వాటర్ ప్లాంట్స్ నిర్మాణం చేస్తున్నారు. అంతే కాకుండా.. రైతులు టిఫిన్స్, భోజనం చేసేందుకు క్యాంటీన్ సౌకర్యంకూడా అందుబాటులో ఉండేలా నిర్మిస్తున్నారు. ప్రస్తుత మార్కెట్ షెడ్ ఏరియా 1.20 లక్షల స్క్వేర్ ఫీట్లు ఉంటే.. దాన్ని 3.50 లక్షల స్క్వేర్ ఫీట్లకు పెంచనున్నారు. మొత్తం ఏడు షెడ్లు నిర్మిస్తుండగా.. ఒక్కో షెడ్ 121

మీటర్ల పొడవు, 27 మీటర్ల వెడల్పు ఉంటుంది. ఈ స్థలంలోనే అవసరమైతే తమ ఉత్పత్తులను కోల్డ్ స్టోరేజీలో నిల్వ చేసుకునేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు స్పాట్ డెడ్

**సంగారెడ్డి: పెన్ పవర్:** జహీరాబాద్-బీదర్ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం ప్రమాదం చోటుచేసుకుంది. న్యాల్కల్ మండల పరిధిలోని గణేష్ పూర్ వద్ద మినీ ట్రక్కు ఆటోను బలంగా ఢీకొనడంతో ఇద్దరు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు.



గంగ్వార్ నుంచి బీదర్ వైపు వెళ్తున్న ఆటోను ఎదురుగా వచ్చిన ట్రక్కు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వడ్డీ గ్రామానికి చెందిన అంగన్వాడీ టీచర్ కమల(40)తో పాటు ఝరాసంగం మండలం భోజ్యానాయక్ తండకు చెందిన అంబ్యానాయక్ (55) అక్కడికక్కడే మృతి చెందారు. ఆటోలో ఉన్న మరో ఐదుగురు గాయపడ్డారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం బీదర్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించారు. క్షతగాత్రుల్లో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ప్రమాదంతో జహీరాబాద్ బీదర్ రోడ్డుపై వాహన రాకపోకలు స్తంభించాయి. పోలీసులు చేరుకుని ఢీకొట్టిన వాహనాలను పక్కకు తప్పించి రాకపోకలు పునర్ధరించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం జహీరాబాద్ ఆస్పత్రికి తరలించారు.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పొ. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# గులాబీకే ఆత్మగౌరవం పేటెంట్ రైట్స్..

**హైదరాబాద్, ఫిబ్రవరి 3, పెన్ పవర్:**
బీఆర్ఎస్ పార్టీ చరిత్ర చూస్తే ఎప్పుడు కష్టాలు, సమస్యలు చుట్టుముట్టినా .. ఆపార్టీ నమ్ముకునేది తెలంగాణ సెంటిమెంట్. ఉద్యమ పార్టీగా మొదలై , ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు తర్వాత.. పదేళ్లపాటు పగ్గాలు చేపట్టింది.అప్పుడు ఎక్కడ చూసినా గులాబీ జెండాలే కనిపించేవి. పోలీసుల నుంచి అన్ని వ్యవస్థలు .. అప్పటి ప్రభుత్వం చెప్పినట్లు స్పందించేవి. అయితే ఇప్పుడు ప్రభుత్వం మారింది. వ్యవస్థలు కూడా.. ఇప్పటి ప్రభుత్వానికి అనుగుణంగా నడుస్తున్నాయి. దీంతో బీఆర్ఎస్ .. ఇరిటేట్ అవుతున్నట్లు కనిపిస్తోంది..ఫోన్ ట్యాపింగ్ కేసులో వ్యవహారం కాస్తా ఇప్పుడు కేసీఆర్ వరకూ వెళ్లింది. ఈ కేసులో ఆరోపణలపై సిట్ బృందం.. గులాబీ అధినేత కేసీఆర్ ను విచారించింది. ఇది బీఆర్ఎస్ శ్రేణులకు ఆగ్రహం తెప్పించింది. చావు నోట్లో తలపెట్టి, ప్రత్యేక రాష్ట్రం తెచ్చిన కేసీఆర్ ను.. సిట్ విచారణకు రమ్మంటారా అని ఆపార్టీ సీనియర్ నేతలు సైతంఆక్షేపించారు. అంతేకాదుడ ఇది కక్ష పూరితమంటూ ఆగ్రహించారు కూడా.అయితే చట్టం ముందు అందరూ సమానమే. గతంలో సీఎంలుగా ఉన్న సమయంలో హేమాహేమీలు జయలలిత, లాలు ప్రసాద్ యాదవ్, శిబు సొరెన్ సహా పలువురు దర్యాప్తు సంస్థల ముందు విచారణకు హాజరయ్యారు. కొందరు సీఎంలుగా ఉన్న సమయంలో అరెస్టయ్యారు కూడా. అది భారత చట్టం, రాజ్యాంగం ప్రకారం జరిగింది . అలాంటప్పుడు కేసీఆర్ కు మాత్రం ఎందుకు మినహాయింపు ఉంటుంది. ఆ విషయం బీఆర్ఎస్ నేతలకు




తెలిసినా.. తెలియనట్లు వ్యవహరిస్తున్నారని చెప్పక తప్పదు.ఇక కేసీఆర్ ను టచ్ చేస్తే.. తెలంగాణ ఆత్మగౌరవాన్ని టచ్ చేసినట్లు అని మరికొందరు బీఆర్ఎస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే.. ప్రత్యేక రాష్ట్రం వచ్చింది. పదేళ్లు గడిచాయి. ఇంకా ఆత్మగౌరవమంటూ.. ట్యాపింగ్ కేసు విచారణ సందర్భంగా బీఆర్ఎస్ నేతలు మాట్లాడడంపై .. తెలంగాణ ఉద్యమ కారుల నుంచి అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. తప్పు చేయకుంటే.. విచారణకు సహకరించి, శుద్ధపూసలా బయట పడాలని వారు చెబుతున్నారు. అంతేకానీ.. తమనేతను విచారణ చేయకూడదన్నట్లు వ్యవహరించొద్దన్నది వారు సూచనగా ఉంది.

# ఎన్నికల కోసం కూతురు బలి

**నిజామాబాద్, ఫిబ్రవరి 3, పెన్ పవర్:**
అధికారంపై వ్యామోహం మనిషిలోని మానవత్వాన్ని చంపేయ డమే కాదు, కన్న కూతురినే బలి తీసుకునేలా ప్రేరేపించిన కిరాతక ఘటన నిజామాబాద్ జిల్లాలో వెలుగుచూసింది. కేవలం సర్పంచ్ పదవికి అనర్హుడుకాకూడదనే స్వార్థంతో, ఒక తండ్రి పక్కా స్కెచ్తో తన కూతురిని ప్రాణాలతో కాలువలోకి తోసి హత్య చేసిన వైనం సమాజాన్ని నివ్వెరపరుస్తోంది. మహారాష్ట్రకు చెందిన పాండురంగ అనే వ్యక్తికి రాజకీయాల్లో ఎదగాలనేబలమైన కోరిక ఉంది. గ్రామంలో సర్పంచ్గా పోటీ చేయలని అనుకుంటున్నాడు. అయితే, అక్కడి ముగ్గురు పిల్లల నిబంధన అతనికి అడ్డుగా మారింది. ఈ అడ్డంకిని తొలగించుకోవడానికి అతను ఎంచుకున్న మార్గంఅత్యంత హేయమైనది. తన ముగ్గురు సంతానంలో ఒకరు తగ్గిపోతే తాను ఎన్నికల్లో పోటీ చేయవచ్చనే ఉద్దేశంతో, ప్రస్తుత సర్పంచ్ గణేష్తో కలిసి క్రిమినల్ కుట్ర పన్నాడు. పక్కా వ్యూహం ప్రకారం, తన పెద్ద కూతురుప్రాచీని నిజామాబాద్ జిల్లా ఎడపల్లి సమీపంలోని నిజాం సాగర్ కెనాల్ వద్దకు తీసుకువచ్చాడుసాక్ష్యాలు దొరక్కుండా ఉండేందుకు నిర్మానుష్య ప్రాంతాన్ని ఎంచుకున్న పాండురంగ, పన్నెండేళ్ల ఆ బాలిక తననుకాపాడమని ప్రాధేయపడుతున్నా కనికరం లేకుండా ప్రవహిస్తున్న కెనాల్లోకి తోసేశాడు. బతికి ఉండగానే నీటిలోకి నెట్టడంతో, ఆ చిన్నారి ఊపిరి ఆడక జలసమాధి అయింది. ప్రాథమికంగా ఇది ప్రమాదవశాత్తు జరిగినమరణంగా చిత్రీకరించే ప్రయత్నం జరిగినప్పటికీ, పోలీసుల నిశిత దర్యాప్తులో అసలు మోటివ్ బయటపడింది. కెనాల్లో లభ్యమైన గుర్తుతెలియని మృతదేహం కేసును ఛేదించేందుకు పోలీసులు సాంకేతిక పరిజ్ఞానాన్నివినియోగిచారు. ఘటనా స్థలంలో నిందితుల మొబైల్ సిగ్నల్స్, సరిహద్దు ప్రాంతాల్లోని సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా పోలీసులు నిందితులను గుర్తించారు. లోతైన విచారణలో పాండురంగ తన నేరాన్ని అంగీకరించాడు.కేవలం రాజకీయ పదవి కోసం కన్న కూతురిని అంతం చేయడమనే ఈ క్రూరమైన చర్య పోలీసులను సైతం విస్మయానికి గురిచేసింది. ఈ కేసులో ప్రధాన నిందితుడు పాండురంగతో పాటు, హత్యకు ప్రేరేపించి సహకరించిన కేరూరు సర్పంచ్ గణేష్ను పోలీసులు అరెస్ట్ చేశారు. వీరిపై ఐపీసీలోని హత్య, కుట్ర సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. అధికారం కోసం పన్నెండేళ్ల బాలిక ప్రాణాలను బలితీసుకున్న ఈ ఘటన రెండు రాష్ట్రాల్లోనూ తీవ్ర చర్చనీయాంశమైంది. స్వార్థం కోసం కన్నపేగును తెంచుకున్న ఈ తండ్రికి కఠిన శిక్ష పడాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.జామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం ఏఆర్పీ క్యాంప్ నిజాం సాగర్ శివారులోనీ డి 46/8 కెనాల్లో దొరికిన బాలిక హత్య కేసును పోలీసులు ఛేదించారు. ఆ బాలిక మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా ముక్కెడ్ తాలూకా కేరూర్ గ్రామానికి చెందిన పాండు రంగ అనే వ్యక్తి కుమార్తె అనిగుర్తించారు. మహారాష్ట్రలో రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేయాలంటే ఇద్దరు పిల్లల కంటే ఎక్కువ ఉండొద్దు అనే నిబంధన ఉండటంతో ఎలాగైనా ఎన్నికల్లో నిలబడాలని నిర్ణయించుకున్న పాండు రంగ..

ఊహించని నిర్ణయం తీసుకున్నాడు.సర్పంచ్ పోటీకి అనర్హుడిగా మారానని తన మిత్రుడు ప్రస్తుత కేరూర్ గ్రామ సర్పంచ్తో చెప్పడంతో అతడు ఈ సలహా ఇచ్చాడు. తన ఫ్రెండ్ సలహాతోనే తన పెద్ద కుమార్తెను హత్యచేసినట్లు పోలీసుల విచారణలో హంతకుడు పాండురంగ వెల్లడించాడు. దీంతో హత్య చేసిన పాండు రంగ, సలహా ఇచ్చిన గ్రామ సర్పంచ్ గణేష్ షిండేను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండుకు తరలించారు.ఎన్నికల్లోసర్పంచ్గా పోటీ చేయాలని.. తన పెద్ద కుమార్తె ప్రాచీని.. ఎడపల్లికి తీసుకొచ్చి ప్రాణాలతో ఉండగానే కెనాల్లోకి తోసి హత్య చేసినట్లు ఆమె తండ్రి పాండు రంగ పోలీసుల విచారణలో ఒప్పుకున్నాడు. ఇక నీటి ప్రవాహంలో కొట్టుకుపోయిన ఆ బాలిక.. ఊపిరి ఆడక మృతి చెందింది.

# ఒంటరితనమే విజయ రెడ్డి విషాదానికి కారణమా?

**హైదరాబాద్, ఫిబ్రవరి 3, పెన్ పవర్:**
హైదరాబాద్ చర్లపల్లిలో సాఫ్ట్ వేర్ ఇంజినీర్ విజయ రెడ్డి తన ఇద్దరు పిల్లలతో కలిసి ఆత్మహత్య చేసుకున్న ఘటన సమాజాన్ని ఉలిక్కిపడేలా చేసింది. అన్నీ ఉన్నా అనురాగం పంచే వారు దగ్గర లేరన్న ఆవేదన, ఒంటరితనం ఒక నిండు ప్రాణాన్ని, ఇద్దరు చిన్నారుల భవిష్యత్తును చిదిమేసింది.సాధారణంగా ఆత్మహత్యల వెనుక ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ కలహాలు లేదా తీవ్ర అనారోగ్యం వంటి కారణాలు కనిపిస్తాయి. కానీ, చర్లపల్లిలో సాఫ్ట్వేర్ ఇంజినీర్ విజయ రెడ్డి (40) తన ఇద్దరు పిల్లలతో కలిసి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్న ఘటన వీటన్నింటికీ భిన్నంగా కనిపిస్తోంది. విజయ రెడ్డి విద్యావంతురాలు, సమాజంలో మంచి గౌరవం ఉన్న వృత్తిలో ఉన్నారు. భర్త దుబాయ్లో సాఫ్ట్వేర్ ఇంజినీర్గా స్థిరపడ్డారు. ఆర్థికంగా ఎటువంటి లోటు లేదు. కానీ, ఆమె తీసుకున్న ఈ కఠిన నిర్ణయం ఇప్పుడు అనేక సామాజిక, మానసిక ప్రశ్నలను లేవనెత్తుతోంది.ప్రాథమిక దర్యాప్తు ప్రకారం, విజయ రెడ్డి ఆత్మహత్యకు ప్రధాన కారణం తీవ్రమైన ఒంటరితనం . భర్త విదేశాల్లో ఉండటం, పిల్లలు హాస్టల్లో ఉండి చదువుకోవడం వల్ల ఆమె ఇంట్లో ఒంటరిగా గడపాల్సి వచ్చేది. తల్లి ఉన్నా ఆవిడ వయసు మీద పడడంతో ఒంటరిననే భావన ఉండిపోయింది. గోడల మధ్య మౌనం, పలకరించే మనుషులు లేకపోవడం ఆమెను డిప్రెషన్లోకి నెట్టి ఉండొచ్చని నిపుణులు భావిస్తున్నారు. “అన్నీ ఉన్నా.. ఎవరూ లేరు” అనే భావన మనిషిని మానసికంగా కృంగదీస్తుంది. అది చివరకు ప్రాణాలు తీసుకునేంత తీవ్రమైన నిర్ణయానికి దారితీసింది.ఈ కేసులో అందరినీ కలిచివేస్తున్న అంశం.. ఇంటర్మీడియట్ చదువుతున్న ఇద్దరు పిల్లల మరణం. యుక్తవయసులో ఉన్న పిల్లలు తల్లి నిర్ణయాన్ని ఎందుకు అడ్డుకోలేకపోయారు? తల్లిపై ఉన్న అమితమైన ప్రేమా? లేక తల్లి మానసిక స్థితిని చూసి వారు కూడా భయపడ్డారా?
హాస్టల్ నుండి వచ్చిన పిల్లలు తల్లి వేదనను గుర్తించలేకపోయారా? లేక తల్లి తన బాధను వారి ముందు కూడా దాచిపెట్టిందా?సాధారణంగా తల్లులు తమ పిల్లల భవిష్యత్తు కోసం ఎన్ని కష్టాలనైనా ఓర్చుకుంటారు. కానీ,ఇక్కడ తల్లి తనతో పాటు పిల్లలను కూడా తీసుకెళ్లాలని నిర్ణయించుకోవడం వెనుక “నేను లేకపోతే నా పిల్లలు అనాథలవుతారు, వారిని ఎవరు చూసుకుంటారు?” అనే అభద్రతా భావం ఉండి ఉండవచ్చు.ఈ ఘటననేటి హై-ప్రొఫైల్ ఉద్యోగస్తుల జీవితాల్లోని చీకటి కోణాన్ని ఆవిష్కరిస్తోంది. టెక్నాలజీ పెరిగినా మనుషుల మధ్య నేరుగా మాట్లాడే సమయం తగ్గిపోయింది. వీడియో కాల్స్, మెసేజ్లు గుండె లోతుల్లోని బాధనుతుడిచివేయలేవు. ఉమ్మడి కుటుంబాలు లేకపోవడం వల్ల కష్టసుఖాలను పంచుకునే పెద్దలు ఇంట్లో ఉండటం లేదు. కెరీర్ రేసులో పడి మానసిక ఆరోగ్యాన్ని విస్మరించడం ప్రాణాంతకంగా మారుతోంది.దర్యాప్తు పూర్తిఅయితే తప్ప ఈ మరణం వెనుక ఉన్న అసలైన చిక్కుముడులు విడిపోవు. అయితే, విజయ రెడ్డి మరణం సమాజానికి ఒక పెద్ద పాఠం. పక్క ఇంట్లో ఏం జరుగుతుందో తెలియని నగర జీవనంలో, మనుషుల మధ్యఆత్మీయతలు పలచబడుతున్నాయి. ఒక వ్యక్తికి ఆర్థిక స్థిరత్వం కంటే కూడా ‘ఎవరైనా నాకు తోడున్నారు’ అనే భరోసా ముఖ్యం. “ఆత్మహత్య అనేది సమస్యకు పరిష్కారం కాదు, అది మరో వంద సమస్యలకుఆరంభం.”విజయ రెడ్డి తీసుకున్న నిర్ణయం ఆమె కుటుంబంలో తీరని శోకాన్ని మిగిల్చింది. తోటి మనుషుల బాధను గుర్తించడం, ఒంటరిగా ఉన్న వారికి అండగా నిలబడటం మనందరి బాధ్యత.

# బంగారం భద్రతా సాధనమా?

**హైదరాబాద్ పెన్ పవర్:** భారతీయ సామాజిక ఆర్థిక వ్యవస్థలో బంగారం అనేది కేవలం విలువైన లోహం మాత్రమే కాదు, అది ఒక సాంస్కృతిక మూలధనం, సామాజిక ప్రతిష్ఠా సూచిక, ఆర్థిక భద్రతా సాధనంగా బలంగా స్థిరపడిపోయింది. ముఖ్యంగా వివాహాలు, పండుగలు, కుటుంబ పరంపరలు వంటి సందర్భాల్లో బంగారం వినియోగం ఒక అనివార్య ఆచారంలా మారింది. అయితే ఇటీవలి కాలంలో బంగారం ధరల్లో చోటుచేసుకుంటున్న అసాధారణ పెరుగుదల, వ్యక్తిగత కుటుంబాల స్థాయిని మించి, సమగ్ర జాతీయ ఆర్థిక వ్యవస్థపై కూడా దీర్ఘకాలిక ప్రతికూల ప్రభావాలను మోపుతోంది. మధ్య తరగతి జీవితంలో బంగారం ధరల పెరుగుదల ఒక రకమైన వినియోగ ఒత్తిడిను సృష్టిస్తోంది. స్థిర ఆదాయం ఉన్నప్పటికీ పెరుగుతున్న ద్రవ్యోల్బణం, ఆరోగ్య వ్యయాలు, విద్యా ఖర్చులు వంటి అంశాల మధ్య బంగారం కొనుగోలు అనేది ఒక ఆర్థిక విరోధాభాసంగా మారింది. బంగారం కొనాలనే సామాజిక అంచనాలు ఒకవైపు, కొనలేని ఆర్థిక వాస్తవాలు మరోవైపు ఉండడం వల్ల మధ్యతరగతి కుటుంబాలు తీవ్రమైన మానసిక, ఆర్థిక ఒత్తిడికి లోనవుతున్నాయి. బంగారం ధరల పెరుగుదల ప్రభావం అత్యంత తీవ్రంగా పడేది ఆడపిల్ల తల్లిదండ్రుల మీదనే. భారతీయ సమాజంలో ఇంకా పూర్తిగా నిర్మూలించబడని కట్న భావజాలం, సామాజిక పోటీ ధోరణి, పరువు ప్రతిష్ఠల పట్ల అతిగా ఆలోచించే మనస్తత్వం కలసి, ఒక ఆడపిల్ల తండ్రిని, తల్లిని ఒక సాంఘిక బాధ్యతా సంక్షోభంలోకి నెట్టేస్తున్నాయి. కుమార్తె వివాహం అనగానే ఆభరణాలు, కట్నం, ఆడంబర ఖర్చులు అనే భావన తల్లిదండ్రుల మనసులో సహజంగానే కలుగుతోంది. ఈ భారం కోసం తల్లిదండ్రులు తమ జీవితకాలపు పొదుపును ఖర్చు చేయడమే కాకుండా, బ్యాంకు రుణాలు, ప్రైవేట్ అప్పులు, బంగారం తాకట్టు వంటి మార్గాలను ఆశ్రయిస్తున్నారు. ఫలితంగా వారు ఒక అప్పుల చక్రంలో చిక్కుకుని, వివాహం పూర్తయిన తర్వాత కూడా సంవత్సరాల తరబడి ఆర్థిక భారాన్ని మోస్తూ జీవించాల్సిన పరిస్థితి ఎదురవుతోంది. ఇది కేవలం ఆర్థిక సమస్య కాదు, ఇది తల్లిదండ్రుల మానసిక ఆరోగ్యంపై కూడా తీవ్రమైన ప్రభావం చూపించే ఒక మానసిక ఒత్తిడి సంక్షోభంగా మారుతోంది. సంపన్న వర్గాల దృష్టిలో మాత్రం బంగారం ఒక హెడ్జింగ్ సాధనంగా పనిచేస్తోంది. ద్రవ్యోల్బణం, మార్కెట్ అస్థిరత, స్టాక్ మార్కెట్ పతనం వంటి పరిస్థితుల్లో బంగారం ఒక భద్రమైన పెట్టుబడిగా మారుతుంది. ధరలు పెరిగే కొద్దీ వారి సంపద విలువ కూడా పెరుగుతూ, ఇది ఒక సంపద విస్తరణ యంత్రాంగంగా పనిచేస్తోంది. దీని వల్ల సామాజిక, ఆర్థిక, అసమానతలు మరింత లోతుగా పెరుగుతున్నాయి. సమగ్ర ఆర్థిక వ్యవస్థ పరంగా చూస్తే, బంగారం ధరల పెరుగుదల దేశానికి తీవ్రమైన దిగుమతి భారాన్ని కలిగిస్తోంది. భారతదేశం ప్రపంచంలో అగ్రస్థానంలో ఉన్న బంగారం దిగుమతి దేశం కావడం వల్ల, ధరలు పెరిగినప్పుడు విదేశీ మారకద్రవ్య నిల్వలపై తీవ్ర ఒత్తిడి ఏర్పడుతుంది. ఇది చెల్లింపుల సమతుల్యత లోటును పెంచి, రూపాయి విలువను బలహీనపరుస్తుంది. రూపాయి బలహీనపడిన కొద్దీ దిగుమతుల ఖర్చు మరింత పెరిగి, ద్రవ్యోల్బణం మరోసారి తీవ్రమవుతుంది. ఇది ఒక ఆర్థిక దుష్చక్రంగా మారుతుంది. ఇంకా ముఖ్యమైన అంశం ఏమిటంటే, బంగారంపై అధిక పెట్టుబడి పెట్టడం వల్ల దేశంలో ఉత్పాదక మూలధనం క్షీణిస్తోంది. పరిశ్రమలు, మౌలిక సదుపాయాలు, స్టార్టప్‌లు, సాంకేతిక రంగాల్లో పెట్టుబడి పెట్టాల్సిన డబ్బు బంగారం రూపంలో నిల్వ అయి, ఆర్థిక వృద్ధి రేటును దీర్ఘకాలంలో మందగించే ప్రమాదాన్ని కలిగిస్తోంది. ఇది దేశానికి ఒక అవుట్‌పుట్ గ్యాప్‌ను సృష్టిస్తోంది. ప్రభుత్వ వైఖరి విషయానికి వస్తే, బంగారం ధరలను నేరుగా నియంత్రించడం సాధ్యం కాకపోయినా, దిగుమతి సుంకాలు, జీఎస్టీ, సావరిన్ గోల్డ్ బాండ్లు వంటి విధానాల ద్వారా ప్రజలను భౌతిక బంగారం కొనుగోలు నుంచి దూరం పెట్టే ప్రయత్నం చేస్తోంది. ఇది ఒక రకమైన విధానాత్మక హస్తక్షేపం. కానీ సామాజిక మానసికత మారకుండా, కేవలం విధానాలతో సమస్య పరిష్కారం సాధ్యం కాదు. భవిష్యత్తులో బంగారం ధరలు ఇలాగే పెరుగుతూ ఉంటే, మధ్యతరగతి సమాజంలో ఆర్థిక అస్థిరత, వినియోగ సామర్థ్యంలో తగ్గుదల, అప్పుల భారంతో కూడిన జీవితం వంటి పరిణామాలు చోటుచేసుకుంటాయి. దీర్ఘకాలంలో ఇది ఒక తరతరాల పేదరిక చక్రంగా మారే ప్రమాదం ఉంది.

నివారణ

మార్గాలుగా ముందుగా సామాజిక దృక్పథంలో మార్పు అవసరం. కట్నం, ఆడంబర వివాహాలను సామాజికంగా నిరుత్సాహపరచాలి. బంగారాన్ని గౌరవానికి ప్రమాణంగా కాకుండా, ఒక సాధారణ పెట్టుబడి సాధనంగా మాత్రమే చూడాలి. ప్రజలు మ్యూచువల్ ఫండ్లు, పెన్షన్ పథకాలు, సావరిన్ గోల్డ్ బాండ్లు వంటి ప్రత్యామ్నాయ పెట్టుబడి మార్గాలను ఎంచుకోవాలి. ప్రభుత్వం ఆర్థిక విద్యను పాఠశాల స్థాయి నుంచే ప్రవేశపెట్టి, ప్రజల్లో ఆర్థిక అవగాహన పెంచాలి. ముగింపుగా, బంగారం ధరల పెరుగుదల అనేది కేవలం మార్కెట్ పరిణామం కాదు, అది ఒక వ్యవస్థాత్మక ఆర్థిక హెచ్చరిక. దీన్ని సమాజం సమయానుకూలంగా గ్రహించకపోతే, మధ్యతరగతి మాత్రమే కాదు, జాతీయ ఆర్థిక వ్యవస్థ కూడా దీర్ఘకాలంలో తీవ్ర ఒత్తిడికి లోనయ్యే అవకాశం ఉంది. బంగారం కంటే విలువైనది మన మానవ మూలధనం, ఆర్థిక అవగాహన, సామాజిక సంస్కరణలే అన్న సత్యాన్ని గుర్తించడమే నిజమైన పరిష్కారం.


# అంబటి వ్యాఖ్యలపై చర్చ...



**గుంటూరు ఫిబ్రవరి 3, పెన్ పవర్:** వైసీపీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబు ఇటీవల నడిరోడ్డుపై మీడియా ముందే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై తీవ్ర వ్యాఖ్యలు చేయడం రాజకీయంగా పెద్ద చర్చకు దారి తీసింది. సభ్యసమాజం ఆమోదించలేని పదజాలంతో చేసిన ఈ వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయ వాతావరణాన్ని మరింత ఉద్రిక్తంగా మార్చాయి. అధికారంలో ఉన్న సమయంలో ఇదే తరహా వ్యాఖ్యలు టీడీపీ నేతల నుంచి వచ్చి ఉంటే ఎలా స్పందించేవారు అన్న అంశం ఇప్పుడు ప్రధాన చర్చగా మారింది. టీడీపీ నేత కొమ్మారెడ్డి పట్టాభి జగన్ మోహన్ రెడ్డి పై చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో అర్ధరాత్రి అరెస్ట్ జరిగిన ఉదంతాన్ని పలువురు గుర్తు చేస్తున్నారు. ఆ సందర్భాన్ని ఇప్పుడు అంబటి వ్యవహారంతో పోలుస్తూ, చట్టం అందరికీ సమానంగా వర్తించాలనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో అంబటి వ్యాఖ్యలను సమర్థించే పరిస్థితి వైసీపీలోనే కనిపించడం లేదు. పార్టీ అధినేత తప్ప ఇతర నాయకులు బహిరంగంగా మద్దతు పలకకపోవడం గమనార్హం.వైసీపీలోని పలువురు నేతలు ఆఫ్ ది రికార్డ్‌గా మాట్లాడుతూ, అంబటి మాట తీరు ఎప్పటి నుంచో ఇలాగే ఉందని, గతంలో కూడా అనేకసార్లు వివాదాస్పద వ్యాఖ్యలు చేశారని అంటున్నారు. కొందరు నేతలు ఆయన ప్రవర్తన పార్టీకి నష్టం కలిగిస్తోందని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. దీంతో అంబటి వ్యవహారం వ్యక్తిగత అంశం కాదని, పార్టీ అంతర్గత సమస్యల ప్రతిబింబంగా మారిందనే అభిప్రాయం వినిపిస్తోంది.అసలు అంబటి ఈ స్థాయిలో స్పందించడానికి కారణాలేంటి అన్నది మరో కీలక అంశంగా మారింది. బహిరంగంగా చెబుతున్నట్లు టీడీపీ శ్రేణులు ఆయన కారును అడ్డుకోవడమే కారణం కాదని, వైసీపీలోని కొందరు నాయకులే అంటున్నారు. ఇటీవల సత్తెనపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ పదవి నుంచి అంబటిని తప్పించడంతో ఆయనకు పార్టీలో ప్రాధాన్యం తగ్గిందనే భావన పెరిగిందని చెబుతున్నారు. ఇదే సమయంలో ఆయనపై కేసులు నమోదవడం, పార్టీ నుంచి సరైన సహకారం లేకపోవడం కూడా అసంతృప్తికి కారణమైందని అంటున్నారు.ఈ అన్ని అంశాల సమ్మేళనమే అంబటి కోపంగా బయటపడడానికి దారితీసిందని రాజకీయ వర్గాల విశ్లేషణ. ఈ ఘటనతో పార్టీ ప్రతిష్టకు భంగం కలిగిందని, వైసీపీలో అంతర్గత అసంతృప్తి బయటకు వస్తోందనే చర్చ జరుగుతోంది. ఒక్క అంబటే కాకుండా మరికొందరు నాయకులు కూడా ఇదే తరహా ఆగ్రహంతో ఉన్నప్పటికీ, కొందరు సంయమనం పాటిస్తుండగా మరికొందరు బహిరంగంగా స్పందిస్తున్నారని వ్యాఖ్యానిస్తున్నారు. మొత్తంగా ఈ పరిణామాలు వైసీపీ భవిష్యత్ రాజకీయ దిశపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి.

# లోకల్ బాడీ ఎలక్షన్స్ కు వడివడిగా అడుగులు

**విశాఖపట్టణం, ఫిబ్రవరి 3, పెన్ పవర్:** ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికలకు నగారా మోగనుందా? వరుసగా ఎన్నికలు రానున్నాయా? ముందుగా సర్పంచ్ ఎన్నికలను పూర్తి చేయనున్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి. అయితే రాష్ట్రంలో ముందుగా మున్సిపల్ పాలకవర్గాల పదవీకాలం ముగియనుంది. మార్చి 17తో మున్సిపల్ పాలకవర్గాల పదవీకాలం ముగియనుంది. సర్పంచ్ల పదవీకాలం ఏప్రిల్ 4 తో ముగియనుంది. ఎంపీటీసీలతో పాటు జడ్పిటిసి లకు సంబంధించిన పదవీకాలం జూన్ వరకు ఉంది. ఈ తరుణంలో స్థానిక సంస్థల ఎన్నికలకు ఎన్నికల కమిషన్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. ఇప్పటికే ఎన్నికల నిర్వహణకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి నీలం సాహ్ని సిద్ధమని ప్రకటించారు. జిల్లాల యంత్రాంగాలను సిద్ధం చేశారు. ఓటర్ల జాబితా, రిజర్వేషన్ల రూపకల్పన వంటివి ఇప్పటికే దాదాపు ఒక కొలిక్కి వచ్చినట్లు తెలుస్తోంది. అయితే ఈ దూకుడు చూస్తుంటే మే నెలలో పంచాయితీ, అక్కడ కొద్ది రోజులకే మున్సిపాలిటీ, ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికలను పూర్తిచేసేందుకు ఎన్నికల కమిషన్ అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు అర్థమవుతోంది.మరోవైపు రాజకీయ పరిస్థితులను చూస్తుంటే కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో సంతృప్తి శాతం ఉంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆశించిన స్థాయిలో పుంజుకోలేదు. ఇటువంటి సమయంలో స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తి చేస్తే.. మూడు పార్టీల మధ్య పదవుల సర్దుబాటు చేస్తే.. వచ్చే మూడేళ్లలో మూడు పార్టీల శ్రేణులు సమన్వయంతో పనిచేస్తాయి. అందుకే వీలైనంత త్వరగా స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తి చేయాలన్న ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు




సమాచారం. ఇప్పటికే మూడు పార్టీల నాయకత్వాలు తమ పార్టీల శ్రేణులకు స్పష్టమైన ఆదేశాలు కూడా ఇచ్చినట్లు తెలుస్తోంది. అయితే బలం ఉన్నచోట మాత్రమే అభ్యర్థులను రంగంలోకి దించేందుకు ప్రణాళిక రూపొందించినట్లు ప్రచారం నడుస్తోంది. ప్రజల్లో బలం ఉన్న పార్టీలకు అవకాశం కల్పిస్తారని తెలుస్తోంది. ఒక్క మాటలో చెప్పాలంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంత మాత్రం బలపడకుండా చూడాలని కూటమి భావిస్తున్నట్లు సమాచారం.అయితే ఈనెల 20 తరువాత దేశవ్యాప్తంగా తొలి విడత జన గణన మొదలవుతుంది. సుమారు ఏడాదిన్నర ఈ ప్రక్రియ కొనసాగనుంది. ఈ లెక్కన 2027 లోనే ఎన్నికలు జరపాల్సి ఉంటుంది. అయితే 2018లో చంద్రబాబు చేసిన తప్పిదం అదే. అప్పట్లో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు చంద్రబాబు ఆసక్తి చూపలేదు. 2019 ఎన్నికల్లో ఆ ప్రభావం కనిపించింది. ఇప్పుడు జనాభా గణ న అంటూ వాయిదా వేస్తే మాత్రం కూటమి పార్టీలకు ఇబ్బంది కరం.. పైగా స్థానిక సంస్థల ఎన్నికలకు కులగణన అనేది అడ్డంకి కాదు. ఎందుకంటే ఆర్థిక సంఘం నిధులన్నీ స్థానిక సంస్థల పాలకవర్గాల తోనే సంబంధం ఉంటుంది. పాలకవర్గాలు ఉంటేనే ఆర్థిక సంఘం నిధులు విడుదలవుతాయి. అయితే ఈ పరిణామాలన్నీ చూస్తుంటే మాత్రం వేసవిలో స్థానిక సంస్థల ఎన్నికలు ఖాయం. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# ఎంపీల పనితీరుపై సమగ్ర నివేదికలు

**గుంటూరు ఫిబ్రవరి 3, పెన్ పవర్:** తెలుగుదేశం పార్టీలో సంస్థాగత క్రమశిక్షణను మరింత బలోపేతం చేసే దిశగా కీలక అడుగులు పడుతున్నాయి. ఇప్పటివరకు ఎమ్మెల్యేలు, మండల స్థాయి నాయకులకు బాధ్యతలు అప్పగిస్తూ వారి పనితీరును సమీక్షించిన పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు , జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఇప్పుడు అదే విధానాన్ని ఎంపీలకూ వర్తింపజేయాలని నిర్ణయించారు. ప్రజలతో నేరుగా అనుసంధానం పెంచడం, సమస్యల పరిష్కారంలో వేగం తీసుకురావడం ఈ చర్యల వెనుక ప్రధాన ఉద్దేశ్యంగా కనిపిస్తోంది.ఈ నిర్ణయానికి అనుగుణంగా ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో ఇప్పటివరకు ఎదురైన సమస్యలు, గత 15 నెలల కాలంలో పరిష్కరించిన అంశాలపై ఎంపీలు సమగ్ర నివేదికలు ఇవ్వాల్సి ఉంటుందని పార్టీ ఆదేశించింది. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులు ఎలా పరిష్కారమయ్యాయి, ఇంకా పెండింగ్‌లో ఉన్నవి ఏవి అనే వివరాలను స్పష్టంగా పొందుపరచాలని సూచించింది. దీనితో పాటు పార్లమెంటు సమావేశాల్లో ఎంపీలు ప్రస్తావించిన అంశాలు, వాటికి కేటాయించిన సమయం, ఆ చర్చల వల్ల నియోజకవర్గానికి వచ్చిన ప్రయోజనాలు వంటి విషయాలనూ వివరించాలని కోరుతోంది.ఇకపై ఎమ్మెల్యేలతో నిర్వహిస్తున్న ముఖాముఖి సమావేశాల మాదిరిగానే ఎంపీలతో కూడా నేరుగా సమావేశాలు నిర్వహించేందుకు పార్టీ సిద్ధమవుతోంది. ఈ సమావేశాల్లో ప్రజలతో నాయకులు ఎలా మమేకమవుతున్నారు, క్షేత్రస్థాయిలో వారి పాత్ర ఎంత ప్రభావవంతంగా ఉంది అనే అంశాలను ప్రత్యేకంగా పరిశీలించనున్నారు. సమస్యల పరిష్కారంలో చూపిస్తున్న చొరవ, ప్రజల మధ్య గడుపుతున్న సమయం, పార్టీ కార్యక్రమాల్లో భాగస్వామ్యం వంటి విషయాలు ఈ సమీక్షలో కీలకంగా మారనున్నాయి.వచ్చే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రజల మూడ్ ఎలా మారుతోంది అనే అంశాన్ని కూడా పార్టీ గమనిస్తోంది. అందుకు తగ్గట్టుగా నాయకుల పనితీరును మలచాలనే ఆలోచనతో ఈ సమీక్షా విధానాన్ని అమలు చేస్తున్నారు. ముఖ్యంగా ఎంపీలు, ఎమ్మెల్యేల మధ్య కొంతకాలంగా కొనసాగుతున్న అంతర్గత విభేదాలు పార్టీకి నష్టం కలిగిస్తున్నాయని అంచనా వేస్తున్నారు. భవిష్యత్తులో ఇలాంటి వివాదాలకు తావు లేకుండా స్పష్టమైన బాధ్యతలు, సమన్వయం ఉండాలనే లక్ష్యంతో ఈ చర్యలు తీసుకుంటున్నారు. నారా లోకేష్ నేతృత్వంలో పార్టీ భవిష్యత్తు వ్యూహాలు రూపొందుతున్నాయని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఎంపీలతో ప్రత్యక్ష సమావేశాల ద్వారా వారు ఎదుర్కొంటున్న సంస్థాగత సమస్యలను తెలుసుకొని పరిష్కరించాలన్నది ప్రధాన ఉద్దేశ్యం. ఈ విధానంతో నియోజకవర్గ స్థాయిలో పార్టీ బలం పెరుగుతుందని, నాయకత్వంపై ప్రజల విశ్వాసం మరింత బలపడుతుందని ఆశిస్తున్నారు. ఎంపీలను కూడా క్రమశిక్షణతో పనిచేసేలా "లైన్‌లో" పెట్టాలన్న ఈ ప్రయత్నం ఎంతవరకు విజయవంతమవుతుందో రాబోయే రోజుల్లో స్పష్టమవుతుందని రాజకీయ వర్గాలు ఆసక్తిగా గమనిస్తున్నాయి.

# దాడుల- ప్రతి దాడుల సంస్కృతా...

**విజయవాడ, ఫిబ్రవరి 3, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో గత కొన్నేళ్లుగా సాగుతున్న "దాడులు–ప్రతిదాడుల" సంస్కృతిలో ఒక కీలక మార్పు కనిపిస్తోంది. మాజీ మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత జోగి రమేశ్ నివాసంపై జరిగిన దాడి ఉదంతం ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది. అయితే, ఈ ఘటనలో చర్చనీయాంశం దాడి మాత్రమే కాదు.. ఆ దాడి జరిగిన తర్వాత ప్రస్తుత ప్రభుత్వం స్పందించిన తీరు, తీసుకున్న నిర్ణయాలు విశ్లేషకులను సైతం ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయి.టీడీపీ యువనేత, ప్రస్తుత మంత్రి నారా లోకేశ్‌పై జోగి రమేశ్ గతంలో చేసిన కొన్ని అనుచిత వ్యాఖ్యలు టీడీపీ శ్రేణుల్లో తీవ్ర ఆగ్రహాన్ని కలిగించాయి. ఈ నేపథ్యంలోనే ఆగ్రహంతో ఊగిపోయిన కొందరు టీడీపీ కార్యకర్తలు, నేతలు జోగి రమేశ్ ఇంటిపై దాడికి దిగారు. కేవలం నినాదాలకే పరిమితం కాకుండా, రాళ్లు రువ్వడం, పెట్రోల్ బాటిళ్లు విసిరి మంటలు రాజేయడం వంటి తీవ్రస్థాయి చర్యలకు పాల్పడ్డారు. ఇది శాంతిభద్రతల పరంగా పెద్ద చర్చకు దారితీసింది.సాధారణంగా అధికార పార్టీ కార్యకర్తలు ప్రతిపక్ష నేతలపై దాడులు చేసినప్పుడు, ప్రభుత్వం వారిని వెనకేసుకొస్తుందనే ముద్ర భారత రాజకీయాల్లో బలంగా ఉంది. కానీ, ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ విషయంలో భిన్నమైన వైఖరిని ప్రదర్శించారు. ఈ దాడి ఘటనను ఆయన తీవ్రంగా పరిగణించడమే కాకుండా, "చట్టం ఎవరికైనా ఒక్కటే.. తప్పు చేసిన వారు మన పార్టీ వారైనా సరే కేసులు నమోదు చేయాల్సిందే" అని పోలీసులను ఆదేశించడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. సీఎం ఆదేశాలతో రంగంలోకి దిగిన పోలీసులు 40 మంది టీడీపీ నేతలపై కేసులు నమోదు చేశారు. వీరిలో 11 మంది కీలక నేతలను అరెస్ట్ చేసి ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. నిబంధనల ప్రకారం వారికి స్టేషన్ బెయిల్ మంజూరు కావడంతో విడుదలయ్యారు, కానీ చట్టపరమైన ప్రక్రియను మాత్రం ప్రభుత్వం అడ్డుకోలేదు.ఈ ఘటనను విశ్లేషిస్తున్న వారు సహజంగానే గత జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ వైఖరితో పోల్చుతున్నారు. టీడీపీ నేతలు ప్రధానంగా రెండు అంశాలను ఇక్కడ గుర్తు చేస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంపై వైసీపీ శ్రేణులు దాడి చేసినప్పుడు, బాధ్యులపై చర్యలు తీసుకోవడం మాట అటుంచి, తిరుగుబాటు చేసిన టీడీపీ నేతలపైనే రివర్స్ కేసులు నమోదయ్యాయని వారు ఆరోపిస్తున్నారు. గతంలో అసభ్య పదజాలంతో ప్రత్యర్థులను దూషించిన వారికి పదవులు కట్టబెట్టడం ద్వారా వైఎస్సార్సీపీ "అరెస్టుల కంటే అభినందనలకే" ప్రాధాన్యత ఇచ్చిందని టీడీపీ నేతలు విమర్శిస్తున్నారు. దీనికి భిన్నంగా, ఇటీవల వై.ఎస్. భారతిని అసభ్య పదజాలంతో దూషించిన ఐటీడీపీ కార్యకర్తపై చంద్రబాబు ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకుని, జైలుకు పంపించడం ద్వారా "తప్పు ఎవరి వైపు ఉన్నా క్షమించేది లేదని" సంకేతాలు పంపినట్లయింది.ఒక ప్రభుత్వం తన సొంత కార్యకర్తలపై కేసులు పెట్టడం అనేది రాజకీయంగా సాహసోపేతమైన నిర్ణయమే. దీనివల్ల క్యాడర్‌లో కొంత అసంతృప్తి కలిగే అవకాశం ఉన్నప్పటికీ, సాధారణ ప్రజల్లో ప్రభుత్వ ప్రతిష్ట పెరుగుతుంది. "రాజకీయాల్లో విమర్శలు ప్రతివిమర్శలు సహజం. కానీ అవి భౌతిక దాడుల వరకు వెళ్లినప్పుడు ప్రభుత్వం నిష్పక్షపాతంగా వ్యవహరించకపోతే సమాజంలో అరాచకం పెరుగుతుంది. చంద్రబాబు తీసుకున్న ఈ నిర్ణయం వ్యవస్థల పట్ల ప్రజల్లో నమ్మకాన్ని కలిగిస్తుంది." అని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.జోగి రమేశ్ ఇంటిపై దాడి ఘటన ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఒక పాఠంగా నిలిచిపోనుంది. అధికారంలో ఉన్నాం కదా అని చట్టాన్ని అతిక్రమిస్తే, సొంత ప్రభుత్వం కూడా వెనకేసుకురాదని ఈ ఉదంతం స్పష్టం చేస్తోంది. గత ప్రభుత్వ తీరుకు, ప్రస్తుత ప్రభుత్వ జవాబుదారీతనానికి మధ్య ఉన్న ఈ వ్యత్యాసమే తమను ప్రజల్లో మెరుగ్గా నిలబెడుతుందని టీడీపీ వర్గాలు భావిస్తున్నాయి. కేవలం ఎన్నికల హామీలే కాకుండా, పరిపాలనలో, శాంతిభద్రతల నిర్వహణలో ఇటువంటి కఠిన నిర్ణయాలు రాష్ట్ర భవిష్యత్తుకు శుభసూచకం

# మళ్లీ పడిపోయిన టమాటా ధరలు



**తిరుపతి, ఫిబ్రవరి 3, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్‌లో మరోసారి టమాటా ధరలు భారీగా పడిపోయాయి. పంటను మార్కెట్‌లకు తీసుకొచ్చిన రైతులు ధరలు పతనం కావడంతో ఆందోళనలో ఉన్నారు. కనీసం కోత, రవాణా ఖర్చులకు కూడా రావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది రైతులు టమాటా కోతను వాయిదా వేశారు. రాష్ట్రంలోని మార్కెట్‌లలో మరీ దారుణంగా కేజీ టమాటా ధర రూ.5 నుంచి రూ.10లోపే ఉందని చెబుతున్నారు రైతులు.చాయ్ కంటే చీప్.. కేజీ రూ.10లోపే.. ఇది ఏపీలో టమాటా సాగు చేసిన రైతుల పరిస్థితి. గతేడాది కొన్ని నెలల పాటూ సిరులకు కురిపించి టమాటా ధరలు.. ఇప్పుడు మాత్రం దారుణంగా పడిపోయాయి. మార్కెట్‌లలో కేజీ టమాటా ధర రూ.5 నుంచి రూ.10లోపే ఉంది. ఈ ధరలు దారుణంగా పడిపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. టమాటా కోత, రవాణా చేసినందుకు అయ్యే ఖర్చు కూడా మిగలడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంటను మార్కెట్‌కు తరలించినా ఉపయోగం లేకుండా పోతోంది అంటున్నారు. ఒక్కసారిగా ధరల పడిపోవడంతో ఆందోళనలో ఉన్నారు. అయితే జనాలు మాత్రం టమాటా ధరలు తగ్గిపోవడంతో పండగ చేసుకుంటున్నారు.జనవరి మొదటి వారంలో టమాటాలు కేజీ రూ.10 నుంచి రూ.20 మధ్య పలికాయి. ఇప్పుడేమో దారుణంగా కేజీ రూ.5 నుంచి రూ.10 మధ్య పలుకుతున్నాయి. అయితే వ్యాపారులు రిటైల్‌గా కేజీ రూ.15 నుంచి రూ.20కు టమాటాను విక్రయిస్తున్నారు. కానీ దారుణంగా రైతుల నుంచి మాత్రం తక్కువ ధరకే కొనుగోలు చేస్తున్నారు. టమాటా పంట నాణ్యత సరిగా లేకపోవడంతోనే ధరలు తగ్గాయంటున్నారు వ్యాపారులు. మార్కెట్‌కు వస్తున్న సరుకు మొదట్లో వచ్చినంత నాణ్యత లేదని.. అందుకే తిరస్కరిస్తున్నట్లు చెబుతున్నారు.రైతులు మాత్రం వ్యాపారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈ క్రమంలో మార్కెట్లకు వచ్చే టమాటా పంట కూడా తగ్గింది అంటున్నారు. టమాటా ధరలు దారుణంగా పడిపోవడంతో చాలామంది రైతులు కాయల్ని కోసే సాహసం చేయడం లేదు. ఇటీవల టమాటా సాగు చేసిన రైతులది కూడా ఇదే పరిస్థితి. టమాటా సాగు కోసం భారీగా పెట్టుబడులు పెట్టామని.. ఇప్పుడు ధరలు తగ్గడంతో కనీసం ఖర్చులకు కూడా డబ్బులు రావడం లేదంటున్నారు. చాలామంది రైతులు అప్పులబారిన పడుతున్నారట. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని రైతులకు గిట్టుబాటు ధరల దక్కేలా న్యాయం చేయాలని కోరుతున్నారు. కొందరు రైతులు మాత్రం ధరలను చూసి పొరుగు జిల్లాల్లో మార్కెట్‌లకు తరలిస్తున్నారట. అక్కడైనా సరైన దొరకుతుందనే ఆశతో ఇలా చేస్తున్నారట. మొత్తానికి టమాటా ధరలు తగ్గడంతో రాష్ట్రంలో రైతులు కష్టాల్లో ఉన్నారు

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001
and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965

## తెరుచుకున్న రఫా సరిహద్దు

**హైదరాబాద్ పెన్ పవర్:** గాజాలోని రఫా బోర్డర్ క్రాసింగ్ తెరుచుకుంది. ఇజ్రాయిల్ హమాస్ కాల్పుల విరమణ ఒప్పందంలో భాగంగా సోమవారం ఈ సరిహద్దును ఓపెన్ చేశారు. అయితే ఈ మార్గం మీదుగా పరిమిత స్థాయిలోనే రాకపోకలకు గాజా పౌరులకు అనుమతులు ఇచ్చారు. ఈ వివరాలను ఈజిప్ట్, ఇజ్రాయిల్ భద్రతా విభాగాల అధికారులు మీడియాకు వెల్లడించారు. 50 మంది పాలస్తీనియన్లు గాజాలోకి వచ్చేందుకు, మరో 50 మంది గాజా నుంచి వెళ్లేందుకు అనుమతించామని వారు తెలిపారు. అయితే ఏ రకమైన సరుకులకూ గాజాలో ప్రవేశం కల్పించలేదన్నారు. వైద్యచికిత్సల కోసం ఈజిప్టునకు వెళ్లేందుకు గాజాలోని దాదాపు 20వేల మంది పాలస్తీనా బాలలు, వయోజనులు ప్రస్తుతం ఎదురు చూస్తున్నట్టు తెలుస్తోంది. రఫా బోర్డర్ క్రాసింగ్‌ను పూర్తిస్థాయిలో తెరిస్తేనే వీరంతా ఈజిప్టునకు వెళ్లి వైద్యచికిత్సలు చేయించుకునే వెసులుబాటు కలుగుతుంది. ప్రస్తుతం వేలాది మంది పాలస్తీనావాసులు ఈజిప్టు సరిహద్దు ప్రాంతాల్లో శరణార్థులుగా జీవిస్తున్నారు. గాజాలోని తమ ఇండ్లకు తిరిగి చేరుకునే అవకాశం కోసం వారు రఫా బోర్డర్ క్రాసింగ్ వద్ద వెయిట్ చేస్తున్నారు.

## అమెరికా దాడి చేస్తే ప్రాంతీయ యుద్ధం తప్పదు

**హైదరాబాద్ పెన్ పవర్:** అమెరికా దాడి చేస్తే పశ్చిమాసియా (మధ్యప్రాచ్యం) మొత్తం యుద్ధ ముప్పులోకి జారుతుందని ఇరాన్ తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. అమెరికా-ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో ఈ హెచ్చరికలు రావటం గమనార్హం. యూరోపియన్ యూనియన్ (ఈయూ) ఇరాన్ రెవల్యూషనరీ గార్డ్స్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ)ను ఉగ్రవాద సంస్థగా ప్రకటించినందుకు ప్రతీకారంగా యూరోప్ దేశాల సైన్యాలను కూడా ఉగ్రవాద సంస్థలుగా గుర్తిస్తున్నట్టు ఇరాన్ ప్రకటించింది. ఇక అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఇరాన్‌పై చర్యలు తీసుకునే అవకాశాన్ని పలు మార్లు ప్రస్తావించిన నేపథ్యంలో అమెరికా మధ్యప్రాచ్యంలో తన నౌకాదళ బలగాలను భారీగా పెంచింది. ప్రస్తుతం ఆప్రాంతంలో ఆరు డిస్ట్రాయర్ నౌకలు, ఒక విమాన వాహక నౌక (ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్), మూడు లిట్టోరల్ కాంబాట్ షిప్స్ ఉన్నట్టు రాయిటర్స్ వెల్లడించింది. ఈ పరిణామాలు యుద్ధ ప్రమాదాన్ని మరింత పెంచుతున్నాయని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.

## క్యూబాకి మెక్సికో మానవతాసాయం

**హైదరాబాద్ పెన్ పవర్:** క్యూబాకి మానవతాసాయం అందించే ప్రభుత్వ ప్రణాళికకు సెనెట్ ఆమోదం తెలిపింది. అధికార యంత్రాంగం తీసుకున్న వైఖరికి వ్యవస్థాగత మద్దతును అందిస్తున్నట్లు ఆదివారం సెనెట్ అధ్యక్షురాలు లారా ఇట్జెల్ కాస్టిల్లో ప్రకటించారు. అమెరికా ఇటీవలి ఆంక్షల నేపథ్యంలో క్యూబా పట్ల మెక్సికో కొనసాగింపును హైలెట్ చేశారు. "క్యూబా ప్రజలతో స్నేహం, సంఘీభావం మరియు సహకారం యొక్క చారిత్రాత్మక బాధ్యతను పునరుద్ఘాటిస్తున్నాము. చమురు రవాణాకు సంబంధించిన దౌత్య తీర్మానంపై నిబద్ధతతో ఉంటాం. సార్వభౌమాధికారం, అంతర్జాతీయ చట్టానికి కట్టుబడి ఉండటంతో పాటు మద్దతు కొనసాగిస్తాము" అని ఆమె ఎక్స్‌లో పేర్కొన్నారు. మానవతాకారణాల దృష్ట్యా దౌత్య మార్గాల ద్వారా క్యూబాకు చమురును పంపేందుకు మెక్సికో యత్నిస్తూనే ఉంటుదని అధ్యక్షురాలు క్లాడియా షినబామ్ పేర్కొన్నారు. ఈ వారం క్యూబాకి ఇతర ముఖ్యమైన ఉత్పత్తులతో సహా అదనపు సాయం అందిస్తామని ఆమె ప్రకటించారు.

## దలైలామాకు గ్రామీ అవార్డు



**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రముఖ బౌద్ధ గురువు దలైలామాకు గ్రామీ అవార్డు దక్కింది. 'మెడిటేషన్స్: ద రిఫ్లెక్షన్స్ ఆఫ్ హిస్ హోలీనెస్ ద దలైలామా' పేరుతో ఆయన చేసిన ప్రసంగ ఆల్బమ్‌కు ఈ గౌరవం దక్కింది. 90 ఏళ్ల టిబెట్ ఆధ్యాత్మిక గురువు అయిన దలైలామాకు గోల్డెన్ గ్రామోఫోన్ దక్కడం ఇదే తొలిసారి. ఆదివారం రాత్రి లాస్ ఏంజెలెస్‌లోని క్రిప్టోడాట్‌కామ్ ఎరీనాలో జరిగిన కార్యక్రమంలో మొత్తం 90 కేటగిరీలో అవార్డులను ప్రకటించారు. దలైలామాకు అవార్డు దక్కడంతో హిమాచల్ ప్రదేశ్‌లోని ధర్మశాలతోపాటు ఇతర ప్రాంతాల్లో ఆయన అభిమానులు సంబరాలు చేసుకున్నారు. దలైలామా తరఫున గాయకుడు రఫూస్ వెయిన్‌రైట్ అవార్డును స్వీకరించారు. 'ఆడియో బుక్స్, నరేషన్ అండ్ స్టోరీ టెల్లింగ్' కేటగిరీలో ఈ అవార్డు దక్కింది. గాయకులు మ్యాగీ రోజర్స్, ఆంద్రా డేతో కలిసి దలైలామా ఈ ఆల్బమ్ రూపకల్పనలో పాలుపంచుకున్నారు. కబీర్ సెహగల్ నిర్మించిన ఈ ఆల్బమ్‌లో సరోద్ విద్వాంసుడు అంజాద్ అలీ ఖాన్, ఆయన కుమారులు అమాన్ అలీ బంగాష్, అయాన్ అలీ బంగాష్, అమెరికా శాక్సాఫోన్ విద్వాంసుడు టెడ్ నాష్, గాయకుడు, గేయ రచయిత డెబీ నోవా తదితరులు కనిపించారు.

## 'ఐరోపా సైన్యం' ఏర్పాటు.. అత్యంత ప్రమాదకరం

**హైదరాబాద్ పెన్ పవర్:** గ్రీన్‌లాండ్ విషయంలో ఇటీవల అమెరికా, ఐరోపా దేశాల మధ్య విభేదాలు తలెత్తాయి. ఈ పరిణామాల నేపథ్యంలో యురోపియన్ ఆర్మీ ఏర్పాటు అంశం మళ్లీ తెరపైకి వచ్చింది. అయితే, దీన్ని ఈయూ ఫారిన్ పాలసీ చీఫ్ కాజా కల్లాస్ వ్యతిరేకించారు. ఐరోపా సైన్యం (ఇబీతీనీజూవజీని జీతీఎఎ) ఏర్పాటు చాలా ప్రమాదకరమని హెచ్చరించారు. "ఐరోపా సైన్యం అవసరమని చెప్పేవారు.. బహుశా ఈ విషయాన్ని ప్రాక్టికల్‌గా ఆలోచించి ఉండరు. యూరప్ దేశాలు ఇప్పటికే నాటోలో ఉన్న నేపథ్యంలో.. ఒక ప్రత్యేక సైన్యాన్ని సృష్టించలేరు. యుద్ధం వంటి సంక్షోభ సమయాల్లో 'ఎవరు ఎవరికి ఆదేశాలు జారీ చేస్తారు?' అనేది ముఖ్యమైన అంశం. ఒకవేళ నాటో, ఐరోపా సైన్యం రెండూ ఉంటే.. అప్పుడు పరిస్థితి గందరగోళంగా మారుతుంది. ఇది అత్యంత ప్రమాదకరం" అని నార్వేలో నిర్వహించిన ఓ భద్రతా సమావేశంలో కల్లాస్ వ్యాఖ్యానించారు. నార్వే ప్రధాని జోనాస్ సైతం యురోపియన్ ఆర్మీ అంశాన్ని వ్యతిరేకించారు. నాటో స్వతహాగా సంక్లిష్టమైనదని, అయినప్పటికీ.. పనిచేయగలదని తెలిపారు. అగ్రరాజ్యం మద్దతు లేకపోతే ఐరోపాకు రక్షణే లేదని ఇటీవల నాటో చీఫ్ మార్క్ రుట్టే హెచ్చరించిన విషయం తెలిసిందే. రక్షణ విషయంలో అమెరికా, నాటోపై ఆధారపడాల్సి రావడం, ఉక్రెయిన్- రష్యా యుద్ధం, గ్రీన్‌లాండ్ విషయంలో అమెరికా వైఖరి వంటి పరిణామాల నేపథ్యంలో యురోపియన్ ఆర్మీ ఏర్పాటు అంశం చర్చల్లో నిలుస్తోంది. ఐరోపా తనను తాను రక్షించుకునేలా ఓ సైన్యం అవసరమని ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్ చాలా కాలంగా చెబుతున్నారు. లక్షమందితో ఐరోపా సైన్యం అవసరమని యురోపియన్ కమిషనర్ ఫర్ డిఫెన్స్ అండ్ స్పేస్ ఆంద్రియస్ కుబిలియస్ ఇటీవల చెప్పారు. జర్మనీ, స్పెయిన్ దేశాలూ ఇదే విధమైన వాదనలు వినిపించాయి.

## యూఎస్ డీల్‌తో భారతీయ రైతులకు అన్యాయం

**హైదరాబాద్ పెన్ పవర్:** బీజేపీ ప్రభుత్వంపై సమాజ్ వాది పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ తీవ్రంగా మండిపడ్డారు. భారతీయ రైతాంగాన్ని మోసం చేసి యూఎస్‌తో డీల్ కుదుర్చుకున్నారని ఆరోపించారు. దేశ జనాభాలో 70 శాతం వ్యవసాయంపై ఆధారపడిన అన్నదాతలకు బీజేపీ ప్రభుత్వం మోసం చేసిందని చెప్పారు. యూఎస్ డీల్‌లో అమెరికా వస్తువులపై భారీగా పన్నులు తగ్గించారని, అదే విధంగా భారతీయ ఉత్పత్తులపై 18శాతం టారిఫ్‌లు విధించారని మండిపడ్డారు. ఈ డీల్‌తో యూఎస్ వ్యవసాయ ఉత్పత్తులతో భారత్ మార్కెట్లను నింపేయాలని మోడీ సర్కార్ చూస్తోందని, దీంతో భారతీయు రైతుల ఉత్పత్తులకు గిరాకీ తగ్గి, అన్నదాతలు ఉపాధి కోల్పోయి పరిస్థితి తెలెత్తిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. యూఎస్ డీల్‌తో మరోసారి రైతులను బీజేపీ దెబ్బకొట్టిందని ఆయన ఎక్స్ వేదికగా మండిపడ్డారు. ఎవరి ఒత్తిడి మేరకు ఇండియాన్ మార్కెట్ గేట్లను తెరిచారని విమర్శించారు. ఈ ఒప్పందంతో 70శాతం సాగు మీద ఆధారపడిన జనాభా పొట్టకొట్టారని ఆందోళన వ్యక్తం చేశారు. స్వాతంత్ర్యానికి ముందు నుంచే బీజేపీ, దాని అనుబంధ సంస్థలు విదేశీయుల ఏజెంట్లుగా ఉన్నారు, నేటికీ అలాగే ఉన్నారని, స్వావలంబన, స్వదేశీ గురించి మాట్లాడే బీజేపీ నేతలు దేశ ఆర్థిక వ్యవస్థను మోసం చేసినందుకు వారు ఎంత కమిషన్ సంపాదించారో చెప్పాలని ఎక్స్ వేదికగా రాసుకొచ్చారు.

# ప్రగతి పథాన్న శ్రీలంక ప్రయాణం

**హైదరాబాద్ పెన్ పవర్:** హిందూ మహాసముద్రం, బంగాళాఖాతం సముద్రాల సరిహద్దులతో ఏర్పడిన ద్వీప దేశంగా భారత దేశ తీరానికి 50 కిమీ దూరంలో ఉన్న శ్రీలంక 04 ఫిబ్రవరిన స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడానికి భారీ ఏర్పాట్లలో మునిగి ఉన్నది. 1972 వరకు ఈ ద్వీపాన్ని 'సిలోన్'గా పిలవడం జరిగేది. 1948లో పాక్షిక స్వాతంత్ర్యం పొంది, 22 మే 1972లో పూర్తి స్వతంత్రం పొందిన తర్వాత 1978, 04 ఫిబ్రవరి రోజున బ్రిటీష్ వలస పాలన నుంచి స్వాతంత్ర్యం పొంది అధికారికంగా "ప్రజాస్వామ్య సామ్యవాద గణతంత్ర శ్రీలంక"గా రూపాంతరం చెంది ప్రెసిడెన్షియల్-పార్లమెంటరీ మిశ్రమ వ్యవస్థగా తనదైన రాజ్యాంగంతో అనేక ఒడుదుడుకులు మధ్య నేడు 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని 04 ఫిబ్రవరి 2026న నిర్వహించుకుంటున్నది. పశ్చిమ ఈశాన్య భారత బెంగాల్, ఒడిసాలో నుంచి వలస వచ్చిన ఆధునిక ఇండో-ఆర్యన్ సెటిలర్స్‌ను "సింహలీస్" అని పిలవడం జరుగుతున్నది. ప్రస్తుతం 23.5 మిలియన్ల శ్రీలంక జనాభాలో 75 శాతం సింహలీస్, 11 శాతం శ్రీలంక తమిళులు, 9 శాతం వరకు ముస్లిమ్ మూర్‌లు 4 శాతం భారత తమిళుల జనాభా ఉన్నది. అత్యధిక సింహలీలు బుద్ధిస్టులుగా, తమిళులు హిందువులుగా రెండు గ్రూపుల మధ్య విభేదాలతో రెండున్నర దశాబ్దాల పాటు ఎల్‌టిటిఈ, అధిక జనాభా ఉన్న సింహలీస్ (ప్రభుత్వ సహకారంతో) మధ్య వర్గపోరు (1976-2002) కూడా జరగడం, అనేక హింసాత్మక ఘటనలు చేటు చేసుకోవడం, చివరికి ఎల్‌టిటిఈ పోరాటాలను అడ్డుకోవడం, అంతం చేయడం చూసాం. శ్రీలంక ప్రభుత్వాలు, ఆర్థిక సంక్షోభాల నడుమ కొనసాగుతున్న శ్రీలంక ప్రయాణంలో ఆహార, ఇంధన, ఔషధాల కొరతలు కూడా తోడుకావడంతో పలు ప్రజా ఉద్యమాగ్నులు ఎగిసి పడడం చూసాం. శ్రీలంక సంస్కృతి, నాగరికతను పరిశీలిస్తే దానిపై బుద్ధిస్టుల, హిందువుల, వలస పాలకుల, జాతి వైవిధ్య, ఆధునిక ప్రపంచీకరణ ప్రభావాలు ప్రస్ఫుటంగా కనుపిస్తాయి. శ్రీలంకలో సామాజికపరంగా కులమత వ్యవస్థలు భారతదేశంలో ఉన్నట్లుగానే కనిపిస్తాయి. 16వ శతాబ్దంలో శ్రీలంక తీరప్రాంతాలు పోర్చుగీస్ అధీనంలో, 17వ శతాబ్దంలో డచ్‌ల అధీనంలో పాలన కొనసాగింది. 1796 నుంచి ఈ ద్వీప ప్రాంతం బ్రిటీష్ అధీనంలోకి క్రమంగా మారడం, 1833లో పూర్తిగా బ్రిటీష్ పాలన పగ్గాలు పట్టి ఈ ద్వీపానికి 'సిలోన్'గా నామకరణం చేసి వలక పాలన కొనసాగించడం, వలస పాలన 1948 వరకు కొనసాగడం చూసాం. సిలోన్ ప్రాంతం 1972లో శ్రీలంక రిపబ్లిక్‌గా పేరు మారడం, 04 ఫిబ్రవరి 1948న పూర్ణ స్వతంత్ర పొందిన తనదైన రాజ్యాంగం ప్రకారం "ప్రజాస్వామ్య సామ్యవాద గణతంత్ర శ్రీలంక"గా రూపాంతరం చెందడం జరిగింది. శ్రీలంక రాజధానిగా 'శ్రీ జయర్ధనేపుర కొట్టె (కొలంబో)' పాలన కేంద్రంగా పని చేస్తున్నది. శ్రీలంక అధ్యక్షుడిని ఎన్నిక ద్వారా ఎంచుకోవడంతో పాటు 225 మంది కలిగిన లెజిస్లేటివ్ పార్లమెంట్ ద్వారా ప్రధాన మంత్రిని ఎన్నుకోవడం జరుగుతుంది. ప్రస్తుతం అధ్యక్షుడిగా 'అరుణ కుమార దిసనాయకె', ప్రధానిగా 'హరిణి అమరసూర్య'లు సేవలు అందిస్తున్నారు. గతంలో దీర్ఘకాలం పాటు శ్రీలంకకు పెద్దన్న వలె నిలిచింది మన భారత్. ప్రస్తుత డిజిటల్ యుగంలో మారుతున్న సమీకరణాల ఆధారంగా ఆర్థిక చేయూత బూచీ చూపుతూ చైనా నాయకత్వం శ్రీలంకను మచ్చిక చేసుకోవడం చూస్తున్నాం. 04 ఫిబ్రవరి 2026న శ్రీలంక జురుపుకుంటున్న 78వ స్వాతంత్ర్య దినోత్సవం-2026 ఇతివృత్తంగా "శ్రీలంకను నిర్మించుకుందాం (లెటజ్ బిల్డ్ శ్రీలంక)" అనే అంశాన్ని తీసుకొని ఘనంగా నిర్వహించుకోవడానికి భారీ ఏర్పాట్లు చేశారు. ఈ వేడుకల్లో రాజధాని కేంద్రంగా జాతీయ పతాకాన్ని ఎగిరేయడం, ఆకర్షణీయ రక్షణ దళాల కవాతులు, సంస్కృతి సంప్రదాయాల ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు, దేశ ఘన కీర్తిని చాటే ప్రదర్శనలు లాంటివని అనేకం నిర్వహిస్తారు. అనేక సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్న శ్రీలంక రానున్న రోజుల్లో శాంతియుతంగా ప్రగతి పథాన స్థిరంగా అడుగులు వేయాలని కోరుకుందాం, మన పొరుగు దేశవాసులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేద్దాం.

# సమైక్య ప్రత్యేక పోరాటమే క్యాన్సర్ వ్యాధి కట్టడికి ఏకైక మార్గం

**హైదరాబాద్ పెన్ పవర్:** ఖచ్చితమైన చికిత్స అందుబాటులో లేని కారణంగా క్యాన్సర్ వ్యాధితో పెద్ద సంఖ్యలో రోగులు మరణించడం ఒక ప్రపంచ ప్రజారోగ్య సమస్యగా మారింది. శరీరంలోని ఏ భాగానికి చెందిన కణజాలమైనా నియంత్రణ లేకుండా అపరిమితంగా పెరగడంతో ట్యూమర్స్ ఏర్పడడంతో పాటు ఇతర శరీర కణజాలాలు కూడా విధ్వంసం చేయబడడాన్ని క్యాన్సర్ అని అర్థం చేసుకోవాలి. నాన్-కమ్యూనికబుల్ వ్యాధుల్లో గుండె జబ్బుల (63.3 శాతం) తర్వాత 2వ అత్యధిక మరణాలకు కారణం అవుతున్న క్యాన్సర్ (18.1 శాతం) ఒక ప్రపంచ స్థాయి సమస్యగా గుర్తించబడింది. అల్ప, మధ్య ఆదాయ దేశాల్లో దినదినం పెరుగుతున్న క్యాన్సర్ కేసులు మన ప్రజారోగ్య విభాగాలకు సవాళు గా నిలుస్తున్నాయి. క్యాన్సర్లలో వందకు పైగా రకాలు ఉన్నప్పటికీ ఊపిరితిత్తులు, రొమ్ము, గర్భాశయ, ప్రోస్టేట్, చర్మం, జీర్ణనాళ క్యాన్సర్లు అతి ముఖ్యమైనవి. మహిళల్లో రొమ్ము, గర్భాశయ క్యాన్సర్లు అధికంగా కనిపిస్తే, పురుషుల్లో నోటి, ఊపిరితిత్తుల క్యాన్సర్లు ఎక్కువగా నమోదు అవుతున్నాయి. ఊపిరితిత్తుల క్యాన్సర్ మహిళలు, పురుషుల్లో కూడా ఎక్కువగానే కనిపిస్తుంది. పిల్లల్లో (బాలలు, బాలికలు) లింఫోయిడ్ ల్యుకేమియా(రక్త) క్యాన్సర్ అధికంగా కనిపిస్తున్నది. ప్రాణాంతకమైన క్యాన్సర్ వ్యాధి పట్లు సంపూర్ణ అవగాహన కల్పించడానికి, నివారణ మార్గాలు, చికిత్స మార్గాలు, రోగ లక్షణాలు లాంటి అంశాలను చర్చించే వేదికగా ప్రతి ఏట 04 ఫిబ్రవరి రోజున "ప్రపంచ క్యాన్సర్ దినం" నిర్వహించుట 2000 సంవత్సరం నుంచి ప్రారంభం అయ్యింది. ప్రపంచ క్యాన్సర్ దినం-2026 ఇతివృత్తంగా "యునైటెడ్ బై యూనిక్(ప్రత్యేకమైన ఐక్యతతో క్యాన్సర్ కట్టడి పోరాటం)" అనే అంశాన్ని తీసుకొని ప్రచారం చేస్తున్నారు. క్యాన్సర్ రాకుండా జాగ్రత్త పడడం, క్యాన్సర్ రోగాన్ని తొలి దశలో గుర్తించి వైద్య చికిత్సలు పొందడం, క్యాన్సర్ వ్యాధి లక్షణాలు లాంటి అంశాలను ప్రపంచ మానవాళికి చేర్చడానికి విశ్వవ్యాప్తంగా ఐక్య పోరాటం చేయడమే ఉత్తమ మార్గమని నిర్ణయించడం సముచితంగా ఉన్నది.

క్యాన్సర్ వ్యాధి రావడానికి ముఖ్య కారణాలుగా జన్యు మార్పులు, అనువంశిక మార్గాలు, పొర తాగడం, అధిక ఆల్కహాల్ సేవనం, స్థూలకాయం, పర్యావరణ కాలుష్యం, ప్రమాదకర రసాయనాలతో పని చేయడం, రేడియోషన్‌కు గురి కావడం, ప్రాసెస్డ్ ఫుడ్, శారీరక వ్యాయామం కొరవడడం, నిశ్చల జీవనశైలి, ఆలస్యంగా గుర్తించడం, అవగాహన లోపం, పేదరికం, సూర్యకిరణాల్లో అతినీలలోహిత కిరణాలకు గురి కావడం లాంటివి పేర్కొనబడినవి. క్యాన్సర్ వ్యాధి రోగ లక్షణాల్లో గడ్డలు లేదా ట్యూమర్స్ ఏర్పడడం, బరువు తగ్గడం, రక్తస్రావం కలగడం, అలసట, చర్మ మార్పులు, దగ్గు, మలబద్ధకం, మింగడంలో అసౌకర్యం, గురక, అజీర్ణం, జ్వరం, రక్తహీనత, సంతానోత్పత్తి సమస్యలు, చమట పట్టడం, దురలవాట్లు, కుటుంబ చరిత్ర, నిరక్షరాస్యత లాంటివి వస్తాయి. క్యాన్సర్ నిర్ధారణలో రక్త పరీక్షలు, ఇమేజింగ్ పరీక్షలు, ఎండోస్కాపీ లాంటివి వినియోగించబడుతున్నాయి. క్యాన్సర్ చికిత్సలో సర్జరీ, కీమోథెరపీ, రేడియోథెరపీ, ఇమ్యూనోథెరపీ, టార్గెటెడ్ థెరపీ, హార్మోన్ థెరపీ, స్టెమ్ సెల్ ట్రాన్స్‌ప్లాంట్ లాంటి విధానాలు అందుబాటులో ఉన్నాయి. క్యాన్సర్ రాకుండా చూసుకోవలసి జాగ్రత్తల్లో పోషకాహారం తీసుకోవడం, తరుచుగా పరీక్షలు చేయించుకోవడం, శరీర బరువు నియంత్రణలో ఉంచుకోవడం, ఆల్కహాల్‌కు దూరంగా ఉండడం, పొగాకు ఉత్పత్తులకు చరమగీతం పాడడం, శారీరక వ్యాయామం, టీకాలు తీసుకోవడం, ఇన్‌ఫెక్షన్ కాకుండా చూసుకోవడం, చురుకైన దిన చర్య పాటించడం, క్యాన్సర్ రిస్కులకు దూరంగా ఉండడం, సూర్యుడి అతినీలలోహిత కిరణాలు సోకకుండా జాగ్రత్త పడడం

లాంటివి తప్పనిసరిగా పాటించాలి. భారత్‌లో క్యాన్సర్ వ్యాధి 12 శాతం నుంచి 18 శాతం వరకు పెరగడం గమనించారు. మన దేశంలో క్యాన్సర్ వ్యాధిని ముదిరిన తర్వాత గుర్తించడం జరుగుతున్నందున క్యాన్సర్ కారణ మరణాలు అధికంగా నమోదు అవుతున్నాయి. భారతీయుల జీవిత కాలంలో ప్రతి 9 మందిలో ఒక్కరికి క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు జరుగుతున్నాయి. క్యాన్సర్ బూతం కోరలు చాచడంతో భారత వైద్య ఆరోగ్య శాఖకు సవాళ్లు క్రమంగా పెరుగుతున్నాయి. భారత్‌లో ఐదేళ్ల పాటు గర్భాశయ క్యాన్సర్ వ్యాధి చికిత్స రేటు 51.7 శాతం, రొమ్ము క్యాన్సర్ 66.4 శాతంగా నమోదు అవుతున్నది. అన్ని రకాల క్యాన్సర్లలో ఊపిరితిత్తులు, గర్భాశయ, పాంక్రియాటిక్ క్యాన్సర్లు అతి ప్రమాదకరమైనవిగా గుర్తించబడినవి. క్యాన్సర్ రోగులకు చికిత్సలు చేస్తున్న ఆంకాలజీ వైద్యులు, రేడియాలజిస్టులు, సర్జన్లు, ప్యాథాలజిస్టులు, ఆంకాలజీ నర్సుల సేవలకు కృతజ్ఞతలు తెలిపే సందర్భంగా కూడా ప్రపంచ క్యాన్సర్ దినం వేదికలు ఉపయోగపడాలి. నిరక్షరాస్యత, పేదరికం, పోషకాహారలోపం లాంటి కారణాలతో మన దేశంలో క్యాన్సర్ అతిగా ప్రబలుతున్నందున ప్రతి ఒక్కరు దీని పట్ల అవగాహన కలిగి ఉండడం, అవగాహన కల్పించడం నిరంతరం జరగాలి. క్యాన్సర్ రోగులు లేని భారతాన్ని నిర్మించే కృషి చేయాలి.

## లద్దాఖ్‌పై చర్చంటే వెనుకడుగు ఎందుకు.. కేంద్రానికి రాహుల్ గాంధీ సూటి ప్రశ్న



**హైదరాబాద్ పెన్ పవర్:** న్యూఢిల్లీ: పొరుగు దేశం చైనాతో సరిహద్దు వివాదంపై రాహుల్ గాంధీ మరోసారి లోక్‌సభ (ఒనీని రాజీఎష్ట్రజీ)లో గళమెత్తారు. ఈ సందర్భంగా ఇవాళ ఆయన మాట్లాడుతూ.. మాజీ ఆర్మీ చీఫ్ జనరల్ నరవణే రాసిన 'ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ' అనే పుస్తకంలోని అంశాలను సభలో మరోసారి ప్రస్తావించారు. నిన్న సభలో తాను చేసిన వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నానని స్పీకర్‌కు తెలిపారు. తాను మాట్లాడుతున్నది స్వప్రయోజనాల కోసం కాదని, దేశ భద్రత గురించేనని రాహుల్ అన్నారు. దీంతో రాహుల్ వ్యాఖ్యలపై ఎన్డీఏ సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. లద్దాఖ్‌లో మన సైనికులు ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారని రాహుల్ గాంధీ కామెంట్ చేశారు. కానీ, లద్దాఖ్‌పై చర్చించేందుకు ప్రభుత్వం ఎందుకు వెనుకాడుతుందో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అనంతరం సీట్ల నుంచి లేచిన కేంద్ర మంత్రులు రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇరు పక్షాల వ్యతిరేక నినాదాలతో లోక్‌సభ దద్దరిల్లింది. ఈ క్రమంలోనే సభలో రాహుల్ గాంధీని మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని విపక్ష సభ్యులు స్పీకర్‌పైకి పేపర్లను చించి విసిరేశారు. దీంతో స్పీకర్ సభను మధ్యాహ్నం 3 గంటల వరకు వాయిదా వేశారు.

## సాయుధ బలగాల మానసిక ఆరోగ్యంపై కేంద్రం కీలక ప్రకటన

**హైదరాబాద్ పెన్ పవర్:** కేంద్ర సాయుధ దళాల మానసిక ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్లు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ ఇవాళ పార్లమెంట్ కు సమాధానం ఇచ్చారు. కేంద్ర సాయుధ పోలీసు దళాలు (అంఖఈబ) మరియు అస్సాం రైఫిల్స్ సిబ్బందికి ప్రతి ఏడాది వార్షిక వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని ఇందులో మానసిక ఆరోగ్య పరీక్షలు కూడా ఉంటాయని తెలిపిపారు. ఇవాళ జీరో అవర్ లో కేంద్ర సాయుధ పోలీసు దళాలు/పోలీస్ సిబ్బందికి మానసిక ఆరోగ్య సదుపాయాలు పొందేందుకు ప్రభుత్వం ఏదైనా వ్యవస్థను రూపొందించిందా? విధి నిర్వహణ సమయంలో ఇలాంటి సిబ్బంది మానసిక ఆరోగ్యంపై అంచనా వేస్తున్నారా అని ఓ సభ్యుడు అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు. మానసిక సమస్యలు ఉన్న సిబ్బందికి సైకియాట్రిస్ట్ ద్వారా చికిత్స, కౌన్సిలింగ్ సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. అవసరమైతే ప్రత్యేక నిపుణుల వద్దకు

చికిత్స కోసం రిఫర్ చేస్తున్నట్లు వెల్లడించారు. అలాగే విధి నిర్వహణ సమయంలో ఉన్నతాధికారులు అధికారులు సిబ్బందితో నిరంతరంగా మమేకమై వారి మానసిక ఆరోగ్యం, శ్రేయస్సును అంచనా వేస్తుంటారని తెలిపారు. సరిపడ విశ్రాంతి లభించేలా డ్యూటీ అవర్స్ ను నియంత్రించడం, మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించడం, వ్యక్తిగత, మానసిక సమస్యలపై నిపుణులతో చర్చలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. అలాగే ధ్యానం, యోగాతో పాటు 'ఆర్ట్ ఆఫ్ లివింగ్' కోర్సులు నిర్వహిస్తున్నట్లు వివరించారు.

## ఆ డీల్‌పై ట్రంప్, మోడీ ట్వీట్లు చేసుకుంటే సరిపోతుందా

**హైదరాబాద్ పెన్ పవర్:** కాంగ్రెస్ సీనియర్ నేత, ఎంపీ శశిథరూర్ యూఎస్-ఇండియా డీల్ పై సెటైర్లు వేశారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్, పీఎం మోడీ పరస్పర కామెంట్లతో ప్రశంసించుకుంటే సరిపోతుందా, ఒప్పందం గురించి ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య దేశంలో ఇది సరైన పద్ధతి కాదని హితవు చెప్పారు. భారతీయ వస్తువులపై 18శాతం టారిఫ్‌లు తగ్గించిన విషయం ఆశాజనకమే కానీ, యూఎస్ డీల్ అంటే స్పష్టంగా వివరించాలని పార్లమెంట్ వద్ద మీడియాతో మాట్లాడారు. ప్రతిపక్షాలు డీల్‌పై క్లారిటీ కోరుతుందని, ఇరుదేశాల ఒప్పందం ఏంటో తమకు తెలియదని, ట్రంప్, మోడీ ఇరువురు కలిసి ట్వీట్లు చేసుకుంటే ఆమోదం పొందినట్లా, ప్రజాస్వామ్య దేశాలంటే ఇదేనా అని ప్రశ్నించారు. పార్లమెంట్ వేదికగా ప్రజలకు ఒప్పందం గురించి వివరించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని చెప్పారు. ఈ ఒప్పందంతో భారత్ వ్యవసాయానికి ఎలాంటి రక్షణలు ఉన్నాయని ప్రశ్నించారు. ఇది వ్యవసాయం కోసమేనని, 500 బిలియన్ డాలర్లు అని ట్రంప్ అంటున్నారు, ఇది శుభవార్త అయితే తాముకు కూడా ఆనందిస్తాం, కానీ యూఎస్-ఇండియా ట్రేడ్ డిల్‌పై తమకు కేంద్రం స్పష్టత ఇవ్వాలని కోరారు.

## చట్టాలను పాటించకపోతే.. దేశం నుంచి వెళ్లిపోండి

**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రైవసీ పాలసీ విషయంలో వాట్సప్ మాతృ సంస్థ మెటా పై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. 'మీరు మా దేశ గోప్యతతో ఆడుకోలేరు. మా డేటాలోని ఒక్క అంకెను కూడా పంచుకోవడానికి మేం అనుమతించం. ఒకవేళ దేశ చట్టాలను పాటించకపోతే భారత్‌ను వీడి వెళ్లొచ్చు' అని భారత ప్రధాన న్యాయమూర్తి (అఎఎ) జస్టిస్ సూర్యకాంత్ హెచ్చరించారు. 2021లో వాట్సప్‌లో గోప్యతా విధానానికి సంబంధించిన ఓ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. తమ వాణిజ్య ప్రయోజనాల కోసం వాట్సప్ వినియోగదారుల డేటాను మెటాతో పంచుకుంటోందని.. ఇది దోపిడీ కిందకే వస్తుందని ప్రభుత్వం తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు తెలిపారు. దీనిపై ప్రధాన న్యాయమూర్తి స్పందిస్తూ.. మెటాను హెచ్చరించారు. కొన్నిసార్లు మెటా విధానాలను అర్థం చేసుకోవడానికి తాము కూడా ఇబ్బందిపడతామన్నారు. ఒకసారి తనకు ఓ వైద్యుడు వాట్సప్‌లో మందుల ప్రిస్క్రిప్షన్ పంపితే.. దానికి సంబంధించిన ప్రకటనలే ఫోన్‌లో కనిపించాయన్నారు.

# అమెరికాతో ట్రేడ్ డీల్.. క్లారిటీ ఇచ్చిన కేంద్రం




**హైదరాబాద్ పెన్ పవర్:** అమెరికాతో భారత్ ట్రేడ్ డీల్ విజయవంతంగా పూర్తిచేయడంతో.. ప్రధాని నరేంద్ర మోదీపై ప్రశంసల జల్లు కురుస్తోంది. ఈ క్రమంలో కేంద్రం ఈ ట్రేడ్ డీల్ పై క్లారిటీ ఇచ్చింది. నిషేధిత దేశాల నుంచి భారత్ ముడిచమురును కొనుగోలు చేయదని స్పష్టం చేసింది. ఈ ఒప్పందంలో భాగంగా వెనిజులాతో సహా ఆంక్షలు లేని దేశాల నుంచి ధరల ఆధారంగా భారత్ ముడి చమురును కొనుగోలు చేస్తూనే ఉంటుందని కూడా తెలిపింది. వెనిజులాపై ఆంక్షలున్న సమయంలో అక్కడి నుంచి ముడిచమురును కొనుగోలు చేయలేదని గుర్తు చేసింది. ఇప్పుడు ఆ ఆంక్షలు తొలగించిన నేపథ్యంలో మళ్లీ ముడిచమురు కొనుగోలును ప్రారంభిస్తామని కేంద్రం వెల్లడించింది. ఇంధన కొనుగోళ్లలో ఎప్పటికీ ప్రజల ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇస్తామని కేంద్రం స్పష్టం చేసింది. అలాగే దేశ రైతుల ప్రయోజనాల విషయంలో ఎట్టిపరిస్థితుల్లోనూ రాజీపడే ప్రసక్తే లేదని వెల్లడించింది. దేశ వ్యవసాయం, పాడిశ్రమలను కాపాడుకుంటామని, అది తమ బాధ్యత అని కేంద్రం పేర్కొంది. భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం దేశ రైతుల ప్రయోజనాలకు ఎలాంటి భంగం కలిగించదని కేంద్ర ప్రభుత్వ ఉన్నత వర్గాలు వెల్లడించాయి. భారత్ – అమెరికా ట్రేడ్ డీల్ ద్వార్ ద్వైపాక్షిక వాణిజ్యం భవిష్యత్తులో లక్ష్యంగా పెట్టుకున్న 500 బిలియన్ డాలర్ల స్థాయికి చేరే అవకాశం ఉన్నట్లు కేంద్ర వర్గాలు వెల్లడించాయి. అమెరికాతో భారత్ ఆర్థిక సంబంధాలను ఎప్పుకప్పుడు బలోపేతం చేస్తూనే ఉంటుందని, దేశీయ ప్రయోజనాలను కాపాడుకోవడమే దీని ప్రధాన లక్ష్యమని పేర్కొన్నాయి. ట్రేడ్ డీల్ అమలు విధానాన్ని త్వరలోనే పూర్తి వివరాలతో వెల్లడిస్తామని కేంద్రవర్గాలు తెలిపాయి.

# భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం.. రాజ్యసభలో జేపీ నడ్డా కీలక ప్రకటన



**హైదరాబాద్ పెన్ పవర్:** గత 9 నెలలుగా నెలకొన్న వివాదానికి తెరదించుతూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఎక్స్ వేదిక సంచలన ప్రకటన చేశారు. భారత్-అమెరికా మధ్య ట్రేడ్ ఒప్పందం కుదిరిందని, భారత్ నుంచి అమెరికాలోకి దిగుమతి అయ్యే వస్తువులపై 18 శాతం టారిఫ్స్ మాత్రమే విధిస్తామని ప్రకటించారు. ఈ ప్రకటనతో భారత, అమెరికా వ్యాపార వర్గాల్లో నూతన ఉత్సాహాన్ని నింపగా.. భారత పార్లమెంట్‌లో మాత్రం ప్రతిపక్షాల నిరసనకు దారి తీసింది. భారత్– అమెరికా మధ్య కుదిరిన చారిత్రక వాణిజ్య ఒప్పందంపై పార్లమెంట్‌లో చర్చ జరపాలని ప్రతిపక్షాలు చేస్తున్న డిమాండ్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి, రాజ్యసభ పక్ష నేత జేపీ నడ్డా రాజ్యసభ వేదికగా స్పందించారు. ఈ ఒప్పందానికి సంబంధించి ప్రభుత్వం త్వరలోనే ఉభయ సభల్లోనూ సుమోటో ప్రకటన చేయడమే కాకుండా, దానిపై సమగ్ర చర్చకు కూడా సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. సాయంత్రం తర్వాత అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై సుంకాల తగ్గింపు గురించి, ప్రధాని మోడీని తన 'నిజమైన మిత్రుడు' అని పేర్కొంటూ ఎక్స్ వేదికగా చేసిన ట్వీట్లను నడ్డా ప్రస్తావించారు. దీనికి ప్రతిస్పందనగా ప్రధాని మోడీ కూడా ట్రంప్‌కు ధన్యవాదాలు తెలుపుతూ, వాణిజ్య సంబంధాల బలోపేతం పై ట్వీట్ చేశారని ఆయన సభకు వివరించారు. ప్రభుత్వం అన్ని వివరాలను బహిర్గతం చేయడానికి, చర్చకు సిద్ధంగా ఉన్నప్పటికీ, కాంగ్రెస్, ఇండి కూటమి సభ్యులు సభలో ఆందోళన చేయడం సరైన పద్ధతి కాదని ఈ సందర్భంగా జేపీ నడ్డా విమర్శించారు. ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న ఆరోపణలు వారి నిరాశను ప్రతిబింబిస్తున్నాయని ఆయన వ్యాఖ్యానించారు. అలాగే ఒప్పందంలోని ప్రతి చిన్న అంశాన్ని ప్రభుత్వం నేడు సభ ముందు ఉంచుతుందని, కాబట్టి ప్రతిపక్షాలు సహకరించాలని ఆయన కోరారు.

# వాట్సాప్‌కు సుప్రీంకోర్టు వార్నింగ్




**హైదరాబాద్ పెన్ పవర్:** దిగ్గజ టెక్ సంస్థ మెటాపై (ఓవబిజీ) సుప్రీంకోర్టు సీరియస్ అయింది. భారత చట్టాలను పాటించకపోతే దేశం విడిచి వెళ్లిపోవచ్చంటూ ఘాటు వ్యాఖ్యలు చేసింది. వాట్సాప్ గోప్యతా విధానంపై ఇవాళ సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా వాట్సాప్ మాతృసంస్థ మెటాను సీజేఐ జస్టిస్ సూర్యాకాంత్ తీవ్రంగా హెచ్చరించారు.' మా దేశ ప్రజల గోప్యతతో మీరు ఆటలాడలేరు. మా డేటాలో సింగిల్ డిజిట్ కూడా పంచుకునేందుకు మేము అనుమతించమని స్పష్టం చేశారు. భారత చట్టాలను పాటించడం ఇష్టం లేకపోతే ఈ దేశం విడిచిపెట్టవచ్చని సీరియస్ కామెంట్స్ చేశారు. వాట్సాప్ 2021 గోప్యతా విధాన నవీకరణను పరిశీలిస్తూ కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (అఅఎ) నవంబర్ 2024లో జారీ చేసిన ఉత్తర్వుల నుండి ఈ వివాదం తలెత్తింది. మార్కెట్‌లో తన ఆధిపత్యాన్ని ఉపయోగించి వినియోగదారులను కొత్త గోప్యతా విధానాన్ని తప్పనిసరిగా అంగీకరించేలా వాట్సాప్ ఒత్తిడి తీసుకువచ్చిందని సీసీఐ పేర్కొంది. వాట్సాప్ మెసేజింగ్ సేవలను కొనసాగించాలంటే మెటా ఇతర ప్లాట్‌ఫార్మ్‌లతో డేటా పంచుకోవడానికి అనుమతి ఇవ్వాల్సిందేనని వినియోగదారులకు తెలిపిందని సీసీఐ ఆక్షేపించింది. ఈ చర్య పోటీ చట్టానికి విరుద్ధమని భావించి రూ.213 కోట్ల జరిమానా విధిస్తూ ఆదేశించింది. ఈ ఉత్తర్వును మెటా, వాట్సాప్ 2025 జనవరిలో సుప్రీంకోర్టులో సవాలు చేశాయి. 2025 నవంబర్‌లో న్యాయ ట్రైబ్యునల్ వాట్సాప్ డేటా షేరింగ్‌పై ఐదేళ్ల నిషేధాన్ని రద్దు చేసింది. అయితే రూ.213 కోట్ల జరిమానాను మాత్రం యథాతథంగా ఉంచింది. తాజాగా ఇవాళ విచారణ జరిపిన ధర్మాసనం మెటా తీరుపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసింది.

# దేశీయ కరెన్సీ సరికొత్త జోరు.. భారీగా పెరిగిన రూపాయి విలువ

**హైదరాబాద్ పెన్ పవర్:** అంతర్జాతీయ మార్కెట్లో ఒడిదుడుకులు, డాలర్ బలపడటం వంటి కారణాలతో కొంత కాలంగా నెల చూపులు చూసిన రూపాయి విలువ ఈ రోజు భారీగా పెరిగింది. భారత్ –అమెరికా మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందం దేశీయ కరెన్సీకి కొత్త ఊపిరి పోసింది. మంగళవారం ఉదయం ట్రేడింగ్‌లో రూపాయి విలువ అమెరికా డాలర్‌తో పోలిస్తే 119 పైసలు పెరిగి 90.30 వద్ద స్థిరపడింది. అమెరికా విధిస్తున్న సుంకాలను 25 శాతం నుంచి 18 శాతానికి తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయమే ఈ భారీ పెరుగుదలకు ప్రధాన కారణమని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇంటర్‌బ్యాంక్ ఫారిన్ ఎక్స్ఛేంజ్ మార్కెట్‌లో రూపాయి 90.30 వద్ద ప్రారంభమైంది. ఇది సోమవారం నాటి ముగింపు (91.49) కంటే 119 పైసలు ఎక్కువ. సుంకాల తగ్గింపుతో అంతర్జాతీయ మార్కెట్‌లో భారత్ బలోపేతం కావడంతో, విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు తిరిగి భారతీయ మార్కెట్లో పెట్టుబడులు పెట్టే అవకాశం ఉందని ఫారెక్స్ ట్రేడర్లు విశ్లేషిస్తున్నారు. ఈ సానుకూల వార్తతో దేశీయ స్టాక్ మార్కెట్లు కూడా భారీ లాభాల్లో ఉన్నాయి. సెన్సెక్స్ 2,138 పాయింట్లు (2.62%), నిఫ్టీ 607 పాయింట్లు (2.42%) మేర పెరగడంతో రూపాయి విలువ కూడా పెరుగుతున్నట్లు అంచనా వేస్తున్నారు. అమెరికా, భారత్ వాణిజ్య ఒప్పందం తర్వాత అంతర్జాతీయ మార్కెట్లో నెలకొన్న పరిస్థితులపై ఫిన్రెక్స్



ట్రెజరీ అడ్వైజర్స్ ఎల్‌ఎల్పి గ్జిక్యూటివ్ డైరెక్టర్ అనిల్ కుమార్ భన్సాలీ స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "అమెరికా సుంకాలు 18 శాతానికి తగ్గడం భారతీయ ఎగుమతిదారులకు అంతర్జాతీయ స్థాయిలో గొప్ప ఆధిక్యాన్ని అందిస్తుంది" అని తెలిపారు. దాదాపు 9 నెలల నిరీక్షణ తర్వాత వచ్చిన ఈ ఒప్పందం భారత ఆర్థిక వ్యవస్థకు మేలు చేస్తుందని ఆయన పేర్కొన్నారు.

# భారత్‌పై యూఎస్ సుంకాల తగ్గింపు భారీ లాభాల్లో దేశీయ స్టాక్ మార్కెట్లు




**హైదరాబాద్ పెన్ పవర్:** భారత ఆర్థిక వ్యవస్థకు భారీ ఊతమిస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. భారత్ నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై విధిస్తున్న సుంకాలను భారీగా తగ్గిస్తూ చారిత్రాత్మక వాణిజ్య ఒప్పందాన్ని ప్రకటించారు. ప్రధాని నరేంద్ర మోదీతో జరిపిన చర్చల అనంతరం, భారత్‌ను తన గొప్ప స్నేహితుడుగా అభివర్ణిస్తూ ట్రంప్ ఈ డీల్‌ను ఖరారు చేశారు. ఈ పరిణామంతో ఇవాళ భారత స్టాక్ మార్కెట్లు ఒక్కసారిగా రాకెట్‌లా దూసుకుపోయాయి. ట్రంప్ ప్రకటనతో ఇన్వెస్టర్లలో నూతనోత్సాహం నెలకొంది. దీంతో సెన్సెక్స్ ఏకంగా 2,500 పాయింట్లకు పైగా లాభపడి రికార్డు సృష్టించింది. మరోవైపు నిఫ్టీ దాదాపు 760 పాయింట్లకు పైగా ఎగబాకింది. అదేవిధంగా అమెరికాకు ఎగుమతులు చేసే ఎ సర్వీసెస్, ఫార్మా, టెక్స్‌టైల్స్, జెమ్స్, జ్యువెలరీ ఆటోమొబైల్ రంగాల షేర్లు భారీ లాభాలను ఆర్జిస్తున్నాయి. ముఖ్యంగా ఎగుమతిదారుల మధ్య పోటీ పెరగడం వల్ల కార్పొరేట్ ఆదాయాలు వృద్ధి చెందుతాయని ఆర్థిక నిపుణులు భావిస్తున్నారు. కాగా, గతంలో భారత్‌పై 25 శాతంగా సుంకాన్ని 18 శాతానికి తగ్గిస్తున్నట్లుగా అమెరికా ప్రకటించింది. అదేవిధంగా రష్యా నుంచి చమురు కొనుగోళ్ల కారణంగా గతంలో విధించిన అదనపు 25 శాతం శిక్షాత్మక సుంకాన్ని అమెరికా పూర్తిగా తొలగించింది. దీంతో ఎఫెక్టివ్ టారిఫ్ 50 శాతం నుంచి 18 శాతానికి పడిపోయింది. భారత్ ఇకపై రష్యా చమురు కొనుగోళ్లను నిలిపివేసి, అమెరికా, వెనిజులా నుంచి ఇంధనాన్ని దిగుమతి చేసుకోవడానికి అంగీకరించింది. అదేవిధంగా అమెరికా వస్తువులపై భారత్ విధిస్తున్న సుంకాలను కూడా భవిష్యత్తులో జీరోకు తగ్గించేలా రెండు దేశాలు ఒక అవగాహనకు వచ్చాయి.

# అవయవ మార్పిడిలో భారత వైద్య విప్లవం

**హైదరాబాద్ పెన్ పవర్:** ఆధునిక భారత వైద్య చరిత్రలో అవయవ మార్పిడి శాస్త్రం ఒక విప్లవాత్మక మలుపు తిరిగిన ఘట్టంగా నిలిచింది. ముఖ్యంగా మూత్రపిండాల వ్యాధులతో బాధపడే లక్షలాది రోగులకు కొత్త జీవనావకాశాలను కల్పించిన కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స రంగంలో భారత దేశానికి అంతర్జాతీయ గుర్తింపును తెచ్చిన మహోన్నత వైద్య శాస్త్రవేత్తల్లో డాక్టర్ రాజ్‌వీర్ సింగ్ యాదవ్ అగ్రగణ్యుడు. ఆయన చేసిన కృషి కేవలం ఒక శస్త్రచికిత్స విజయానికి పరిమితం కాకుండా, భారత వైద్య విజ్ఞానాన్ని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లిన చారిత్రక అధ్యాయంగా నిలుస్తుంది. ఆర్. వి. ఎస్. యాదవ్ 1937 జూలై 27న ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని బదౌన్ జిల్లా నౌలిహరనాథ్పూర్ గ్రామంలో జన్మించారు. సాధారణ గ్రామీణ నేపథ్యం నుంచి వచ్చినప్పటికీ, విద్య పట్ల అపారమైన ఆసక్తి, మానవ సేవ పట్ల గాఢమైన నిబద్ధత ఆయన జీవిత దిశను నిర్ణయించాయి. లక్నో విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని ప్రతిష్ఠాత్మక కింగ్ జార్జ్ మెడికల్ కాలేజీలో వైద్య విద్యను అభ్యసించిన ఆయన 1961లో ఎంబీబీఎస్ పూర్తి చేసి, 1964లో ఎంఎస్ (సర్జరీ) పట్టాను పొందారు. శస్త్ర చికిత్సలో ప్రావీణ్యం సాధించాలన్న ఆకాంక్షతో అంతర్జాతీయ స్థాయిలో మరింత శిక్షణ పొందిన ఆయన 1974లో ఇంటర్నేషనల్ కాలేజ్ ఆఫ్ సర్జన్స్ నుంచి ఎఫ్ఐసిఎస్ (జనరల్ సర్జరీ), 1977లో అమెరికన్ కాలేజ్ ఆఫ్ సర్జన్స్ నుంచి ఎఫ్ఎసిఎస్ (సాధారణ శస్త్రచికిత్స) వంటి ప్రతిష్ఠాత్మక గౌరవాలను అందుకున్నారు. వైద్య వృత్తిలో ప్రారంభ దశ నుంచే యాదవ్ సంప్రదాయ శస్త్రచికిత్సలకు మాత్రమే పరిమితం కాకుండా, అప్పటివరకు భారతదేశంలో అరుదుగా చర్చకు వచ్చిన అవయవ మార్పిడి శాస్త్రంపై దృష్టి సారించారు. మూత్రపిండాల వైఫల్యం కారణంగా ప్రతీ ఏడాది వేలాది మంది రోగులు ప్రాణాలు కోల్పోతున్న వాస్తవం ఆయనను తీవ్రంగా కలిచివేసింది. డయాలిసిస్ వంటి చికిత్సలు తాత్కాలిక ఉపశమనాన్ని మాత్రమే అందిస్తుండగా, శాశ్వత పరిష్కారంగా కిడ్నీ మార్పిడి అవసరమని ఆయన స్పష్టంగా గ్రహించారు. అయితే అప్పటి భారత వైద్య వ్యవస్థలో సాంకేతిక పరిమితులు, శిక్షణా లోపాలు, నైతిక సందేహాలు ఈ రంగ అభివృద్ధికి ప్రధాన అడ్డంకులుగా నిలిచాయి. ఈ పరిస్థితుల మధ్యనే 1973లో చండీగఢ్‌లోని పోస్ట్ గ్రాడ్యుయేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (పీజీఐఎంఈఆర్)లో డాక్టర్ రాజ్ వీర్ సింగ్ యాదవ్ భారతదేశంలో మొట్టమొదటి విజయవంతమైన మూత్రపిండ మార్పిడి శస్త్రచికిత్సను నిర్వహించారు. ఇది భారత వైద్య

చరిత్రలో ఒక మైలురాయి. అప్పటివరకు విదేశీ వైద్య సంస్థలకే పరిమితమైన ఈ క్లిష్టమైన శస్త్రచికిత్సను దేశీయ స్థాయిలో సాధించడం ద్వారా ఆయన లక్షలాది భారతీయులకు ఆశాజ్యోతిని వెలిగించారు. ఈ విజయం భారతదేశంలో అవయవ మార్పిడి కార్యక్రమాలకు పునాది వేసింది. కిడ్నీ మార్పిడిలో సాధించిన విజయంతో యాదవ్ అక్కడితో ఆగలేదు. మూత్రపిండాల సంబంధిత జన్యు లోపాలతో గర్భస్థ శిశువులు ఎదుర్కొనే సమస్యలపై ఆయన దృష్టి మరింత కేంద్రీకృతమైంది. ద గర్భంలోనే కిడ్నీలు సరిగా అభివృద్ధి చెందకపోవడం, జన్మించిన వెంటనే తీవ్రమైన మూత్రపిండ వైఫల్యానికి దారితీసే పరిస్థితులు అనేక కుటుంబాలను విషాదంలో ముంచుతున్నాయి. ఈ సమస్యలకు పుట్టిన తర్వాత చేసే చికిత్సలు పరిమిత ఫలితాలే ఇస్తున్నాయని గ్రహించిన యాదవ్, గర్భస్థ దశలోనే శస్త్రచికిత్స ద్వారా జోక్యం చేసుకునే అవకాశాలను పరిశీలించడం ప్రారంభించారు. ఇదే సందర్భంలో ఆయన చేసిన పరిశోధనలు మూత్ర పిండ మార్పిడీ లేదా ఫీటల్ కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ అనే విప్లవాత్మక భావనకు దారి తీశాయి. గర్భస్థ శిశువుపై శస్త్రచికిత్స చేయడం అనేది అత్యంత సున్నితమైన ప్రక్రియ. ఇది కేవలం శస్త్ర నైపుణ్యమే కాకుండా భ్రూణ విజ్ఞానం, ఇమ్యూనాలజీ, జన్యు వైద్య శాస్త్రం, ప్రసూతి వైద్యం వంటి అనేక విభాగాల సమన్వయాన్ని కోరుతుంది. యాదవ్ ఈ అన్ని రంగాలను సమగ్రంగా అధ్యయనం చేసి, శాస్త్రీయంగా సాధ్యమైన మార్గాలను అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర పోషించారు. మూత్ర పిండ మార్పిడీ శస్త్రచికిత్స లక్ష్యం గర్భంలోనే శిశువు మూత్రపిండాల పనితీరును ప్రారంభించడం లేదా కనీసం ప్రాణాపాయ స్థితిని నివారించడం. పుట్టిన వెంటనే డయాలిసిస్ వంటి కఠిన చికిత్సలకు లోనవ్వాల్సిన పరిస్థితిని తగ్గించడం, శిశువు సాధారణ శారీరక అభివృద్ధికి అవకాశం కల్పించడం ఈ విధానంతో సాధ్యమవుతుందని ఆయన పరిశోధనలు సూచించాయి. ఈ ఆలోచన అప్పటి వైద్య ప్రపంచంలో విస్తృత చర్చకు దారితీసింది. యాదవ్ చేసిన కృషిలో మరో ముఖ్యమైన అంశం వైద్య నైతికత. గర్భస్థ శిశువుపై శస్త్రచికిత్స చేయడం తల్లి ఆరోగ్యం, శిశువు భవిష్యత్తు వంటి అంశాలతో ముడిపడి ఉన్న సున్నితమైన విషయం. అందువల్ల చికిత్స ప్రయోజనాలు, ప్రమాదాలు, విజయావకాశాలను శాస్త్రీయంగా అంచనా వేసిన తర్వాత మాత్రమే ఈ విధానాలను అనుసరించాలని ఆయన స్పష్టంగా పేర్కొన్నారు.

ఈ బాధ్యతాయుత దృక్పథమే ఆయనను కేవలం శస్త్రచికిత్స నిపుణుడిగా కాకుండా మానవతా విలువలతో కూడిన వైద్య శాస్త్రవేత్తగా నిలిపింది. డాక్టర్ రాజ్ వీర్ సింగ్ యాదవ్ చేసిన సేవలకు గుర్తింపుగా 1982లో అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ ఆయనకు పద్మశ్రీ అవార్డును ప్రదానం చేశారు. ఆయన భారతదేశంలో మొదటి మూత్రపిండ మార్పిడి శస్త్రవైద్యుడిగా ఈ గౌరవాన్ని అందుకోవడం మరో చారిత్రక ఘట్టం. ఇది ఆయన వ్యక్తిగత విజయం మాత్రమే కాకుండా భారత వైద్య శాస్త్రానికి దక్కిన గౌరవంగా భావించబడింది.


వైద్య రంగంలో ఆయన ప్రతిష్ఠ అంతర్జాతీయ స్థాయికి చేరుకుంది. వరుసగా ముగ్గురు భారత రాష్ట్రపతులు? డాక్టర్ నీలం సంజీవ రెడ్డి, జ్ఞానీజైల్ సింగ్, ఆర్. వెంకట రామన్‌లకు గౌరవ శస్త్ర వైద్యుడిగా సేవలందించడం ఆయనపై దేశం ఉంచిన విశ్వాసానికి నిదర్శనం. ఈ బాధ్యతల్లో ఆయన అత్యున్నత వృత్తి నైపుణ్యాన్ని, నైతిక విలువలను పాటిస్తూ ఆదర్శంగా నిలిచారు. 2006 ఫిబ్రవరి 4న ఆయన ఈ లోకాన్ని వదిలి వెళ్ళారు. మొత్తానికి డాక్టర్ రాజ్ వీర్ సింగ్ యాదవ్ జీవితం భారత వైద్య విజ్ఞానంలో ఒక ప్రేరణాత్మక అధ్యాయం. మూత్రపిండ మార్పిడి శస్త్రచికిత్సను భారతదేశంలో సాధ్యంగా మార్చిన విజ్ఞానిగా, ఫీటల్ కిడ్నీ మార్పిడీ వంటి అత్యాధునిక ఆలోచనలకు బాటలు వేసిన శాస్త్రవేత్తగా ఆయన చేసిన కృషి తరతరాల వైద్యులకు మార్గదర్శకంగా నిలుస్తుంది. మానవ జీవితాన్ని కాపాడాలన్న సంకల్పం, శాస్త్రీయ దృష్టి, నైతిక బాధ్యత? ఈ మూడు సమన్వయంతో ముందుకు సాగిన ఆయన ప్రయాణం భారత వైద్య చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది.

# 30 నిమిషాలు ఇలా నడిస్తే శరీరంలో జరిగే మార్పులు ఊహించలేరు



మనమందరం ఏదో ఒక సమయంలో అనుకుంటాం..నేను రేపు ఖచ్చితంగా జిమ్‌కి వెళ్తాను, లేదంటే వ్యాయామం చేస్తాను అని. కానీ ఉదయం నిద్రలేమి, చలి వాతావరణం, అత్యవసర పనులు లేదంటే, మరితనం కారణంగా ఆ వాయిదా వేయబడుతుంది. అటువంటి పరిస్థితిలో ఒక సులభమైన మార్గం ఉంది..జిమ్‌ను వదిలేసి నడవడం ప్రారంభించండి. కానీ గుర్తుంచుకోండి, ఇది కేవలం తీరికగా నడవడం కాదు. మీరు నిజంగా దాని ప్రయోజనాలను కోరుకుంటే, మీరు ప్రతిరోజూ గంటకు సుమారు 5 కిలోమీటర్ల వేగంతో 30 నిమిషాలు నడవాలి. ఇది కేవలం నడవడం మాత్రమే కాదు, సరిగ్గా నడవడం కూడా ముఖ్యం. చాలా మంది నేను రోజంతా నడుస్తాను అని అంటారు. కానీ ఇంటి పనులు చేయడం, దుకాణానికి వెళ్లడం లేదా ఆఫీసు చుట్టూ తిరగడం వ్యాయామం కాదు. ఫిట్‌నెస్ నడక భిన్నంగా ఉంటుంది. ఇందులో కొంచెం వేగవంతమైన వాకింగ్, లోతైన శ్వాస, శరీరం వెడెక్కాల్సి ఉంటుంది. గంటకు 5 కి.మీ వేగంతో నడవడం వల్ల హృదయ స్పందన రేటు సరైన స్థాయికి పెరుగుతుంది. ఇది మధ్యస్థ స్థాయి. ఇక్కడ శరీరం కొవ్వును కాల్చడం, శక్తిని పెంచడం ప్రారంభిస్తుంది. ఇది కేవలం నడవడం మాత్రమే కాదు, సరిగ్గా నడవడం కూడా ముఖ్యం. చాలా మంది నేను రోజంతా నడుస్తాను అని అంటారు. కానీ ఇంటి పనులు చేయడం, దుకాణానికి వెళ్లడం లేదా ఆఫీసు చుట్టూ తిరగడం వ్యాయామం కాదు. ఫిట్‌నెస్ నడక భిన్నంగా ఉంటుంది. ఇందులో కొంచెం వేగవంతమైన వాకింగ్, లోతైన శ్వాస, శరీరం వెడెక్కాల్సి ఉంటుంది. గంటకు 5 కి.మీ వేగంతో నడవడం వల్ల హృదయ స్పందన రేటు సరైన స్థాయికి పెరుగుతుంది. ఇది మధ్యస్థ స్థాయి. ఇక్కడ శరీరం కొవ్వును కాల్చడం, శక్తిని పెంచడం ప్రారంభిస్తుంది. అడపాదడపా నడవడం వల్ల ప్రయోజనాలను తగ్గిస్తుంది. మీరు 30 నిమిషాలు బయట ఉండి, మధ్యలో మీ ఫోన్ చూసుకున్నారనుకుందాం, ఎవరితోనైనా మాట్లాడటానికి ఆగినారనుకుందాం లేదా ట్రాఫిక్ సిగ్నల్ వద్ద ఎక్కువసేపు వేచి ఉన్నారనుకుందాం, అప్పుడు శరీరం చేసిన కృషి మళ్లీ మళ్లీ రీసెట్ అవుతుంది. ఫిట్‌నెస్ కోసం స్థిరమైన కదలిక చాలా అవసరం. మీరు ఆగకుండా కదిలినప్పుడు, మీ గుండె, ఊపిరితిత్తులు, కండరాలు ఒక లయలో పనిచేస్తాయి. ఈ స్థిరత్వం నిజమైన ప్రయోజనాలను అందిస్తుంది. మీ వేగం సరైనదని ఎలా అర్థం చేసుకోవాలి?: దీని గురించి పెద్దగా సాంకేతికంగా ఆలోచించాల్సిన అవసరం లేదు. ఒక సాధారణ నియమాన్ని గుర్తుంచుకోండి. మీరు 30 నిమిషాల్లో 2.5 కిలోమీటర్లు నడిస్తే, మీ వేగం సరైనది. ఈ వేగంతో, మీ శరీరం ఐదు నిమిషాల తర్వాత చురుగ్గా అనిపించడం ప్రారంభిస్తుంది. సరైన స్థలం, సరైన సమయాన్ని ఎంచుకోవడం ముఖ్యం. మీరు ప్రతి రెండు నిమిషాలకు ఆపవలసి వస్తే, మీరు వేగాన్ని కోల్పోతారు. కాబట్టి, నడవడానికి ప్రయత్నించండి. ఏదైనా పార్క్, లేదంటే, కాలనీలోని ప్రశాంతమైన వీధి లేదా పొడవైన కాలిబాటను ఎంచుకోండి. ట్రాఫిక్ తక్కువగా ఉన్న సమయాన్ని ఎంచుకోండి. ప్రతిరోజూ ఒకే సమయంలో నడవండి, ఉదాహరణకు ఉదయం లేదా సాయంత్రం. అది మీ దినచర్యలో భాగమైనప్పుడు, సాకులు తగ్గుతాయి. నడుస్తున్నప్పుడు మీ మొబైల్‌ను దూరంగా ఉంచండి. ప్రతి ఫోన్ నోటిఫికేషన్ కోసం వేచి ఉండటం వల్ల మీ వ్యాయామం పాడవుతుంది. అందువల్ల ఫోన్ ని సైలెంట్‌లో పెట్టండి. సమయం చూడటానికి మీ వాచ్ లేదా ఫిట్‌నెస్ బ్యాండ్‌ని చూడండి. మీ నడక తర్వాత కాల్స్ లేదా సందేశాలకు సమాధానం ఇవ్వండి. ఈ 30 నిమిషాలు మీ శరీరానికి, మనసుకు మాత్రమే ఉపయోగపడాలి. జిమ్ కంటే వాకింగ్ ఎందుకు మంచి ప్రత్యామ్నాయం అవుతుంది..? చురుకైన నడక గుండెను బలపరుస్తుంది. బరువును నిర్వహించడంలో సహాయపడుతుంది. మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది. క్రమం తప్పకుండా వేగంగా నడటం వల్ల కేలరీలు బర్న్ అవుతాయి. రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. ఒత్తిడి తగ్గుతుంది. అత్యుత్తమమైన విషయం ఏమిటంటే ఇది సులభం, ఉచితం, ఎక్కడైనా చేయవచ్చు.


# రోజూ గ్లాస్ ఆరెంజ్ జ్యూస్ తాగితే శరీరంలో జరిగే మార్పులు



ఆరెంజ్ జ్యూస్ తాగడం వల్ల మన ఆరోగ్యానికి అనేక రకాల ప్రయోజనాలు ఉన్నాయి. ఇది తక్షణ శక్తిని అందించడంలో సూపర్‌గా పనిచేస్తుంది. అందుకే చాలా మంది ఈ జ్యూస్‌ను తాగేందుకు ఇష్టపడుతారు. నారింజ రసాన్ని తాగేందుకు చాలా మంది ఇష్టపడుతారు. ఎందుకంటే ఇది ఉప్పుగా, తీపిగా రుచికి చాలా అద్భుతంగా ఉంటుంది. అలాగే తక్షణ శక్తిని కూడా అందిస్తుంది. అయితే కొన్నాళ్లుగా చాలా మంది వెల్నెస్ ఔత్సాహికులు ఈ జ్యూస్‌ను పక్కపెట్టారు. ఎందుకంటే జ్యూస్‌లు అనేవి రిఫ్రెషింగ్‌గా ఉన్నప్పటికీ, మొత్తం పండ్లు అందించే ప్రయోజనాలను మాత్రం ఇవ్వలేవు. జ్యూస్ చేసే క్రమంలో మనం పండ్ల తొక్క, గుజ్జును తొలగించడం వల్ల వాటిలో ఉండే ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లను కోల్పోతాము. అలా ఫైబర్ లేని జ్యూస్ తాగినప్పుడు రక్తంలో షుగర్ లెవెల్స్‌లో హెచ్చుతగ్గులు ఏర్పడవచ్చు. అలాగే ఇది ఆకలి పెరగడానికి కారణం కావచ్చు. నిజానికి, వాణిజ్యపరంగా లభించే అనేక పండ్ల రసాలలో రుచిని పెంచేందుకు అదనపు చక్కెరలు యాడ్ చేస్తారు. వీటి కారణంగా ఊబకాయం, టైప్ 2 డయాబెటిస్‌తో సహా వివిధ ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. అయితే ఒక గ్లాసు నారింజ రసం తయారు చేయడానికి దాదాపు 2-5 నారింజ పండ్లు అవసరం పడుతుంది. దీని నుంచి ఎక్కువ కేలరీల కలిగిన జ్యూస్‌ను తీయవచ్చు. కానీ ఈ జ్యూస్‌లో మొత్తం పండులో ఉండే ఫైబర్, పోషకాలు మాత్రం ఉండవు. అయినప్పటికీ క్రమం తప్పకుండా నారింజ జ్యూస్ తాగడం వల్ల రక్తపోటును తగ్గించడం, శరీరంలో మంటను తగ్గించడం, గుండె ఆరోగ్యాన్ని పెంచడం గుండె జబ్బులు, మధుమేహం, అనేక దీర్ఘకాలిక అనారోగ్యాలు చాలా వరకు ఆక్సీకరణ ఒత్తిడి కారణంగా వస్తాయి. అయితే 100 శాతం ఆరెంజ్ జ్యూస్‌లో ఉండే యాంటీఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ సమ్మేళనాలు ఇంటర్‌లుకిన్-6 వంటి తక్కువ స్థాయి శోథ మార్కర్లతో సంబంధం కలిగి ఉండి.. ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. అధిక కొలెస్ట్రాల్ లేదా ట్రైగ్లిజరైడ్స్ ఉన్న వ్యక్తులపై చేసిన ఒక ప్రయోగంలో 90 రోజుల పాటు ఆరెంజ్ జ్యూస్ తీసుకోవడం వల్ల యాంటీఆక్సిడెంట్ సామర్థ్యం పెరిగి, లిపిడ్ పెరాక్సిడేషన్ తగ్గింది. ఈ యాంటీఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ ప్రభావాలు రక్త నాళాలను రక్షించడంలో సహాయపడతాయి. అలాగే హృదయ, జీవక్రియ వ్యాధుల దీర్ఘకాలిక ప్రమాదాన్ని తగ్గిస్తాయి.

# సంతాన సామర్థ్యాన్ని పెంచే పండ్లు

ఉరుకులు పరుగులు ఆధునిక జీవితంలో చాలా మంది ఫెర్టిలిటీ సమస్య (సంతానలేమి)తో బాధపడుతున్నారు. చాలామంది పెళ్లైన కొన్నేళ్లకు కూడా పిల్లలు కలగకపోవడం.. లేదా ఇతర అనారోగ్య సమస్యలు.. లాంటి పరిస్థితులను ఎదుర్కొంటున్నారు.. అయితే.. కొన్ని సహజ సిద్ధమైన పండ్లతో కూడా స్టామినాను పెంచుకోవచ్చని.. వంధత్వాన్ని దూరం చేసుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఉరుకులు పరుగులు ఆధునిక జీవితంలో చాలా మంది ఫెర్టిలిటీ సమస్య (సంతానలేమి)తో బాధపడుతున్నారు. చాలామంది పెళ్లైన కొన్నేళ్లకు కూడా పిల్లలు కలగకపోవడం.. లేదా ఇతర అనారోగ్య సమస్యలు.. లాంటి పరిస్థితులను ఎదుర్కొంటున్నారు.. ఫెర్టిలిటీ అంటే పిల్లలను కనే సహజ సామర్థ్యం.. సంతానలేమి (ఇన్ ఫెర్టిలిటీ) అంటే.. పెళ్లైన ఒక సంవత్సరం లేదా అంతకంటే ఎక్కువ కాలం పాటు గర్భనిరోధక సాధనాలు వాడకుండా క్రమబద్ధమైన శారీరక కలయిక ఉన్నపటికీ గర్భం దాల్చకపోవడం.. ఇది స్త్రీ లేదా పురుషులలో.. లేదా ఇద్దరిలో ఏదో ఒక లోపం ఉండవచ్చు.. వయస్సు, వంధత్వం, జీవనశైలి, ఆహారం, వైద్య పరిస్థితులు సంతానోత్పత్తిని ప్రభావితం చేస్తాయని వైద్య నిపుణులు చెబుతున్నారు.. వంధత్వంతోపాటు.. పురుషులలో వీర్యకణాల లోపం, స్త్రీలలో అండాల ఉత్పత్తి లోపం వంటివి ప్రధాన కారణాలని చెబుతున్నారు. అయితే.. కొన్ని సహజ సిద్ధమైన పండ్లతో కూడా స్టామినాను పెంచుకోవచ్చని.. వంధత్వాన్ని దూరం చేసుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఈ పండ్లతో ఫెర్టిలిటీ సామర్థ్యం పెరుగుతుందని పేర్కొంటున్నారు. అవకాడో: ఆరోగ్యకరమైన కొవ్వులు, విటమిన్ ఇ, ఫోలేట్‌తో నిండి ఉంటుంది.. ఇది అండాల నాణ్యతను, స్పెర్మ్ నాణ్యతను మెరుగు చేస్తుంది. బ్లూ బెర్రీస్: వీటిలోని ఆంథోసైనిన్ వంటి శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు.. ఫ్రీ రాడికల్స్ నుంచి గర్భాశయం, శుక్రకణాలను రక్షిస్తాయి. దానిమ్మ: విటమిన్ సీ, ఫోలేట్ వంటి పోషకాలతో టెస్టోస్టెరాన్ స్థాయిలను పెంచి, స్పెర్మ్ నాణ్యతను మెరుగుపరుస్తుంది. నారింజ: విటమిన్ సీతో నిండి, శరీరంలో ఆక్సిడేటివ్ స్ట్రెస్‌ను తగ్గిస్తుంది.. ఇంకా శక్తిని పెంచుతుంది. అరటిపండు: విటమిన్ ః6 వల్ల హార్మోన్ల సమతుల్యాన్ని ఉంచి సంతాన ఆరోగ్యానికి సహాయపడుతుంది. కివీ: కివీలోని విటమిన్ సీ, ఈ.. శరీరంలో ఫెర్టిలిటీకి అవసరమైన పోషకాలను అందిస్తాయి.. జామపండు: పోషకాలతో నిండి ఉన్న జామ.. అండాలు, స్పెర్మ్ నాణ్యతను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. స్ట్రాబెర్రీస్: యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉండి శరీరంలోని ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించి ఫెర్టిలిటీని మెరుగుపరుస్తాయి. టమాటా: లైకోపీన్‌తో నిండి ఉంది.. ఇది శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌గా పని చేసి స్పెర్మ్ నాణ్యతకు మేలు చేస్తుంది. ఈ పండ్లు సంతాన సామర్థ్యాన్ని పెంచుతాయి.. అయితే.. ముఖ్యంగా ఆరోగ్యకరమైన ఆహారం, ధూమపానం, మద్యపానానికి దూరంగా ఉండటం, సరైన సమయంలో వైద్యులను సంప్రదించడం ద్వారా సంతానోత్పత్తిని కాపాడుకోవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఏమైనా సమస్యలుంటే.. ఆరోగ్య నిపుణులను సంప్రదించి వారు చెప్పిన విధంగా చికిత్స పొందడం ఉత్తమం..



# కర్పూరం, నాఫ్తలీన్ బాల్స్ ఆరోగ్యానికి ఏది మంచిది?



బలమైన వాసన ఉన్న ఏదైనా మంచిదని, సురక్షితమని ప్రజలు తరచుగా అనుకుంటారు. కానీ నిజం ఏమిటంటే బలమైన వాసన అంటే గాలిలో రసాయనం ఉందని అర్థం. ఈ గాలి కీటకాలను మాత్రమే ప్రభావితం చేయదు. చాలా మంది ఇళ్లల్లో కర్పూరం, నాఫ్తలీన్ బంతులు వాడుతుంటారు. ఇంట్లో కీటకాల కోసం వాడుతుంటారు. ఇవి ఇంట్లో ఒక వింతైన, బలమైన వాసన వస్తుంటుంది. ఇది చాలా సాధారణమైనదిగా పరిగణిస్తారు. ఈ రోజుల్లో ప్రజలు దీనిని తేలికగా తీసుకుంటారు. ఈ వాసన కీటకాల నుండి రక్షించడానికి బట్టలలో ఉంచిన కర్పూరం లేదా నాఫ్తలీన్ బంతుల నుండి వస్తుంది. ఈ కీటకాల రక్షణ పద్ధతి దశాబ్దాలుగా ఉపయోగిస్తున్నారు. ఇప్పటికీ చాలా మంది ఇళ్లల్లో వాడుతుంటారు. ఈ నాఫ్తలీన్, కర్పూరం కీటకాలను చంపడమే కాకుండా, వాటి పొగ లేదా వాసన మీ ముక్కు ఊపిరితిత్తులు, కళ్ళను కూడా ప్రభావితం చేస్తాయి. కర్పూరం, నాఫ్తలీన్ బంతులను అల్మారాలో గానీ, బీరువాలో, ఇంట్లో ఇతర మూలాల్లో ఉంచుతారు. ఎందుకంటే ఈ రెండూ కీటకాలను తరిమివేస్తాయి. బట్టలు దుర్వాసన రానివ్వవు. ఇది కాకుండా అల్మారా, బీరువాలలో నిల్వ చేసిన బట్టలు సురక్షితంగా ఉంటాయి. నాఫ్తలీన్ రసాయనాలతో తయారు చేస్తారు. దీని బలమైన వాసన కీటకాలను దూరం చేస్తుంది. కానీ అది మీ ఆరోగ్యానికి మంచిది కాదంటున్నారు నిపుణులు. దీని వాసన ఎక్కువసేపు పీల్చుకుంటే, మీరు తలనొప్పి, వాంతులు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, కళ్ళు లేదా ముక్కులో చికాకు వంటి సమస్యలను ఎదుర్కోవచ్చు. నాఫ్తలీన్ బంతులు మీ కంటే పిల్లలకు మరింత ప్రమాదకరమైనవి. ఒక పిల్లవాడు అనుకోకుండా వాటిని నోటిలో పెట్టుకున్నట్లయితే అవి తీవ్రమైన హాని కలిగిస్తాయి. అటువంటి పరిస్థితిలో నాఫ్తలీన్ బంతులు మీ ఆరోగ్యానికి సురక్షితమైనవి కావంటున్నారు.

కర్పూరం: కర్పూరం అనేది సహజ పదార్థం. ఇది చెట్ల నుండి వచ్చే పదార్థాల ద్వారా తయారు చేస్తారు. దీనిని తరచుగా పూజలో లేదా ఇంట్లో సువాసనను వ్యాప్తి చేయడానికి ఉపయోగిస్తారు. కర్పూరం నాఫ్తలీన్ కంటే కొంచెం తక్కువ విషపూరితమైనది. కానీ ఇది మీ ఆరోగ్యానికి పూర్తిగా సురక్షితమని దీని అర్థం కాదు. కర్పూరం వాసన ఎక్కువగా ఉండటం వల్ల ఆరోగ్యానికి హాని కలుగుతుందని గమనించడం ముఖ్యం. ఇది తలనొప్పి, తల తిరగడం, ముక్కు, గొంతులో చికాకు కలిగించవచ్చు. దీని వాసన ఉబ్బసం ఉన్నవారికి, పిల్లలకు చాలా చికాకు కలిగిస్తుంది. దీని అర్థం కర్పూరం నాఫ్తలీన్ కంటే మెరుగైనది. కానీ అధికంగా వాడటం కూడా హానికరం అని సూచిస్తున్నారు నిపుణులు. బలమైన వాసన అంటే అది సురక్షితం అని కాదు. బలమైన వాసన ఉన్న ఏదైనా మంచిదని, సురక్షితమని ప్రజలు తరచుగా అనుకుంటారు. కానీ నిజం ఏమిటంటే బలమైన వాసన అంటే గాలిలో రసాయనం ఉందని అర్థం. ఈ గాలి కీటకాలను మాత్రమే ప్రభావితం చేయదు. మానవ ఆరోగ్యంపై కూడా ప్రభావం చూపుతుంది. ఎక్కువసేపు బహిర్గతం కావడం వల్ల తలనొప్పి, శ్వాస సమస్యలు, అనేక ఇతర ఆరోగ్య సమస్యలు వస్తాయి. అందువల్ల బలమైన వాసన అంటే అది సురక్షితమని కాదు.

# సోంపు ఇలా తీసుకుంటే లక్షలు ఆదా చేసినట్టే..!



సోంపు నోటికి ఎంత రుచికరంగా ఉంటుందో శరీరానికి అంతే ఆరోగ్యంగా ఉంటుంది. చాలా మంది ప్రజలు తరచుగా భోజనం తర్వాత దీనిని తింటారు. కానీ, సోంపూ నీటిని తాగితే రెట్టింపు ప్రయోజనాలను పొందవచ్చని మీకు తెలుసా.? ఇది ఆరోగ్యకరమైన మార్నింగ్ డ్రింక్‌గా ఉపయోగపడుతుంది. హైడ్రేషన్: సోంపు నీరు చాలా రుచికరంగా ఉంటుంది. అంతేకాదు.. ఇది హైడ్రేషన్ పెంచుతుంది. శీతాకాలంలో తరచూగా దాహం తగ్గుతుంది. ఇది డీహైడ్రేషన్‌కు దారితీస్తుంది. సోంపు నీటిని క్రమం తప్పకుండా తాగడం వల్ల మీ శరీరం హైడ్రేటెడ్‌గా ఉంటుంది. జీర్ణక్రియ: ఈ రోజుల్లో కడుపు సమస్యలు సర్వసాధారణం. సోంపు గింజలలో కనిపించే అనెథోల్ జీర్ణ రసాలు, ఎంజైమ్‌ల స్రావాన్ని ప్రేరేపిస్తుంది. సోంపు నీటిని క్రమం తప్పకుండా తాగడం ద్వారా, మీరు ఉబ్బరం తగ్గించి అజీర్ణం వంటి సమస్యల నుండి ఉపశమనం పొందవచ్చు. హార్మోన్ల సమతుల్యత: సోంపు గింజల్లో ఫైటోఈస్ట్రోజెన్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి హార్మోన్లను సమతుల్యం చేయడంలో సహాయపడతాయి. హార్మోన్ల సమతుల్యత ఋతు లక్షణాలను తగ్గిస్తుంది. పునరుత్పత్తి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. మానసిక స్థితి మార్పులను స్థిరీకరిస్తుంది. బరువు : బరువు తగ్గాలనుకునే వారికి, ఫెన్నెల్ నీరు ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది శరీర జీవక్రియను పెంచుతుంది. అదనపు కొవ్వును తగ్గించడంలో సహాయపడుతుంది. ఫెన్నెల్ నీటిని క్రమం తప్పకుండా తాగడం వల్ల ఆకలిని నియంత్రించవచ్చు, మీ బరువును అదుపులో ఉంచుకోవచ్చు. సోంపు వాటర్ ర్మం, జుట్టు కోసం కూడా ఉపయోగకరంగా ఉంటుంది. ఈ నీటిలో ఉన్న యాంటీఆక్సిడెంట్లు శరీరంలోని టాక్సిన్లను తొలగిస్తాయి. ఇది చర్మానికి మెరుపును ఇస్తుంది. జుట్టుకు బలాన్ని అందిస్తుంది.

## పల్లీలు తిన్న వెంటనే నీళ్లు తాగితే.. నిజంగా ఆ సమస్యలు వస్తాయా?

పేదవాడి బాదంగా పిలువబడే వేరు శనగలు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. చూడ్డానికి చిన్నగానే ఉన్న పోషకాలు మాత్రం పుష్కలంగా ఉంటాయి. వీటిని తినడం వల్ల మన శరీరానికి అనేక ప్రయోజనాలు ఉన్నాయి. ఇది అందరికీ తెలిసిన విషయమే. కానీ వీటిని తినే విషయంలో చాలా మందికి అనేక అపోహలు ఉన్నాయి. అదేంటంటే వేరుశెనగ తిన్న వెంటనే నీరు తాగడం వల్ల దగ్గు వస్తుందని చాలా మంది నమ్ముతారు. సాధారణంగా ఏవైనా తిన్న వెంటనే నీరు తాగడం చాలా మంది అలవాటు. అలానే పల్లీలు తిన్న తర్వాత కూడా చాలా మంది నీరు తాగుతూ ఉంటారు. అయితే ఆరోగ్యవంతులైన వ్యక్తులు వేరుశనగ తిన్న తర్వాత నీరు తాగితే ఎలాంటి దగ్గు సమస్య ఉండదని నిపుణులు చెబుతున్నారు. వేరుశనగకు దగ్గుతో నేరుగా సంబంధం లేదని వైద్యులు అంటున్నారు. వేరుశనగలో ప్రోటీన్, కొవ్వు అధికంగా ఉండటం వల్ల, వాటిని తిన్న వెంటనే ఎక్కువ నీరు తాగడం వల్ల కొంతమందిలో ఉబ్బరం, గ్యాస్ లేదా అజీర్ణం వంటి సమస్యలు కనిపించొచ్చని అంటున్నారు. కానీ ఈ విధంగా నీరు తాగడం వల్ల శరీరానికి హాని జరగదు. దగ్గు గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని నిపుణులు అంటున్నారు. అయితే వేరుశెనగలు ఎక్కువగా తినడం వల్ల బరువు పెరుగుతుంది. ఉప్పు కలిపి శనగలు ఎక్కువగా తినడం వల్ల రక్తపోటు సమస్యలు వస్తాయి. అలాగే, ఖాళీ కడుపుతో ఎక్కువగా తినడం వల్ల గ్యాస్ సమస్యలు వస్తాయంటున్నారు నిపుణులు. కాబట్టి సరైన సమయంలో మితంగా వేరుశెనగలు తినడం చాలా మంచిదని చెబుతున్నారు.

## వరల్డ్ కప్‌లో టీమిండియా ఇప్పటికంటే అప్పుడే 10 శాతం బెటర్‌గా ఉంది: అనీల్ కుంబ్లే



**హైదరాబాద్ పెన్ పవర్:** 2026 టీ20 వరల్డ్ కప్ కు మరో నాలుగు రోజుల సమయం మాత్రమే మిగిలింది. భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్న ఈ మెగా టోర్నీలో తొలిసారి 20 జట్లు ఆడుతుండడంతో భారీ హైప్ నెలకొంది. ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు ఈ టోర్నమెంట్ జరగనుంది. టోర్నీ ఇండియాలోనే జరుగుతుండడంతో డిఫెండింగ్ ఛాంపియన్ టీమిండియా టైటిల్ నిలబెట్టుకుంటుందని ఫ్యాన్స్ ఎంతో ఆతృత్తగా ఎదురు చూస్తున్నారు. ప్రస్తుతం జట్టు అత్యంత పటిష్టంగా ఉండడంతో పాటు గత రెండేళ్లలో తిరుగులేని విజయాలు సాధిస్తూ ముందుకు వెళ్తుంది. సొంతగడ్డపై ఆడుతుండడంతో ఇండియాపై అంచనాలు పెరిగిపోయాయి. 2024లో టీ20 వరల్డ్ కప్ గెలుచుకున్న తర్వాత భారత జట్టు ఒక్క సిరీస్ కూడా ఓడిపోలేదు. ప్రత్యర్థి ఎవరైనా.. వేదిక ఏదైనా..వరుసగా సిరీస్ విజయాలు సాధించింది. సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీలోని భారత జట్టు సొంతగడ్డపై టైటిల్ నిలబెట్టుకుంటుందని ఎక్స్ పర్ట్స్ అంచనా వేస్తున్నారు. అభిషేక్ శర్మ, ఇషాన్ కిషాన్ విధ్వంసానికి మారు పేరులా మారారు. సూర్య తన టాప్ ఫామ్ అందుకోవడం టీమిండియాకు కొండంత బలం. మిడిల్ ఆర్డర్ లో దుమ్ములేపడానికి ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్య, శివమ్ దూబే, రింకూ సింగ్ సిద్ధంగా ఉన్నారు. బౌలింగ్ లో కూడా డీసెంట్ గా కనిపిస్తుంది.

ాశ్రీంశీ =ఝుు : ఆ ఇద్దరు బౌలర్లను ఎదర్కోవడం కష్టంగా అనిపించేది వరల్డ్ బెస్ట్ టీ20 బౌలర్స్ జస్ప్రీత్ బుమ్రా, అర్షదీప్ సింగ్ లతో పాటు స్పిన్నర్లు వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్ రూపంలో జట్టు పటిష్టంగా కనిపిస్తుంది. అయితే టీమిండియా దిగ్గజ క్రికెటర్ అనీల్ కుంబ్లే మాత్రం 2024లో వరల్డ్ కప్ గెలిచిన భారత జట్టు బెటర్ గా ఉందని సూచించాడు. కుంబ్లే మాట్లాడుతూ " అనుభవం గురించి మాట్లాడితే ఇండియా ఇద్దరు దిగ్గజాలు విరాట్, రోహిత్‌లను మిస్ అవుతున్నారు. బ్యాలన్స్ గురించి మాట్లాడితే ఇప్పటి జట్టు కూడా బాగుంది. ఎందుకంటే బౌలింగ్ ఆప్షన్స్ ఎక్కువగా ఉన్నాయి. బ్యాటింగ్ డెప్త్ కూడా ఎక్కువగా ఉంది. అయితే ఇప్పటి జట్టు సవాలుతో కూడుకున్నది. పరిస్థితుల పరంగా 2024 చాలా భిన్నంగా ఉంది. నేను బహుశా 2024 జట్టును ఈ జట్టు కంటే 10 శాతం బెటర్ గా ఉందని భావిస్తున్నాను". అని కుంబ్లే చెప్పుకొచ్చాడు.

# కిషాన్‌కు నో ఛాన్స్.. వరల్డ్ కప్ తొలి మ్యాచ్‌లో టీమిండియా ప్లేయింగ్ 11 ప్రకటించిన చాహల్





**హైదరాబాద్ పెన్ పవర్:** ఐసీసీ 2026 టీ20 వరల్డ్ కప్ కు నాలుగు రోజుల సమయం మాత్రమే ఉంది. ప్రస్తుతం అన్ని జట్లు వార్మప్ మ్యాచ్ లతో బిజీగా ఉన్నాయి. 2026 ఫిబ్రవరి 7న పాకిస్తాన్– నెదర్లాండ్ మధ్య జరగబోయే తొలి మ్యాచ్ తో ఈ మెగా టోర్నీ ప్రారంభం కానుంది. నెల రోజుల పాటు జరగనున్న ఈ టోర్నీ మార్చి 8న ముగుస్తుంది. షెడ్యూల్ ప్రకారం తొలి రోజే ఇండియా మ్యాచ్ ఆడనుంది. శనివారం (ఫిబ్రవరి 7) సాయంత్రం 7 గంటలకు యూఎస్ఏ తో మ్యాచ్ ఆడనుంది. ఈ మ్యాచ్ లో టీమిండియా ప్లేయింగ్ 11 పై ఆసక్తి నెలకొంది. న్యూజిలాండ్ సిరీస్ తర్వాత ఎలాంటి జట్టుతో బరిలోకి దిగాలో టీమిండియా లెగ్ స్పిన్నర్ చాహల్ తన ప్లేయింగ్ 11 చెప్పుకొచ్చాడు. అభిషేక్ శర్మతో పాటు సంజు శాంసన్ ఇన్నింగ్స్ ఓపెనింగ్ చేయాలని చాహల్ సూచించాడు. బ్యాకప్ వికెట్ కీపర్ ఇషాన్ కిషాన్ కు తన జట్టులో స్థానం ఇవ్వలేదు. కిషాన్ ఇటీవలే న్యూజిలాండ్ తో జరిగిన 5 మ్యాచ్ ల టీ20 సిరీస్ అసాధారణంగా రాణించాడు. ఒక సెంచరీతో పాటు ఒక హాఫ్ సెంచరీ చేసి 200 పైగా స్ట్రైక్ రేట్ తో బ్యాటింగ్ చేసి సత్తా చాటాడు. అయినా చాహల్ కిషాన్ ను పక్కన పెట్టడం ఆశ్చర్యానికి గురి చేసింది. గాయం నుంచి కోలుకున్న తిలక్ వర్మ మూడో స్థానంలో ఎంపిక చేశాడు. నాలుగో స్థానంలో కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్ ను ఎంచుకున్నాడు.ఐదో స్థానంలో ఫాస్ట్ బౌలింగ్ ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్య.. శివమ్ దూబే ఆరో స్థానంలో.. రింకూ సింగ్ ఏడో స్థానంలో.. అక్షర్ పటేల్ ను 8 వ స్థానాలకు ఎంపిక చేశాడు. ఫాస్ట్ బౌలర్లుగా జస్ప్రీత్ బుమ్రా, అర్షదీప్ సింగ్ లకు తన ప్లేయింగ్ 11 లో చోటు కల్పించాడు. ఏకైక స్పిన్నర్ గా వరుణ్ చక్రవర్తిని తన తుది జట్టులో ఛాన్స్ ఇచ్చాడు. కుల్దీప్ యాదవ్ లాంటి నాణ్యమైన స్పిన్నర్ ఉన్నప్పటికీ చాహల్ మిస్టరీ స్పిన్నర్ వరుణ్ కు అవకాశం ఇచ్చాడు. ఫాస్ట్ బౌలర్ హర్షిత్ రానాకు తన ప్లేయింగ్ 11నుంచి పక్కన పెట్టాడు. ఓవరాల్ గా చాహల్ ప్రకటించిన ప్లేయింగ్ 11 నుంచి ఇషాన్ కిషాన్, హర్షిత్ రానా, ఇషాన్ కిషాన్ ను బెంచ్ కు పరిమితం చేశాడు.

**వరల్డ్ కప్ తొలి మ్యాచ్ కు చాహల్ టీమిండియా ప్లేయింగ్:**

అభిషేక్ శర్మ, సంజు సామ్సన్, తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్య, శివం దుబే, రింకు సింగ్, అక్షర్ పటేల్, వరుణ్ చక్రవర్తి, జస్ప్రీత్ బుమ్రా, అర్షదీప్ సింగ్

## వరల్డ్ కప్ నుంచి ఔట్.. కమ్మిన్స్ ఐపీఎల్ ఆడతాడా..? సన్ రైజర్స్ కెప్టెన్ సమాధానమిదే



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆస్ట్రేలియా స్టార్ ఫాస్ట్ బౌలర్ పాట్ కమ్మిన్స్ త్వరలో జరగబోయే 2026 టీ20 వరల్డ్ కప్ కు దూరమయ్యాడు. వెన్ను గాయం కారణంగా ఈ మెగా టోర్నీ నుంచి కమ్మిన్స్ వైదొలిగినట్లు క్రికెట్ ఆస్ట్రేలియా వెల్లడించింది. అతడి స్థానంలో బెన్ డ్వార్షుయిస్‌ను జట్టులోకి తీసుకున్నట్లు తెలిపింది. వరల్డ్ కప్ ముందు జరిగిన యాషెస్ సిరీస్ లోనూ కమ్మిన్స్ కేవలం ఒక టెస్ట్ మ్యాచ్ మాత్రమే ఆడగలిగాడు. 2025 జూన్ నెలలో వెస్టిండీస్ తో టెస్ట్ సిరీస్ లో గాయపడిన కమ్మిన్స్.. నాలుగు నెలలు క్రికెట్ కు దూరమయ్యాడు. ఓవరాల్ గా కమ్మిన్స్ చివరి 7 నెలల్లో ఒక్క యాషెస్ టెస్ట్ మాత్రమే ఆడాడు. ప్రస్తుతం వరల్డ్ కప్ నుంచి దూరమైన కమ్మిన్స్ గాయం నుంచి కోలుకుంటున్నాడు. ఇదిలా ఉంటే ఇప్పుడు కమ్మిన్స్ గాయం సన్ రైజర్స్ హైదరాబాద్ ఫ్యాన్స్ ను టెన్షన్ కు గురి చేస్తుంది. టీ20 వరల్డ్ కప్ ముగిసిన తర్వాత మరో రెండు వారాల్లో ఐపీఎల్ 2026 ప్రారంభం కానుంది. ఈ లోపు వెన్ను గాయం నుంచి కోలుకొని కమ్మిన్స్ ఐపీఎల్ ఆడతాడా అంటే చెప్పలేని పరిస్థితి. వరల్డ్ కప్ కు దూరమైన కమ్మిన్స్.. తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూ లో తాను ఐపీఎల్ లో పాల్గొంటాడో లేదో ఒక క్లారిటీ ఇచ్చాడు. మార్చి 26న ప్రారంభమయ్యే ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) సీజన్‌కు తాను ఫిట్‌గా ఉంటానని సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్ పాట్ కమ్మిన్స్ ఆశాభావం వ్యక్తం చేశాడు.

కమ్మిన్స్ మాట్లాడుతూ.. " నేను ఐపీఎల్ ఆడేది లేనిదీ నా వెన్ను గాయంపై ఆధారపడి ఉంటుంది. కొన్ని వారాల్లో నాకు మళ్ళీ స్కాన్ జరుగుతుంది. స్కానింగ్ లో నాకు ఫలితాలు వస్తాయని ఆశిస్తున్నాను. టీ20 వరల్డ్ కప్ లో ఆడలేకపోవడం నిజంగా నా దురదృష్టకరం. నాకు చాలా చిన్న దెబ్బ తగిలింది. కొన్ని వారాల పటు రెస్ట్ తీసుకుంటే సరిపోతుంది. అడిలైడ్ టెస్ట్ మ్యాచ్ తర్వాత నేను గాయం నుంచి కోలుకోవడానికి నాలుగు నుండి ఎనిమిది వారాల మధ్య సమయం పడుతుందని భావించాను. కానీ ఫాలో–అప్ స్కాన్ చేయించుకున్న తర్వాత నాకు మరో రెండు వారాలు అవసరమైంది". అని కమ్మిన్స్ అన్నాడు.



# ధనుష్ పక్కన మరోసారి చాన్స్ కొట్టేసిన సాయి పల్లవి



స్టార్ హీరో ధనుష్ కథానాయకుడిగా, దర్శకుడు రాజ్‌కుమార్ పెరియస్వామి రూపొందిస్తున్న భారీ చిత్రంలో ప్రముఖ నటి సాయి పల్లవి హీరోయిన్‌గా ఎంపికైంది. సోమవారం చిత్ర నిర్మాణ సంస్థ వండర్‌బార్ ఫిల్మ్స్ ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించింది. గతంలో బాలాజీ మోహన్ దర్శకత్వంలో వచ్చిన 'మారి 2'లో ధనుష్, సాయి పల్లవి జోడీకి మంచి మార్కులు పడ్డాయి. ఇప్పుడు మళ్లీ ఈ హిట్ కాంబో రిపీట్ కానుండటంతో అభిమానుల్లో ఆసక్తి నెలకొంది.ధనుష్ నిర్మాణ సంస్థ వండర్‌బార్ ఫిలింస్, ఈ చిత్రాన్ని నిర్మిస్తున్న సంస్థల్లో ఒకటి. తమ ఎక్స్ (ట్విట్టర్) ఖాతా ద్వారా సాయి పల్లవికి స్వాగతం పలుకుతూ, "ఆమె అందం, శక్తి రెండింటి కలబోత. అందరి ఫేవరెట్ సాయి పల్లవికి ఙ55 టీంలోకి స్వాగతం. హిట్ కాంబో మళ్లీ వెండితెరపైకి వస్తోంది" అని పోస్ట్ చేసింది.

గతంలో ధనుష్, సాయి పల్లవి కలిసి బాలాజీ మోహన్ దర్శకత్వంలో వచ్చిన 'మారి 2' చిత్రంలో నటించారు. ఈ సినిమాలో వీరిద్దరి మధ్య కెమిస్ట్రీ, ముఖ్యంగా 'రౌడీ బేబీ' పాట ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. దీంతో ఈ హిట్ జోడీ మళ్లీ తెరపై సందడి చేయనుండటంతో సినిమాపై అంచనాలు తారాస్థాయికి చేరాయి.ఇదిలా ఉండగా, ఈ చిత్రంలో ఇప్పటికే మరో కథానాయికగా యువతరం క్రేజీ హీరోయిన్ శ్రీలీలను ఎంపిక చేసిన విషయం తెలిసిందే. జనవరి 30న ఆమెను టీంలోకి ఆహ్వానిస్తూ మేకర్స్ ప్రకటన విడుదల చేశారు. దీంతో ఇద్దరు ప్రముఖ హీరోయిన్లు ఈ ప్రాజెక్టులో భాగం కావడం ఆసక్తిని రేకెత్తిస్తోంది. వీరితో పాటు యువ సంగీత సంచలనం సాయి అభ్యంకర్‌ను ఈ చిత్రానికి సంగీత దర్శకుడి వ్యవహరిస్తున్నాడు. దీనిపై సాయి అభ్యంకర్ స్పందిస్తూ, ధనుష్‌తో పనిచేయడం ఒక కల అని, ఇది చాలా ప్రత్యేకమైన ప్రాజెక్ట్ అవుతుందని ఆనందం వ్యక్తం చేశారు.ఈ చిత్రాన్ని ఒక భారీ దృశ్యకావ్యంగా (మాగ్నమ్ ఓపస్) నిర్మిస్తున్నట్లు మేకర్స్ ఇప్పటికే వెల్లడించారు. వండర్‌బార్ ఫిలింస్‌తో పాటు ఆర్ టేక్ స్టూడియోస్ కూడా ఈ సినిమా నిర్మాణంలో భాగస్వామిగా చేరినట్లు ఇటీవలే ప్రకటించారు. భారీ తారాగణం, ప్రముఖ నిర్మాణ సంస్థలు, ప్రతిభావంతులైన సాంకేతిక నిపుణులతో 'ఙ55' చిత్రంపై కోలీవుడ్‌లో తీవ్రమైన ఆసక్తి నెలకొంది.



Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001 and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965